ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేషిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com
RNI NO: TELTEL/2018/75419
సుఫల అక్షరం
సామాన్యుడి అస్త్రం / తెలుగు దినపత్రిక
SUPHALA AKSHARAM

## బిసి రిజర్వేషన్లపై సుప్రీంలో సవాల్



SUNDAY 5TH OCTOBER 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 186 COST : 3\- KHAMMAM, TELANGANA

ఆదివారం 5 అక్టోబర్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 186 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## నక్సల్స్‌తో చర్చల
# ప్రసక్తే లేదు

-వారు ఆయుధాలు వదిలి లొంగిపోవాల్సిందే
-ప్రభుత్వ పునరావాస ప్యాకేజీ అందుకుంటే మంచిది
-అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తే చూస్తూ ఊరుకోం
-వచ్చే మార్చి నాటికి రెడ్ టెర్రర్‌కు ముగింపు పలుకుతాం
-జగదల్ పూర్ పర్యటనలో కేంద్రహోంమంత్రి అమిత్ షా



**రాయ్‌పూర్,అక్టోబర్4:**
నక్సల్స్‌తో కేంద్రం చర్చలు జరిపే ప్రసక్తే లేదని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా మరోసారి స్పష్టం చేశారు. వారంతా లొంగిపోవాలని విజ్ఞప్తి చేశారు. ఛత్తీస్‌గఢ్ లోని జగదల్పూర్‌లో శనివారం నాడు జరిగిన ర్యాలీలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. నక్సల్స్ ఆయుధాలు వీడి లొంగిపోవాలని, కేంద్రం ప్రకటించిన పునరావాస పాలసీని అందిపుచ్చుకోవాలని సూచించారు.
బస్తర్ ప్రాంతంలో శాంతికి విఘాతం కలిగించే ఎలాంటి చర్యలకైనా మావోయిస్టులు పాల్పడితే భద్రతా బలగాలు గట్టి జవాబిస్తాయని ఆయన హెచ్చరించారు. వచ్చే ఏడాది మార్చి

# హైడ్రా దూకుడు

-కొండాపూర్‌లో 36 ఎకరాల్లో ఆక్రమణల కూల్చివేత
-హైకోర్టు తీర్పుతో తాత్కాలిక షెడ్లను కూల్చిన హైడ్రా
-దాదాపు 3600 కోట్ల విలువైన భూమిగా వెల్లడి



హైదరాబాద్,అక్టోబర్4:
భాగ్యనగరంలో హైడ్రా అధికారుల కూల్చివేతలు కొనసాగుతున్నాయి. వరుసగా అక్రమ నిర్మాణాలపై హైడ్రా అధికారులు ఉక్కుపాదం మోపుతున్నారు. శనివారం కొండాపూర్‌లో హైడ్రా అధికారులు కూల్చివేతలు చేపట్టారు. కొండాపూర్‌లోని బిక్షపతి నగర్‌లో అక్రమ నిర్మాణాలను కూల్చివేసారు. ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలను తొలగిస్తున్నారు హైడ్రా సిబ్బంది. భారీ పోలీస్ బందోబస్తు నడుమ కూల్చివేతలు చేపట్టారు. కూల్చివేతల వద్దకు మీడియాని పోలీసులు అనుమతించడం లేదు. రెండు కిలోమీటర్ల దూరంలోనే మీడియాను, స్థానికులను పోలీసులు అడ్డుకుంటున్నారు. కోర్టు ఆదేశాలతో హైదరాబాద్‌లోని కొండాపూర్‌లో హైడ్రా భారీగా కూల్చివేతలు చేపట్టింది. ఆర్టీఏ కార్యాలయం పక్కన భిక్షపతి నగర్‌లో ఉన్న 36 ఎకరాల ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలను హైడ్రా సిబ్బంది తొలగించారు. భారీ పోలీసు బందోబస్తు నడుమ

HYDRAA

## రెండు నెలల్లో రీజినల్ రింగ్ రోడ్డు
# టెండర్ ప్రక్రియ

రైతులకు ఎట్టి పరిస్థితుల్లో అన్యాయం జరగదు
భూసేకరణలో నాటి బిఆర్ఎస్ నిర్లక్ష్యంలో ఆలస్యం
మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడి



## ట్రంప్ చర్యలతో అప్రమత్తంగా ఉండాల్సిందే

ప్రత్యమ్నాయ రంగాలపై దృష్టి సారించాలి
చైనాకు విమాన సర్వీసుల ప్రారంభం శుభసూచకం



## గాజాలో శాంతి ప్రక్రియకు
# ముందడుగు

ట్రంప్ ఆదేశంతో యుద్ధం విరమణకు హమాస్ అంగీకారం
శాంతిచర్చలను స్వాగతించిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,అక్టోబర్4:**
ఇజ్రాయెల్– హమాస్‌ల మధ్య సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న యుద్ధం ముగింపునకు కీలక ముందడుగు పడింది. గాజాలో శాంతి నెలకొల్పేందుకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రతిపాదించిన 20 సూత్రాల ఫార్ములాను హమాస్ అంగీకరించింది. ఈ తాజా పరిణామాలను భారత్ స్వాగతించింది. గాజాలో శాంతి ప్రయత్నాలకు ట్రంప్ నాయకత్వాన్ని ప్రధాని మోదీ అభినందించారు.
గాజాలో శాంతి ప్రయత్నాల్లో నిర్ణయాత్మక పురోగతి సాధించిన అమెరికా



## అమెరికాలో దుండగుడి కాల్పులు

హైదరాబాద్,అక్టోబర్4:
అమెరికాలో దారుణం చోటుచేసుకుంది. టెక్సాస్ రాష్ట్రం డల్లాస్‌లో జరిగిన కాల్పుల్లో తెలుగు వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. గురువారం రాత్రి ఈ సంఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు..




## నగరంలో మరోమారు
# వర్షం

వచ్చేనాలుగు రోజులు రాష్ట్రంలో వర్షాలు



## కొత్త మద్యం దుకాణాలకు టెండర్లు

నోటిఫికేషన్ విడుదల చేసిన ఎక్సైజ్ శాఖ



# హైడ్రా దూకుడు

కూల్చివేతలు చేపట్టారు. కూల్చివేతల వద్దకు ఎవరినీ అనుమతించలేదు. రెండు కిలోమీటర్ల దూరంలోనే బారికేడ్లను ఏర్పాటు చేసి స్థానికులను అడ్డుకున్నారు. ఈ భూమిని కొంతమంది కబ్జా చేశారు. ఈ విషయమై హైకోర్టు తీర్పు మేరకు హైడ్రా ఆక్రమణల తొలగింపును చేపట్టింది. తాత్కాలిక షెడ్లను ఏర్పాటు చేసి వ్యాపారం చేసుకుంటున్న వారిని ఖాళీ చేయించింది. చుట్టూ కంచె వేసి ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ బోర్డులు ఏర్పాటు చేసింది. సర్వే నంబర్ 59లోని ఈ భూముల విలువ రూ.3,600 కోట్లు ఉంటుందని అధికారులు తెలిపారు. మరోవైపు 60 ఏళ్లుగా తమ అధీనంలో భూములున్నాయని రైతులు చెబుతున్నారు. హైదరాబాద్ నగరంలోని కొండపూర్ లో ప్రభుత్వ భూమిలో ఆక్రమణలను హైడ్రా అధికారులు తొలగించడం ద్వారా . దాదాపు 3600 కోట్ల రూపాయల విలువ చేసే 36 ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడింది. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలంలోని కొండాపూర్ ఆర్టీఏ కార్యాలయానికి సమీపంలోని సర్వే నంబర్ 59లో 36 ఎకరాల ప్రభుత్వ భూమిని కొంత మంది కబ్జా చేశారని హైడ్రా తెలిపింది. దీనిపై గతంలో రైతులకు అనుకూలంగా రంగారెడ్డి జిల్లా సివిల్ కోర్టు తీర్పు ఇచ్చింది. రంగారెడ్డి జిల్లా కోర్టు తీర్పును హైకోర్టులో తెలంగాణ ప్రభుత్వం సవాల్ చేసింది. దీంతో ఉన్నత న్యాయస్థానం సర్కార్ కి అనుకూలంగా తీర్పు ఇచ్చింది. ఆ 36 ఎకరాల భూమి ప్రభుత్వానిదే అని తేల్చి చెప్పింది. హైకోర్టు తీర్పు మేరకు శనివారం ఉదయం నుంచి కొండాపూర్ లోని బిక్షపతి నగర్ ప్రభుత్వ భూమిలో ఉన్న ఆక్రమణల తొలగింపును భారీ పోలీస్ బందోబస్తు మధ్య హైడ్రా సిబ్బంది చేపట్టింది. తాత్కాలిక షెడ్డులను ఏర్పాటు చేసి వ్యాపారం చేసుకుంటున్న వారిని ఖాళీ చేయించింది. ఈ భూమిని కొంతమంది కబ్జా చేశారని హైడ్రా అధికారులు తెలిపారు. అయితే, గతంలో రైతులకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది రంగారెడ్డి కోర్టు. రంగారెడ్డి కోర్టు తీర్పును తెలంగాణ హైకోర్టులో సవాల్ చేసింది ప్రభుత్వం. ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు ఇచ్చింది హైకోర్టు. 36 ఎకరాల భూమి ప్రభుత్వానిదేనని తేల్చింది హైకోర్టు. హై కోర్టు తీర్పు మేరకు శనివారం ఆక్రమణల తొలగింపును చేపట్టామని హైడ్రా అధికారులు చెప్పుకొచ్చారు. తాత్కాలిక షెడ్డులను ఏర్పాటు చేసి వ్యాపారం చేసుకుంటున్న వారిని ఖాళీ చేయించామని హైడ్రా అధికారులు పేర్కొన్నారు. హైదరాబాద్‌లో గత కొన్నేళ్లుగా అక్రమ నిర్మాణాలు భారీ స్థాయిలో వెలిశాయి. కొంతమంది అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. యథేచ్ఛగా అక్రమార్కులు నిబంధనలని ఉల్లంఘిస్తున్నారు. అక్రమ నిర్మాణాలతో పలు ప్రాంతాలు వర్షాకాలంలో వరదలకు గురవుతున్నాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ సమస్యపై హైడ్రా అధికారులకు ఫిర్యాదులు వస్తోండటంతో చర్యలు చేపట్టారు.

# నగరంలో మరోమారు వర్షం

హైదరాబాద్,అక్టోబర్4: హైదరాబాద్‌లో పలుప్రాంతాల్లో శనివారం మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు వర్షం కురిసింది. తెలంగాణలో నాలుగు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని పేర్కొంది. దక్షిణ ఇంటీరియర్ కర్నాటక నుంచి కొమోరిన్ ప్రాంతం వరకు తమిళనాడు అంతరభాగంగా సగటు సముద్రమట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తులో ద్రోణి కొనసాగుతుందని తెలిపింది. తమిళనాడు తీరం వెంబడి నైరుతి బంగాళాఖాతంలో సగటు సముద్రమట్టానికి 3.1 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉందని చెప్పింది. ఈ క్రమంలో ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే సూచనలున్నాయని తెలిపింది.ఆదివారం ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు కురుస్తాయని అంచనా వేసింది. సోమవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని చెప్పింది. మంగళవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, పెద్దపల్లి, ములుగు, భష్తప్రాలపల్లి, కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో అక్కడక్కడ వానలు పడే అవకాశాలున్నాయని వివరించింది. బుధశారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట, సంగారెడ్డి, కామారెడ్డి జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వివరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.

# నక్సల్స్‌తో చర్చల ప్రసక్తే లేదు

31వ తేది నాటికి 'రెడ్ టెర్రర్'కు [illegible] పలికేందుకు కేంద్రం కృతనిశ్చయంతో ఉందని చెప్పారు. మావోయిస్టులతో ఇక ప్రభుత్వం ఎటువంటి చర్చలు జరపదని..ఆయుధాలు వదిలేసి లొంగిపోయేందుకు ముందుకు వస్తే స్వాగతిస్తామన్నారు. ఆ విధంగా లొంగిపోయిన వారందరికీ ప్రభుత్వం నుంచి అందాల్సిన వివిధ ప్రయోజనాలు అందిస్తామని..పునరావాసం కల్పిస్తామని హామీ ఇచ్చారు. బస్తర్ జిల్లాలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడిన హోంమంత్రి 2026 మార్చి 31 నాటికి దేశం మావోయిస్టు రహితంగా మారుతుందని పునరుద్ఘాటించారు. మావోయిస్టులు తమతో చర్చలు జరపాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారని.. ఇప్పుడు వారితో మాట్లాడడానికి ఏముందని ప్రశ్నించారు. బస్తర్ అంతటా ఉన్న మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నాయన్నారు. ఈ ప్రాంతంలో ఆయుధాలతో శాంతికి విఘాతం కలిగించే వారికి భద్రతా దళాలు తగిన సమాధానం ఇస్తాయని మావోయిస్టులను హెచ్చరించారు. గ్రామాల అభివృద్ధిని మావోయిస్టులు అడ్డుకోలేరని అక్కడి ప్రజలకు హామీ ఇచ్చారు. గత పదేళ్లలో మోదీ ప్రభుత్వం ఛత్తీస్‌గఢ్ అభివృద్ధి కోసం రూ.4లక్షల కోట్లకు పైగా నిధులు కేటాయించిందని..భవిష్యత్తులో మరిన్ని నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. కొందరు వ్యక్తులు వాళ్లతో (నక్సల్స్) చర్చలు జరపాలంటూ మాట్లాడుతున్నారు. మళ్లీ చాలా స్పష్టంగా చెబుతున్నా. ఇటు ఛత్తీస్‌గఢ్‌లోనూ, అటు కేంద్రంలోనూ అధికారంలో ఉన్న మా రెండు ప్రభుత్వాలు బస్తర్‌తోపాటు నక్సల్ ప్రభావిత ప్రాంతం మొత్తాన్ని అభివృద్ధి చేసేందుకు కట్టుబడి ఉన్నాం' అని అమిత్‌షా అన్నారు. తాము ఎంతో ఆకర్షణీయమైన లొంగుబాటు పాలసీని తెచ్చామని, నక్సల్స్ ఆయుధాలు వీడి లొంగిపోవాలని కోరారు. అలా కాకుండా బస్తర్ ప్రాంతంలో శాంతికి భగం కలిగిస్తే సాయుధ బలగాలు, సీఆర్‌పీఎఫ్, రాష్ట్ర పోలీసులు తీవ్రంగా ప్రతిఘటిస్తాయని హెచ్చరించారు. బస్తర్ ప్రాంత అభివృద్ధికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని అమిత్‌షా ప్రశంసించారు. గత పదేళ్లలో ఛత్తీస్‌గఢ్ అభివృద్ధికి రూ.4 లక్షల కోట్లకు పైగా కేంద్రం కేటాయించిందని, రాష్ట్రంలోని గిరిజనుల కోసం పలు పథకాలను బీజేపీ ప్రారంభించిందని చెప్పారు. దేశంలోని 140 కోట్ల మంది ప్రజలు 'స్వదేశీ'కి కట్టుబడితే ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఇండియా నిలుస్తుందని, దీనిని ఎవరూ అడ్డుకోలేరని అమిత్‌షా ధీమా వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ ఇటీవల జీఎస్‌టీ రేట్లు తగ్గించడం ద్వారా ఎంతో ఉపశమనం కలిగించారని, స్వదేశీ సంస్కృతికి మనమంతా కట్టుబడితే దేశ ఆర్థిక వ్యవస్థ అత్యున్నత శిఖరాలకు చేరుకుంటుందని తెలిపారు.

# ఆటో డ్రైవర్లకు ఆర్థిక భరోసా

లోకేష్, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ చేరుకున్నారు. అనంతరం రూ.15వేలు ఆర్థిక సాయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ.. ఆటో డ్రైవర్లకు ఎన్నో కష్టాలు ఉన్నాయన్నారు. ఆటో డ్రైవర్లందరికీ రూ. 15 వేలు ఖాతాల్లో జమ చేశాంమని ఆటో డ్రైవర్లకు ఇది నిజమైన పండగని అన్నారు. ఎవరూ ఆఫీసుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదన్నారు. ఆన్‌లైన్‌లోనే డబ్బులు జమ అవుతాయని తెలిపారు. చెప్పినట్లు చేసే ప్రభుత్వం టిడిపి ప్రభుత్వమన్నారు. గతంలో రోడ్ల పరిస్థితుల కారణంగా ఆటో డ్రైవర్ల ఆదాయం అంతా వాహనాల మరమ్మతులకే ఖర్చయ్యేదని.. టిడిపి రోడ్లను బాగుచేయించామన్నారు. చెప్పిన రోజు చెప్పినట్లు పనిచేసే ప్రభుత్వం తమదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. విజయవాడలో 'ఆటో డ్రైవర్ల సేవలో' పథకాన్ని చంద్రబాబు ప్రారంభించారు. లబ్దిదారులకు రూ.436 కోట్లను అందించారు.

విజయవాడ ఉత్సవ్ బ్రహ్మాండంగా జరిగింది. ఓజీ సినిమా చూశారు.. దసరా పండగ చేసుకున్నారు. ఇవాళ ఆటో డ్రైవర్ల పండగలో ఉన్నాం. ఏ కార్యాలయానికి తిరగకుండా ఖాతాల్లో డబ్బులు జమ చేశాం. చెల్లింపులన్నీ ఆన్‌లైన్‌లోనే జరుగుతున్న సందర్భమిది. గత ప్రభుత్వం ఎవరినీ పట్టించుకోలేదు. 2024 ఎన్నికలు నా చరిత్రలో ఎప్పుడూ చూడనిది. 94 శాతం స్ట్రైక్‌రేట్‌తో గెలిపించారు. ఇప్పుడు మంచి ప్రభుత్వం మంచి పనులు చేస్తోంది. 15 నెలల మా పాలనలో ఎన్నో పథకాలు తీసుకొచ్చాం. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయింది. పింఛన్ల మొత్తాన్ని భారీగా పెంచి ఆదుకుంటున్నాం. పింఛన్ల కోసం రూ. 33 వేల కోట్లు ఖర్చు పెడుతున్న ఏకైక ప్రభుత్వమిది. ఇప్పుడు రోడ్లు బాగుపడ్డాయి. ప్రయాణాలకు ఇబ్బంది లేదు. ఉచిత ప్రయాణ సౌకర్యంతో మహిళలు సంతోషంగా ఉన్నారు. ఈ ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతాయి. ఆటో డ్రైవర్లలో చాలా మంది పేద వాళ్లే ఉంటారు. ఏడాదికి రూ. 15 వేలు ఇస్తే.. వారికి కొంత ఊరటగా ఉంటుంది. రోడ్లన్నీ అధ్వానంగా తయారైనా అదే ధోరణి. గతుకుల రోడ్లతో డ్రైవర్లు చాలా ఇబ్బంది పడ్డారు. ఈ సందర్భంగా ఒకటే హామీ ఇస్తున్నా. గత ప్రభుత్వంలో రోడ్లన్నీ గతుకులే గతుకులు.. మన ప్రభుత్వంలో ఎప్పుడూ ఆ పరిస్థితి రానివ్వం. మీకు ఎక్కడా వేధింపులు ఉండవు. జరిమానాల జీవోలను రద్దు చేస్తాం. కానీ, ఒక్కటే గుర్తు పెట్టుకోవాలి. తిరిగేటప్పుడు మీ కదలికలన్నీ సీసీ కెమెరాల్లో రికార్డు అవుతాయి. ఎలాంటి ఇబ్బందులు సృష్టించొద్దని కోరుతున్నా. అప్పుడు లా అండ్ ఆర్డర్ బాగుంటుంది. మీ జీవితాలే కాకుండా.. పర్యాటకం కూడా అభివృద్ధి చెందుతుందని చంద్రబాబు తెలిపారు.

కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వం. మంచి చేయడమే మా పని. దేశంలోనే తొలిసారిగా వాట్సప్ గవర్నెన్స్ తీసుకొచ్చాం. సుమారుగా 750 సేవలను నేరుగా అందిస్తున్నాం. సాంకేతికతను ప్రజల కోసం ఉపయోగిస్తున్నాం. సంపద సృష్టిస్తున్నాం. అందరికీ అందిస్తున్నాం. సుపరిపాలన దిశగా కూటమి ప్రభుత్వం సాగుతోంది. జీఎస్టీ సంస్కరణలతో సూపర్ సేవింగ్స్. దసరా, దీపావళి, సూపర్ సిక్స్, సూపర్ జీఎస్టీ. గత ఐదేళ్ల విధ్వంసం నా జీవితంలో చూడలేదు. దుర్మార్గులు రాజకీయాల్లో ఉంటే అభివృద్ధి శూన్యం. దుష్ట శక్తులు రాకుండా ప్రజలు కాపాడుకోవాల్సిన అవసరం ఉంది' అని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వం రోడ్లను పూడ్చలేకపోయిందని విమర్శించారు. ఉచిత బస్సు పథకం తెచ్చినప్పుడు ఆటో డ్రైవర్ల భవిష్యత్ గురించి ఆలోచించామని.. ఆటో డ్రైవర్లను నిర్లక్ష్యం చేయొద్దని భావించి.. ఆర్థికంగా ఇబ్బందులున్నప్పటికీ, అర్హులైన ప్రతి ఒక్కరికి రూ. 15 వేలు అందజేస్తున్నామన్నారు. మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. ఆటో కార్మికులను ఆదుకునేందుకు ఈ పథకాన్ని తీసుకొచ్చామన్నారు. ఒక్కో డ్రైవర్‌కు రూ. 15 వేలు అందజేస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ మహిళలను గౌరవించాలన్నారు. గ్రామస్థాయి నుంచి దేశ రాజకీయాలన్నీ ఆటో డ్రైవర్లే చర్చిస్తుంటారని ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. 'ఆటో డ్రైవర్ల సేవలో' పథకం ప్రారంభ కార్యక్రమంలో లోకేశ్ మాట్లాడారు. ఆనాడు ఎన్టీఆర్ ఖాకీ డ్రెస్సు వేసుకుని చైతన్యరథంపై పర్యటించారు. ఇంట్లో ఎన్ని ఇబ్బందులున్నా నవ్వుతూ పలకరిస్తారు ఆటో డ్రైవర్లు. నేను కూడా ఆటో వెనుక కొటేషన్లు చదువుతూ ఉంటా. అవి చదువుతూ ఉంటే వారి మనస్సు ఏంటో అర్థమవుతుంది. ఆటోలో ఏ వస్తువు మరిచిపోయినా పోలీసులకు ఇస్తారు. యువగళం పాదయాత్రలో హామీ ఇచ్చినట్లుగా ఆటో డ్రైవర్లను ఆదుకొనేందుకు ముందుకొచ్చాం. కూటమి ప్రభుత్వం రాగానే గ్రీన్ ట్యాక్స్‌ను తగ్గించాం. రూ. 2 వేల కోట్లు ఖర్చు పెట్టి గుంతలకు మరమ్మతులు చేశాం అని లోకేశ్ వెల్లడించారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రులు నారా లోకేశ్, సత్యకుమార్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త మద్యం దుకాణాలకు టెండర్లు

హైదరాబాద్,అక్టోబర్4: డిసెంబర్ 1 నుండి తెలంగాణలో ప్రారంభం కానున్న నూతన మద్యం దుకాణాల కోసం రాష్ట్ర ఎక్సైజ్ శాఖ తాజాగా నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నూతన దుకాణాలకు సంబంధించిన దరఖాస్తులు సెప్టెంబర్ 26 నుంచి స్వీకరిస్తున్నారు. ఇప్పటికే శనివారం వరకు రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 447 దరఖాస్తులు నమోదు అయ్యాయని ఎక్సైజ్ శాఖ అధికారులు తెలిపారు. సోమవారం నుండి దరఖాస్తుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని సమాచారం ఉంది. మేడ్చల్ యూనిట్ పరిధిలో ఉన్న 118 కొత్త మద్యం దుకాణాల కోసం ఇప్పటివరకు 20 దరఖాస్తులు వచ్చాయని అధికారులు పేర్కొన్నారు. మొత్తం దరఖాస్తుల స్వీకరణ అక్టోబర్ 18 వరకు కొనసాగుతుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 2,620 మద్యం దుకాణాలకు నిర్వాహకులను ఎంపిక చేసుకోవడం కోసం అక్టోబర్ 23న లాటరీ ప్రక్రియ నిర్వహించనున్నారు. దరఖాస్తు ఫారంతో పాటు ప్రతి దరఖాస్తుదారు రూ. 3 లక్షల డీడీ లేదా చలాన్ రూపంలో చెల్లించిన రశీదు జతపరచాల్సి ఉంటుంది.ఈ కొత్త దుకాణాల్లో గౌడ కులస్థులకు 15 శాతం, ఎస్సీ కేటగిరీకి 10 శాతం, ఎస్టీ కేటగిరీకి 5 శాతం రిజర్వేషన్లు కేటాయించబడ్డాయి. డీడీలు మరియు చలాన్లను జిల్లా ప్రొహిబిషనర్ / ఎక్సైజ్ అధికారి పేరునే తీయాల్సి ఉంటుంది. రాష్ట్ర వ్యాప్తంగా దరఖాస్తులు, రిజర్వేషన్ల వివరాలు, దరఖాస్తు గైడ్‌లైన్స్‌ను అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరచినట్లు ఎక్సైజ్ శాఖ పేర్కొంది.

## అమెరికాలో దుండగుడి కాల్పులు

హైదరాబాద్, మీర్‌పేట్ టీచర్స్ కాలనీకి చెందిన 35 ఏళ్ల పోలె చంద్రశేఖర్ కొన్నేళ్ల క్రితం అమెరికా వెళ్లాడు. డల్లాస్‌లోని ఓ గ్యాస్ ఫిల్లింగ్ స్టేషన్‌లో పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. గురువారం రాత్రి అతడు డ్యూటీలో ఉండగా ఊహించని దారుణం జరిగింది. ఓ వ్యక్తి అకస్మాత్తుగా చంద్రశేఖర్‌పై కాల్పులకు తెగబడ్డాడు. బుల్లెట్ గాయాల కారణంగా చంద్రశేఖర్ చనిపోయాడు.

నల్లజాతీయుడు వచ్చి విచక్షణారహితంగా కాల్పులు జరిపినట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. చంద్రశేఖర్ మృతితో ఎల్బీనగర్ పరిధిలోని బీఎన్ రెడ్డి నగర్÷-లో విషాద ఛాయలు అలుముకున్నాయి. కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఈ ఘటన తెలుసుకున్న బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు.ఎల్బీనగర్ పరిధిలోని బీఎన్ రెడ్డి నగర్‌కు చెందిన పోలే చంద్రశేఖర్ 2023లో బీడీఎస్ పూర్తి చేసి ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లాడు.బీఎన్‌రెడ్డి నగర్‌లో ఉన్న బాధిత కుటుంబాన్ని స్థానిక ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డితో కలిసి మాజీమంత్రి హరీశ్‌రావు పరామర్శించారు. ఉన్నత స్థానంలో ఉంటాడనుకున్న కుమారుడు ఇక లేడన్న విషయం తెలిసి తల్లిదండ్రులు పడుతున్న ఆవేదన చూసి గుండె తరుక్కు పోతోందన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. చంద్రశేఖర్ మృతిపై సీఎం రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అతడి మరణం ఆవేదన కలిగించిందన్నారు. మృతుడి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. చంద్రశేఖర్ భౌతికకాయాన్ని స్వస్థలానికి తీసుకొచ్చేందుకు అన్నివిధాలా సహకారం అందిస్తామని చెప్పారు.

## జపాన్ తొలి మహిళా ప్రధానిగా తకైచి



ఆమె ఎన్నికల లాంఛనమే అంటున్న పరిశీలకులు

న్యూఢిల్లీ,అక్టోబర్: జపాన్‌కు తొలి మహిళా ప్రధానిగా తకైచి అరుదైన ఘనత సాధించనున్నారు.


తాజా రాజకీయ పరిస్తితుల్లో ఆమె ఎన్నిక లాంఛనమే కానుంది. పార్టీలో అంతర్గత విభేదాల నేపథ్యంలో జపాన్ ప్రధానిగా ఉన్న షిగెరు ఇషిబా ఇటీవల తన పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో అధికార లిబరల్ డెమోక్రటిక్ పార్టీ అధ్యక్షురాలిగా సనై తకైచి ఎన్నికయ్యారు. ఈక్రమంలో తదుపరి ప్రధానిగా తకైచి బాధ్యతలు తీసుకునేందుకు మార్గం సుగమమైంది. దీంతో జపాన్‌కు తొలి మహిళా ప్రధానిగా తకైచి అరుదైన ఘనత సాధించనున్నారు. ఇటీవల దేశంలో జరిగిన ఎన్నికల్లో పార్లమెంటు ఎగువ సభలో అధికార పార్టీ మెజార్టీని సాధించలేకపోయింది. దీనికి ముందు దిగువ సభలో కూడా మెజార్టీ కోల్పోయింది. దీంతో ఇషిబాపై ఒత్తిడి పెరగ్గా.. ఆయన తన పదవికి రాజీనామా చేశారు. ఈక్రమంలోనే శనివారం పార్టీలో ఎన్నికలు జరగ్గా.. మాజీ ప్రధాని కుమారుడు షింజిరో కోయిజుమితో పాటు మరో ముగ్గురు అభ్యర్థులను ఓడించి తకైచి విజయం సాధించారు. ఇక, దేశ తదుపరి ప్రధానిని ఎన్నుకునేందుకు జపాన్ పార్లమెంటు అక్టోబరు 15న ఓటింగ్ నిర్వహించనున్నట్లు ప్రముఖ వార్తా సంస్థ తెలిపింది. తాజాగా మాజీ ప్రధాని కుమారుడు షింజిరో కోయిజుమిని ఆమో ఓడించారు. 64 ఏళ్ల తకైచి 1993లో పార్లమెంటుకు ఎన్నికయ్యారు. ఎల్‌డీపీలో ఆర్థిక భద్రత, అంతర్గత వ్యవహారాలు, లింగ సమానత్వ మంత్రితో సహా పలు కీలక పదవుల్లో పనిచేశారు. ఈ గెలుపు తనకు సంతోషం ఇవ్వడం కంటే.. బాధ్యతను పెంచిందని ఈసందర్భంగా తకైచి పార్టీ సభ్యులతో పేర్కొన్నారు.

## దగ్గు సిరప్‌ల దారుణం

జైపూర్,అక్టోబర్4(ఆర్ఎన్ఎ): కలుషితమైన దగ్గు సిరప్‌ల వల్ల మధ్యప్రదేశ్‌లో 9 మంది, రాజస్థాన్‌లో ఇద్దరు చిన్నారులు మృతి చెందారు. దీంతో దేశవ్యాప్తంగా దగ్గుమందులపై ఆందోళన మొదలయ్యింది. అయితే తమ మందుల్లో విషకారకాలు లేవని సదరు ఫార్మా సంస్థ ప్రకటించింది. ఈ నేపథ్యంలో రాజస్థాన్ ప్రభుత్వం నాణ్యతా ప్రమాణాలు పాటించని మందుల కంపెనీపై చర్యలు తీసుకుంది. జైపూర్‌కి చెందిన కేసన్స్ ఫార్మా కంపెనీ తయారు చేసిన మందుల పంపిణీని ప్రభుత్వం నిలిపివేసినట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనపై రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ స్పందించారు. చిన్నారుల మృతుల ఘటనపై సమగ్ర దర్యాప్తు చేయాలని, తదనుగుణంగా వారిపై కఠినమైన చర్యల్ని తీసుకోవాలని సిఎం అధికారులను ఆదేశించారు. ఈ సమస్యపై విచారణకు ఆయన నిపుణుల కమిటీని కూడా ఏర్పాటు చేయనున్నారు. ఈ ఘటనపై ఆ రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖా మంత్రి గజేంద్ర సింగ్ కూడా విచారణకు ఆదేశించారు. ఈ కేసన్స్ ఫార్మా కంపెనీ తయారు చేసే 19 మందుల సరఫరాను తదుపరి ఆదేశాలు వచ్చేవరకు వైద్య-ఆరోగ్య శాఖ నిలిపివేసిందని అధికారులు తెలిపారు. దీంతోపాటు డెక్స్ట్రోమెథోర్ఫాన్ కలిగిన అన్ని ఇతర దగ్గు సిరప్‌ల పంపిణీని కూడా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు నిలిపివేశారు. అక్రమ పద్ధతిలో ఔషధ ప్రమాణాలను నిర్ణయించే ప్రక్రియను ప్రభావితం చేశారనే ఆరోపణలపై ఆ కంపెనీ డ్రగ్ కంట్రోలర్ రాజారామ్ శర్మను వైద్య ఆరోగ్య శాఖ సస్పెండ్ చేసింది. నాలుగు సంవత్సరాల కంటే తక్కువ వయసున్న పిల్లలకు డెక్స్ట్రోమెథోర్ఫాన్ సిరప్ ఇవ్వకూడదని కేంద్ర ప్రభుత్వం 2021లో అడ్వైజరీ జారీ చేసిందని తాజాగా వైద్య ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ గాయత్రి రాథోడ్ తెలిపారు. ఇదిలా ఉండగా.. కేసన్స్ ఫార్మా కంపెనీ నాణ్యతా ప్రమాణాలను పాటించదని రాజస్థాన్ మెడికల్ సర్వీసెస్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఆర్ఎంఎస్‌సిఎల్) గతంలోనే నిర్ధారించింది. 2012లో పదివేలకు పైగా కేసన్స్ ఫార్మా ఔషధాల నమూనాలను పరీక్షిస్తే.. వాటిలో 42 మందుల తయారీలో నాణ్యతా ప్రమాణాలను పాటించలేని ఆర్ఎంసిఎస్‌సిఎల్ మేనేజింగ్ డైరెక్టర్ పుఖ్రాజ్ సేన్ తెలిపారు.

# ఆత్మనిర్భర భారత్‌కు ఐటిఐలు కీలకం

### శ్రమేవ జయతే, శ్రమేవ పూజ్యతే' సాకారం
### కౌశల్ దీక్షాంత్ సమరోహ్‌లో ప్రధాని మోడీ
### బీహార్‌లో ప్రారంభించిన సిఎం నితీశ్ కుమార్




న్యూఢిల్లీ,అక్టోబర్4(: ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లు (ఐటీఐ) ఆత్మనిర్భర్ భారత్‌కు కీలకమైన వర్క్‌షాప్‌లు అని ప్రధాని మోదీ ప్రశంసించారు. ఐటీఐలు పారిశ్రామిక విద్యా సంస్థలు మాత్రమే కాదు, ఆత్మనిర్భర్ భారత్‌కు వర్క్‌షాప్‌లు అని ఆయన చెప్పారు. యువత సాధికారతకు మెగా ప్రోగ్రామ్‌గా ఈ ఈవెంట్‌ను ప్రధాని వర్ణించారు. 'శ్రమేవ జయతే, శ్రమేవ పూజ్యతే' అని ఉటంకిస్తూ, స్కిల్డ్ వ్యక్తులను గౌరవించాలని ప్రధాని సూచించారు. ఈ సందర్భంగా రూ. 62,000 కోట్లకు పైగా విలువైన యువత-కేంద్రీకృత కార్యక్రమాలను ప్రధాని శనివారం ఢిల్లీలో ప్రారంభించారు.ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరిగిన కౌశల్ దీక్షాంత్ సమరోహ్‌లో ప్రధాని మాట్లాడారు. యువతలో స్కిల్ డెవలప్‌మెంట్, ఉద్యోగ నైపుణ్యాల్ని పెంచేందుకు ప్రధాన మంత్రి సేతు పథకాన్ని రూ. 60,000 కోట్లతో ప్రవేశపెట్టారు. దేశంలో 2014 వరకు 10,000 ఐటీఐలు ఉండగా, గత దశాబ్దంలో 5,000 కొత్తగా ఐటీఐ కళాశాలలు ఏర్పాటు చేశారని, ఈ 11 సంవత్సరాల్లో 1.5 కోట్ల మంది యువకులకు స్థానిక భాషల్లో స్కిల్స్ శిక్షణ ఇచ్చారని ప్రధాని తెలిపారు.

అటు, బిహార్‌లోనూ ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి నితీష్ కుమార్ యువత సాధికారతను ప్రతిష్టాత్మకంగా నిర్వర్తిస్తున్నారు. నిశ్చయ్ స్వయం సహాయతా భత్తా యోజనాను ఆధునీకరించి, ప్రతి ఏటా 5 లక్షల మంది గ్రాడ్యుయేట్లకు రూ. 1,000 నెలవారీ స్కాలర్ షిప్, రెండు సంవత్సరాలు అందిస్తున్నారు. ఈ క్రమంలో యువతకు ఫ్రీ స్కిల్ ట్రైనింగ్ అందిస్తున్నారు. అంతేకాదు, బిహార్ స్టూడెంట్ క్రెడిట్ కార్డ్ స్కీమ్‌ను రీడిజైన్ చేసి, యువతకు రూ. 4 లక్షల వరకు ఇంటరెస్ట్ ఫ్రీ లోన్‌లు ఇస్తున్నారు. ఇప్పటికే ఈ పథకం ద్వారా 3.92 లక్షల మంది విద్యార్థులు రూ. 7,880 కోట్ల లోన్‌లు పొందారు. గత రెండేళ్లలో బిహార్ ప్రభుత్వం 50 లక్షల మంది యువతకు ఉపాధి కల్పించిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. యువత సామర్థ్యాన్ని మరింత పెంచడానికి ఎన్డీఏ ప్రభుత్వం పూర్తి నిబద్ధతతో పని చేస్తోందన్నారు. ఆర్జేడీ, కాంగ్రెస్‌ల పాలన తో పోలిస్తే నితీశ్ ప్రభుత్వం బిహార్ విద్యా బ్జడెట్‌ను అనేక రెట్లు పెంచిందన్నారు. అందువల్లే నేడు బిహార్‌లోని మారుమూల గ్రామాల్లో కూడా పాఠశాలలు ఉన్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలోని 19 జిల్లాలకు కేంద్రీయ విద్యాలయాలను ఆమోదించిందని తెలిపారు. ÷ాష్ట్ర ప్రభుత్వం 'స్టూడెంట్ క్రెడిట్ కార్డ్' ద్వారా పిల్లలు ఉన్నత విద్యను అభ్యసించడానికి మద్దతిస్తోందన్నారు. దేశంలోనే బిహార్‌లో అత్యధిక యువ జనాభా ఉందని.. బిహార్ యువత సామర్థ్యం పెరిగినప్పుడు సహజంగానే దేశ బలం కూడా పెరుగుతుందని ప్రధాని మోదీ అన్నారు. కాంగ్రెస్ పాలనలో ఎన్నో ఏళ్లు యువత ఉద్యోగాలు లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారని.. దాంతో దేశంలో అభివృద్ధి కుంటుపడిందని మోదీ మండిపడ్డారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దేశం వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రస్తుతం భారత్ మూడో ఆర్థికశక్తిగా రూపుదిద్దు కునేందుకు సిద్ధమవుతోందన్నారు. బిహార్‌లో విద్యార్థుల కోసం పలు అభివృద్ధి పథకాలను ప్రారంభించారు. దిల్లీ విజ్ఞాన్ భవన్‌లో పీఎం-సేతు పథకాన్ని ప్రారంభించారు. ఇది విద్యార్థుల విద్యా, నైపుణ్యాభివృద్ధికి తోడ్పడుతుందన్నారు.

# సిరిసిల్ల పట్టణంలో సీనియర్ సిటిజన్ ఆత్మీయ సమ్మేళనం

**–తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసిన మానసికంగా వేధించిన కేసులు నమోదు చేస్తాం**
**–ముఖ్యఅతిథిగా పాల్గొని "పిలుపు" పత్రికను ఆవిష్కరించిన ఆర్డీవో వెంకటేశ్వర్లు**



రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ అక్టోబర్ 04 (అక్షరం న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణ కేంద్రంలోని చేనేత వస్త్ర వ్యాపార సంఘ భవనంలో ప్రపంచ వయో వృద్ధుల దినోత్సవ సందర్భంగా తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ అధ్యక్షులు చేపూరి బుచ్చయ్య గీతా ప్రచార సేవా సమితి అధ్యక్షులు కోడం నారాయణ ఆధ్వర్యంలో దసరా పండగ సీనియర్ సిటిజన్ ఆత్మీయ సమ్మేళనం లో ఆలింగనం చేసుకుంటూ జంబి ఆకులు పంచుకుంటూ అలయ్ బలయ్ సమ్మేళన కార్యక్రమం శుక్రవారము రోజున నిర్వహించి దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్డీవో వెంకటేశ్వర్లు పాల్గొని సీనియర్ సిటిజన్ "పిలుపు" పత్రికను ఆవిష్కరించారు. అనంతరం సీనియర్ సిటిజన్ సభ్యులు ఆర్డీవోకు దసరా శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ సీనియర్ సిటిజన్ వయోవృద్ధుల సంక్షేమ చట్టం 2007లో వచ్చిందని అన్నారు. తల్లిదండ్రుల పోషణ బాధ్యత వారసుల దేనని అన్నారు. తల్లిదండ్రుల సమస్యలను కుమారులు కానీ వారసులు కానీ నిర్లక్ష్యం చేసిన మానసికంగా వేధించిన కేసులు నమోదు చేస్తామని హెచ్చరిస్తూ మరియు ఆస్తులను సెక్షన్ 23,21 ప్రకారం జప్తి చేయడం జరుగుతుందని పోలీస్ శాఖ సంరక్షణ బాధ్యత తీసుకుంటుందని అన్నారు. తల్లిదండ్రులను మానసికంగా వేధిస్తే సీనియర్ సిటిజన్ అసోసియేషన్ వారి దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని లేదా వారి ద్వారా తమ దృష్టికి తీసుక వచ్చి పరిష్కరించుకోవాలని అన్నారు. సీనియర్ సిటిజండ్లు ప్రశాంతంగా ఉల్లాసంగా ఆనందంగా ఉండాలంటే ప్రతిరోజు భక్తి పాటలు, మధురమైన పాత పాటలు వినాలని మరియు మీతోని చదువుకున్న బాల్య మిత్రులతో తరచు మాట్లాడుతు సాదక బాధకలు చెప్పుకోవాలని అన్నారు. సీనియర్ సిటిజన్ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ అధ్యక్షులు చేపూరి బుచ్చయ్య మాట్లాడుతూ ఈ ఆర్డిఓ వచ్చిన నుండి సీనియర్ సిటిజన్ కేసులు త్వరగా అంకితభావంతో పరిష్కారం చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ అధ్యక్షులు చేపూరి బుచ్చయ్య, గీత ప్రచార సేవా సమితి అధ్యక్షులు కోడం నారాయణ, ప్రధాన కార్యదర్శి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ జనపాల శంకరయ్య, కోశాధికారి దొంత దేవదాస్, ఉపాధ్యక్షులు ఏనుగుల ఎల్లయ్య, జన విజ్ఞాన వేదిక శ్రీ రామరాజు, బి వై నగర్ హనుమాన్ మందిర్ అధ్యక్షులు మోతిలాల్, గాయత్రి పరివార్, తంగళ్ళపల్లి అధ్యక్షులు బాదం ప్రకాష్, గౌరీశెట్టి ఆనందం, అంకారపు జ్ఞానోబా, వేములవాడ సీనియర్ సిటిజన్ అధ్యక్షులు డాక్టర్ పి సత్యనారాయణ, నల్ల శ్రీనివాస్, బూర్ల సారంగం మల్లేశం సీనియర్ సిటిజన్ సభ్యులు పాల్గొన్నారు.

# ఐఈడి పేలి మహిళా మావోయిస్ట్ కి గాయాలు

**భద్రాద్రి కొత్తగూడెం/ చర్ల అక్టోబర్ 4/ అక్షరం న్యూస్/౦–**



ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా మద్దేడ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బందెపార అడవి ప్రాంతంలో మావోయిస్టులు పోలీసులను లక్ష్యంగా చేసుకొని ఐఈడి పేలుడు పదార్థాలను పెడుతుండగా ప్రమాదవశాత్తు ఐఈడీ పేలి మహిళా మావోయిస్టు కు తీవ్ర గాయాలు అయ్యాయి.ఐఈడి పేలడంతో గాయపడిన మహిళా మావోయిస్టులను అక్కడే వదిలేసి ఆయుధాలు తీసుకొని మిగిలిన మావోయిస్టులు అడవిలోకి పారిపోయారని బీజాపూర్ పోలీసులు తెలిపారు. స్థానిక గ్రామస్తుల సమాచారంతో పోలీస్ బృందం గాయపడిన మహిళా మావోయిస్ట్ కు ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్య సేవలు అందించడం కోసం బీజాపూర్ హాస్పిటల్ కు తరలించారు. గాయపడిన మహిళా మావోయిస్టు గుజ్జా సోది ఈమె గత ఆరు ఏడు సంవత్సరాలుగా ఏ సీఎం కన్నా బుచ్చా తో పాటు మద్దేడ్ ఏరియా కమిటీ లో పార్టీ సభ్యురాలుగా చురుగ్గా పనిచేసింది. సమాజం నుండి దారి తప్పిన యువత హింస మార్గాన్ని విడిచిపెట్టి జనజీవన స్రవంతిలో చేయాలని పోలీసులు పిలుపునిచ్చారు.

# బొగ్గుగనుల అమ్మకాలు సింగరేణికి ప్రమాదం.

**–నికర లాభాలను నుండి బోనస్ ఇవ్వకుండా మోసం చేసిన యాజమాన్యం**
**–లాభాలకు సమభాగం పోషించిన కాంట్రాక్ట్ కార్మికులకు బోనసులో మొండిచేయి.**

**గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం అధ్యక్షులు ఎస్.వి.**



జ
్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
౪40 వేల గనికార్మికులు 35వేల కాంట్రాక్టు కార్మికులు సమిష్టిగా చేసినకృషిఫలితంగా 6390కోట్లరూపాయలులాభాలు వచ్చాయని అందు లో 3 వంతులు దారి మళ్లించి రెండు వేలుప్రకటించిబోనసుప్రకటించ దంఅన్యాయమని,బొగ్గుగనుల అమ్మకాలకుకాంగ్రెసుప్రభుత్వం అనుమతించటందానికిగుర్తింపు,ప్రాతినిధ్య సంఘాలువిజ్ఞప్తి చేయటం సింగరేణి సంస్థకు ప్రమాదకరమైందని కార్మికుల మనుగడకుఉరితాడులాంటిదని గోదావరి లోయ బొగ్గుగని కార్మిక సంఘం గౌరవాధ్యక్షులు ఎస్. వెంకటేశ్వరరావు, ఐఎఫ్టియు జాతీయ ప్రధాన కార్యదర్శి టి. శ్రీనివాస్ లు అన్నారు.కంపెనీకి వచ్చిన మొత్తం లాభాల నుండి బోనసును చెల్లించాలని,లాభాలలోసమభాగంగాఉన్నకాంట్రాక్టు కార్మికులకు 5500ఇవ్వటం అవమానకరమైందని ఇది కాంట్రాక్టుకార్మికులనుఅవహేళన చేయటం యాజమాన్యా నికి తగదనివారు అన్నారు.లి

గోదావరిఖని ఐఎఫ్టియు కార్యాలయంలో శనివారం జరిగిన సింగరేణి ప్రాంత ముఖ్య కార్యకర్తల సమావేశం ఐ కృష్ణ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం ప్రభుత్వ యంత్రాంగానికి లొంగిపోతున్నదని రాజకీయ జోక్యాన్ని సింగరేణిలో పెంచడం వల్ల పరిశ్రమకు నష్టకరమైన పరిస్థితి తలెత్తింద ని వారు అన్నారు.సింగరేణి యాజమాన్యం తన ఆలోచన ధోరణిని మార్చుకొని సింగరేణి పరిశ్రమను బతికించేందుకు బొగ్గుగనుల అమ్మకాలకు వ్యతిరేకంగా నిలబడాలని కంపెనీలో కొత్త బొగ్గు బావులను తీయాలని ఉద్యోగ ఉపాధిని కల్పించాలని కార్మిక వ్యతిరేక చర్యలను విడనాడాలని అన్నారు.
ఈ సందర్భంగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డి.బ్రహ్మానందం మాట్లాడుతూకాంట్రాక్టు కార్మికులకు కోల్ ఇండియాలో చెల్లిస్తున్న వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేశారు

# దళితుల పాలిట నిర్లక్ష్యం వ్యవహరించవద్దు



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) అక్టోబరు 4 :**
జనాభా లెక్కల సమయంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో...దళితుల పాలిట శాపంగా మారిన సంఘటన మండలంలోని కోడూరు గ్రామంలో చోటు చేసుకుంది.. 2001 జనాభా లెక్కల ప్రకారం కోడూరు గ్రామంలో 480 మంది దళితుల జనాభా ఉండేది.. 2011 జనాభా లెక్కలలో అధికారుల నిర్లక్ష్యంతో 48 మంది దళిత లు మాత్రమే గ్రామంలో ఉన్నారని తప్పుడు లెక్కల జాబితాను సమర్పించారు. 2011 నుండి 2025 వరకు గ్రామంలో 480 మందిదళితులు మాత్రమే ఉన్నట్లు అధికారిక రికార్డులలో వస్తుందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 480 మందిలో 48 మందిని మాత్రమే దళితులుగా అధికారికంగా తయారు చేసిన నివేదికలో చూపిస్తున్నారని. మిగతా 432 మందిని బీసీల గా చూపిస్తూ తప్పుడు నివేదికలను అధికారులు సమర్పించడం ఎంత వరకు సమంజసమని,దళితులు ప్రశ్నిస్తున్నారు. దళితులను బీసీలుగా రికార్డులలో చూపించడం వల్ల ఇటీవల ఎంపీడీవోలు తయారు చేసిన వార్డు సభ్యుల రిజర్వేషన్లలో ఎసీలకు చోటు లేకుండా పోయింది. ఎస్సీలను బీసీలుగా రికార్డులలో తప్పుడుగా సూచించడం వల్ల 480 మంది ఎస్సీ జనాభా ఉన్నప్పటికీ వార్డు సభ్యులుగా పోటీ చేసే అవకాశం లేకుండా పోయిందని దళితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి దళితులకు కేటాయించాల్సిన వార్డు సభ్యుల రిజర్వేషన్లను ఎస్సీలకు దక్కేటట్లు చర్యలు తీసుకోవాలని కోడూరు గ్రామస్థులు ఎంపీడీవో గార్లపాటి శ్రీనివాసులుకు శనివారం వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ నాయకుడు కొయ్యడ మల్లేష్, జోగు గట్టయ్య, భాస్కర్, పూజారి మదన్మోహన్, శాగంటి రామాంజనేయులు, సట్ల యాకమ్మ, పరుశరాములు, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థలు ఎన్నికలలో బీజేపీ పార్టీనీ ఆదరించండి



మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ అక్టోబర్4(అక్షరం న్యూస్) గంగారం మండలం కేంద్రం లో బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు సువర్ణపాక నరేందర్ గారి ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల క్రియా శీలక కమిటీ సభ్యుల ఏర్పాటు చేసి పార్టీ బలోపేతం కృషి చేయాలని అన్నారు రాష్ట కౌన్సిల్ సభ్యులు యాప్ సీతయ్య పటేల్ గారు ముఖ్య అదితి గా, హాజరు కావడం జరిగింది ఈ సందర్భంగా ఆయనతో పాటు స్తానిక సంస్థల ఎన్నికల లో బీజేపీ ఆశావహి అభ్యర్థిల వివరాల సేకరణ కోసం తాత్కాలిక ప్రభారి వాసం మునిదర్ హాజరు కాగా, స్థానిక ఎన్నికల నేపథ్యంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారి ఆధ్వర్యంలో గ్రామంలో నిధులు మంజూరు అవుతున్నాయి కాబట్టి బిజెపి అభ్యర్థుల ను గెలిపించాలి ప్రజలకు గుర్తు చేశార మండల పరిధిలో ఉన్న %వీూజ% స్థానాలు, సర్పంచ్ 12 (%వూ% ) వార్డు సభ్యులు , స్థానాలు %ూజ ూ దీజ% జెనరల్ స్థానలు విజయం సాధించి అదికార కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు తంలో %దీ=వూ% 10 ఏళ్ల ప్రభుత్వ ఉండి అవినీతి పాల్పడిందని, 20 నెలలుగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం, మంత్రివర్యులు దనసరి అనసూయ సీతక్క గారు మండలం లో గ్రామ పంచాయతీ అభివృద్ధి కుంటు పడేలా చేశారని కనీసం మేడారం జాతర సందర్భంగా రోడ్డు పూర్తి చేయకుండా జాప్యం చేస్తున్నారనీ, కోమట్లగూడెం బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయకుండా, 6 హామీల మాదిరి గా మరిచి పోయారని, అసంపూర్తి నిర్మాణం వెంటనే పూర్తి చేసి ప్రజా ప్రభుత్వం తన పని చెయ్యాలని ఆయన కోరారు
ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు బీ. శివరామ్ నాయక్, మండల కార్యదర్శి పెనక తిరుపతి రావు, మండల ఉపాధ్యకుడు మొకాళ్ల సమయ్య, సీనియర్ నాయకులు పూజారు రవి, మాజీ మండల అధ్యక్షుడు జనగాం వెంకన్న, %ఖ%.శ్రీనివాస్, సీనియరు నాయకులు ఈక నరేష్ కార్యకర్తలు (పజలు తదితరులు పాల్గొన్నారు

# గ్రూప్–II ఫలితాల్లో ప్రభుత్వ ఉద్యోగం సాధించిన కొయ్యడ వంశీ

**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) అక్టోబర్ 04:**



మండలంలోని వెల్ది గ్రామానికి చెందిన కొయ్యడ యాకస్వామి – పద్మ దంపతుల కుమారుడు కొయ్యడ వంశీ టీజీపీఎస్సీ ద్వారా నిర్వహించిన గ్రూప్ –%శ్రీశ్రీ% పరీక్షల్లో కష్టపడి చదివి పరీక్ష రాయగా ఇటీవల ప్రకటించిన గ్రూప్–%శ్రీశ్రీ% ఫలితాల్లో విజయం సాధించి బిసి డెవలప్మెంట్ ఆఫీసర్ గా ప్రభుత్వ ఉద్యోగం సాధించాడు.దింతో అతని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియ జేశారు.ఇదిలా ఉంటే ప్రస్తుతం వంశీ ఇప్పటికే సింగరేణి కాలరీస్ లో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్నాడు, వంశీ పలు ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాలు సాధించి, కష్టపడి చదివితే సాధించలేనిది లేదంటూ నేటి యువతకు స్ఫూర్తిదాయ కంగా నిలిచారు.

# ఎన్టీపీసీ కార్మిక సంఘం ఎన్నికల్లో బీఎమ్మెస్ ఘన విజయం సాధించిన విజేతలను అభినందించిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్



**జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 3 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఇటీవలే జరిగిన ఎన్టీపీసీ ఉద్యోగుల గుర్తింపు యూనియన్ ఎన్నికల్లో భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎమ్మెస్) విజయకేతనం ఎగురవేసింది. ఈ విజయాన్ని పురస్కరించుకొని, బీఎమ్మెస్ యూనియన్ నాయకుల బృందం బిజెపి రామగుండం ఇంచార్జీ లికందుల సంధ్యారాణిలి తో కలిసి శుక్రవారం కరీంనగర్ మహాశక్తి ఆలయంలో కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ని మర్యాదపూర్వకంగా కలిసి తమ ఆనందాన్ని పంచుకున్నారు. వారిని వ్యక్తిగతంగా అభినందించారు. చాలా సంవత్సరాలకు రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో బిఎంఎస్ గెలవడం శుభసూచకమని అన్నారు.

ఈ సందర్భంగా బండి సంజయ్ యూనియన్ నాయకులకి శుభాకాంక్షలు తెలుపుతూ, "కార్మికుల హక్కుల పరిరక్షణలో, అభివృద్ధి కార్యక్రమాల సాధనలో బీఎమ్మెస్ ముందుండాలి అన్నారు. మీ విజయం కార్మికుల విశ్వాసానికి నిదర్శనం" అని అన్నారు.
కార్మికుల శ్రేయస్సు కోసం నిరంతరం యూనియన్ నాయకులు కృషి చేయాలన్నారు..
ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ప్రధాన కార్యదర్శి సాగర్ రాజు అధ్యక్షులు కేతిరెడ్డి భాస్కర్ రెడ్డి కోశాధికారి చల్లా సత్యనారాయణ రెడ్డి, పొగుల స్వామి,బుర్ర శ్రీనివాస్ ,శ్రీకాంత్,వేముల రాములు,కందుల సత్తయ్య
బిజెపి కార్పొరేటర్ అభ్యర్థి చల్ల శోభా రెడ్డి పాల్గొన్నారు.


# లక్ష్మీపురం మాజీ సర్పంచ్ ను పరామర్శించిన పాత్రికేయులు




కాల్వ శ్రీరాంపూర్,పెద్దపల్లి జిల్లా,అక్టోబర్ 4 అక్షరం న్యూస్:మండలంలోని లక్ష్మీపురం గ్రామ మాజీ సర్పంచ్ బండ రవీందర్ రెడ్డి తల్లి ప్రమీల రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు ఈ విషయం తెలుసుకున్న కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన పలువురు ప్రెస్ మిత్రులు శనివారం బండ రవీందర్ రెడ్డి బండ మల్లారెడ్డి కుటుంబ సభ్యులను పరమర్శించారు ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు పరామర్శించిన వారిలో గాదర్ల వెంకటరాజ%శీ%, జిలుకర రమేష్, ముస్కు అశోక్, వొడ్నాల అజయ్, బంగారు నవీన్, రామగళ్ళ సురేష్ మరియు వారి కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు

# నిడిగొండ హైస్కూల్ కు సైన్స్ పరికరాలు అందజేత

**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )అక్టోబరు 4:**
మండలంలోని నిడిగొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు ఇదే పాఠశాలలో 1982–83 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థి పి.చంద్రశేఖర్ రెడ్డి విద్యార్థులకు ఉపయోగపడే రూ.65 వేల విలవైన సైన్స్ పరికరాలను శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆనంద్ కుమార్ కు అందజేశారు. ఈ సందర్భంగా సైన్స్ పరికరాలు అందజేసిన చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు ప్రయోగత్మకంగా విద్య బోధన చేసేందుకు పరికరాలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. పరికరాలు అందజేసిన చంద్రశేఖర్ రెడ్డికి గ్రామస్థులతో పాటు ఉపాధ్యాయులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మహ్మద్ అబ్బాస్ మియా. ఎస్ఎంసీ చైర్మన్ మేడ స్వామి, ఉపాధ్యాయులు కవిత, సావిత్రి, లచ్చిరాం, జితేందర్, గ్రామస్థులు నర్సింహులు, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు



# ఎన్టిపిసి ఏరియాలో వైభవంగా దుర్గామాత శోభాయాత్ర...



జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
దేవీ నవరాత్రి ఉత్సవాల అనంతరం శనివారం దుర్గామాతను వాడవాడల శోభాయాత్ర జరుపుతూ గోదావరి నది ఒడి లోకి నిమజ్జనం కోసం తరలించారు. ఎన్ టి పి సి పరిధిలోని టిటిఎస్ , పి టి ఎస్ , మేడిపల్లి రోడ్డు, అన్నపూర్ణ కాలనీ కృష్ణ నగర్ తో పాటు వివిధ కాలనీలలో అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించిన దేవి నవరాత్రి ఉత్సవాల వేడుకల చివరి రోజున ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం దుర్గామాతను ప్రత్యేక వాహనంపై ఉంచి వాడవాడలా శోభాయాత్ర నిర్వహించగా ఇంటింటికి దుర్గామాతకు మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. అనంతరం దుర్గామాతను సమీప గోదావరి లో నిమజ్జనానికి తరలించారు టిటిఎస్ జరిగిన శోభ యాత్రలో కమిటీ నిర్వాహకులు ఏబిసి రెడ్డి దాడి శ్రీనివాస్ రాజా కిషన్ రావు పేరం రమేష్,ఆవుల మధుకర్, వెంకటరెడ్డి, సిరిగిరి నారాయణ, ఏ రాజేశం తిరుపతిరెడ్డి రామాచారి రమణారెడ్డి ప్రభాకర్, భగవతి యూత్ అధ్యక్షులు కే రవి గౌడ్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# కరూర్ లాంటి ఘటనలు ఆపలేమా ?



దేశంలో రాజకీయ పార్టీల కార్యకలాపాలు నానాటికీ శృతి మించుతున్నాయి. ప్రజల ప్రాణాలంటే లెక్క లేకుండా పోయింది. ప్రజలను ఏమార్చడం, సెంటిమెంట్లను రెచ్చగొట్టడం, అధికారం సంపాదించడం అలవాటు చేసుకున్నారు. ఈ క్రమంలో రాజకీయ పార్టీల విన్యాసాలు ప్రజల ప్రాణాల మీదకు తెస్తున్నాయి.

కరూర్ ఘటనపై మద్రాస్ హైకోర్టు సిట్‌ను వేసింది. దర్యాప్తు జరిపి నిజానిజాలు వెలికి తీసినా అందుకు కారకులైన ఆ పార్టీ వారిమీద ఎలాంటి చర్యలు ఉంటాయన్నది వేరుగా చెప్పాల్సిన అవసరం లేదు. గతంలో ఇలాంటి ఘటనలు చూశాం. ఎపిలో చంద్రబాబు హయాంలో గోదావరి పుష్కరాల సందర్భంగా పదుల సంఖ్యలో చనిపోయారు. జగన్ మొన్నటికి మొన్నర్యాలీలో ఒకరిద్దరు చనిపోయారు. రాజకీయ నేతల హత్యలుగా వీటిని పరిగణించి చర్యలు తీసుకుని ఉంటే కరూర్ ఘటన జరిగివుండేది కాదు. భారీగా బహిరంగ సభలు నిర్వహించడం, ర్యాలీలు చేపట్టడం వల్ల ప్రజల ప్రాణాలు పోతున్నాయి. అయినా ఆయా పార్ఈల నేతల్ల్లో కించిత్తు కూడా పశ్చాత్తాపం లేదు. తమిళనాడు కరూర్‌లో టివికె నాయకుడు, సినీ నటుడు విజయ్ సభలో చోటుచేసుకున్న మహా విషాదం మాటలకందనిది. నిర్వాహకుల భద్రతా లోపాలే తొక్కిసలాటగా మారి 41 మంది ప్రాణాలను బలిగొనడం ఏమాత్రం క్షంతవ్యం కాదు. ఇలాంటి ర్యాలీలు చేపట్టి ఏం ఉద్దరిస్తారన్నది ప్రజలు కూడా ఆలోచించాలి. వీరంతా మన ఓట్లను కొల్లగొట్టే యంత్రాలని గుర్తించాలి. మనదగ్గర ఓటు ఆయుధం ఉందని గుర్తించి మసలుకోవాలి. నటుడు విజయ్‌ను చూడడానికి వచ్చిన 41మంది చనిపోతే ఆ కుటుంబాలు ఏం కావాలి. తీవ్రంగా గాయపడిన 80 మందిలో ఐదుగురి పరిస్థితి నేటికీ విషమంగానే ఉంది. ప్రాణాలు కోల్పోయిన, గాయపడిన వారంతా అణగారిన వర్గాలు, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన వారే. వారిని ఆదుకునేందుకు ఎలాంటి ప్రణాళిక ఉందో చెప్పడం లేదు. వారి కుటుంబాలకు భరోసా ఎవరు ఇస్తారో చెప్పడం లేదు. పోలీసులు ఇలాంటి ర్యాలీలకు అనుమతి ఇచ్చేముందు ఎందుకు ఆలోచించరన్నది కూడా ముఖ్యమే. హీరో విజయ్ వచ్చే ఏడాది జరగనున్న ఎన్నికల కోసం ఈ నెల 13 నుంచి రాష్ట్రవ్యాప్తంగా వీకెండ్ రోడ్ షోలు ప్రారంభించారు. విజయ్ ను చూసేందుకు అత్యధిక సంఖ్యలో సభలకు తరలివస్తున్నారు. వారికి తగిన భద్రత కల్పించడం, వారు ఇళ్లకు క్షేమంగా చేరుకునేలా ఏర్పాట్లు చేయడం నిర్వాహకుల బాధ్యత. అలాంటి బాధ్యతలను గాలికి వదిలేయడంతో తొక్కిసలాట ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. తమ పార్టీపై పోలీసులు ఆంక్షలు విధిస్తున్నారంటూ టివికె పార్టీ చేస్తున్న వాదనలో నిజం లేదు. ఎందుకంటే ఇలాంటి ర్యాలీలు నిర్వహించి ఏం చేస్తారన్నది చెప్పాలి. తగిన భద్రతా ప్రమాణాలు పాటించడం లేదని, ఆస్తుల విధ్వంసం చేస్తున్న వారిపై నిర్వాహకులకు నియంత్రణ ఉండటం లేదంటూ తమిళనాడు ప్రభుత్వం మద్రాసు హైకోర్టులో నాలుగు రోజుల క్రితమే వాదనలు వినిపించాయి. ఆస్తినష్టం జరగకుండా ముందస్తుగా సభల నిర్వాహకుల నుంచి డిపాజిట్లు వసూలు చేయాలంటూ హైకోర్టు ఆదేశించింది. బహిరంగ సభలు, ఊరేగింపులు తదితర సందర్భాల్లో మార్గదర్శకాలపై నివేదిక సమర్పించాలంటూ ధర్మాసనం ఆదేశించినా, సరైన జాగ్రత్తలు తీసుకోలేదనడానికి కరూర్ ఉదంతమే సాక్ష్యం. కరూరులో అభిమానులు రాత్రి 7.30 గంటలకు విజయ్ వచ్చేవరకూ ఎండలో, కనీసం తాగునీళ్లిచ్చే దిక్కులేక, ఆహారం లేక అలమటించాల్సి వచ్చింది. 10 వేల మంది సభకు వస్తారని నిర్వాహకులు అనుమతి తీసుకుని, 30 వేల మందికిపైనే మూడు జిల్లాల నుంచి సమీకరించారు. విజయ్ ను దగ్గర నుంచి చూడాలంటూ కొందరు అభిమానులు చెట్టు ఎక్కగా, ఆ చెట్టు కొమ్మ విరిగిపడటమే తొక్కిసలాటకు కారణమని చెబుతున్నారు. నీరసంగా ఉన్న అభిమానుల కోసం విజరు

తన కాన్వాయ్ నుంచి నీళ్ల సీసాలు విసరడం, కొందరు అత్యుత్సాహంతో కాన్వాయ్ వద్దకు తోసుకెళ్లడమూ గందరగోళానికి కారణమైందంటున్నారు. భారీ సంఖ్యలో అభిమానులు చేరుకోవడం, నిర్వాహకులు, స్థానిక అధికారుల మధ్య గందరగోళం, నిర్వహణాలోపమే ఘటనకు ప్రధాన కారణం. వెనువెంటనే సంఘటనా స్థలానికి సిఎం వచ్చి, పరామర్శించడం, ప్రభుత్వ యంత్రాంగాన్ని పరుగులు పెట్టించడం, మృతదేహాలకు వెంటనే పోస్టుమార్టం నిర్వహించి కుటుంబాలకు అందించడం, నష్టపరిహారం ప్రకటించడం ఉపశమనం కలిగించేవే! రాష్ట్రప్రభుత్వం ఏర్పాటుచేసిన జస్టిస్ అరుణా జగదీశన్ నేతృత్వంలోని ఏకసభ్య కమిషన్ ఇప్పటికే క్షేత్రస్థాయిలో పర్యటిస్తోంది. పరిహారం ప్రకటించిన విజయ్ బాధిత కుటుంబాలను పరామర్శించ కుండా వెనుదిరగడమూ చర్చనీయాంశమైంది. దీనిని మద్రాస్ హైకోర్టు కూడా తప్పు పట్టింది. ఇక వారే సిబిఐ విచారణ కోరడం మరీ దారుణం. ఆయన కానీ, వారి పార్టీ నాయకులు గానీ క్షతగాత్రులకు వైద్యమందించిన ఆసుపత్రులకైనా వెళ్లకపోవడం శోచనీయం. రాజకీయ సభలైనా, మతపరమైనవైనా, ఏ కార్యక్రమమైనా? అక్కడికి వచ్చే ప్రజల ప్రాణాలను కాపాడి, క్షేమంగా ఇళ్లకు చేర్చాల్సిన బాధ్యత నిర్వాహకులదే. ఇరుకుగా ఉండే ప్రదేశాలను జనాకర్షణ కలిగిన నేతల భారీ సభల కోసం, రోడ్‌షోల కోసం వినియోగించకుండా, విశాల ప్రదేశాల్లోనే సభలు నిర్వహించేలా చూడటం అవసరం. పదుల సంఖ్యలో అమాయక ప్రజల మరణానికి కారణమైన ఇటువంటి తొక్కిసలాట ఘటనల సందర్భంగా జరిగిన నిర్వహణ వైఫల్యాలు, పాలనా యంత్రాంగం లోపాలు వంటివి సమీక్షించి, తగు చర్యలు తీసుకోవడం ద్వారా ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా చూడాలి. మద్రాస్ హైకోర్టు సూచనల మేరకు ఇలాంటి ర్యాలీలపై నిషేధం విధించాలి. అప్పుడే కొంతవరకైనా మేలు కలుగుతుంది. జనాలు కూడా వేలం వెర్రిలాగా ర్యాలీలకు, సభలకు వెళ్లకుండా ఉండడం కూడా మంచిది.

# ట్రంప్ చర్యలతో అప్రమత్తంగా ఉండాల్సిందే

### ప్రత్యమ్నాయ రంగాలపై దృష్టి సారించాలి
### చైనాకు విమాన సర్వీసుల ప్రారంభం శుభసూచకం



న్యూఢిల్లీ,అక్టోబర్4: అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పుణ్యమా అని అనేక అనూహ్య ఘటనలు జరుగుతున్నాయి. ముఖ్యంగా భారత్ అనేక పాఠాలు నేర్చుకోవాల్సి ఉంది. ట్రంప్ ఏ రోజు ఎలాంటి ఆంక్షలు తెస్తారో తెలియకుండా ఉంది. మేకిన్ ఇండియా అంటున్న భారత్ ప్రధాని అందుకు తగ్గట్లుగా కార్యాచరణకు దిగాలి. స్వయం సమృద్ధి సాధించేలా ప్రయత్నాలు ప్రారంభించాలి. ముఖ్యంగా యువత ఊనైపుణ్యాలకు పదను పెట్టాలి. ఇకపోతే దాదాపు ఐదేళ్ల తర్వాత అక్టోబర్ 26 నుండి భారత్- చైనాల మధ్య విమాన రాకపోకల పున:ప్రారంభానికి కేంద్రం గ్రీన్ సిగల్ ఇచ్చింది. ఈ విషయాన్ని తాజాగా ఓ సీనియర్ ప్రభుత్వాధికారి వెల్లడించారు. శీతాకాలం ప్రారంభమయ్యే కాలంలో భారత్- చైనాల మధ్య నేరుగా విమాన రాకపోకల్ని అక్టోబర్ 26 నుండి పున:ప్రారంభించడానికి అంగీకరించినట్లు భారత విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రకటించింది. మరోవైపు అక్టోబర్ 26 నుండి కోల్‌కతా- గ్వాంగ్‌జౌ రోజువారీ సేవలను ప్రారంభించనున్నట్లు ఇండిగో విమానయాన సంస్థ తెలిపింది. ఇరు దేశాల మధ్య నియంత్రణ ఆమోదాలు అమల్లోకి వచ్చిన తర్వాత న్యూఢిల్లీ నుండి చైనాకు రోజువారీ విమాన సేవలను అందుబాటులోకి తేనున్నట్లు ఇండిగో తెలిపింది. చైనా సదరన్ ఎయిర్‌లైన్స్, సిచువాన్ ఎయిర్‌లైన్స్‌లు కార్గో విమానాలకు అనుమతి కోరాయి. భారతీయ విమానయాన సంస్థలు ఇరు దేశాల మధ్య సేవల్ని కొనసాగించడానికి ఒప్పందానికి కట్టుబడి

ఉన్నాయి. ప్రస్తుత ద్వైపాక్షిక ఒప్పందం ప్రకారం ఆరు గమ్యస్థానాలకు చేరుకోవడానికి వీలుకల్పిస్తుంది. అయితే వారంలో 42 విమానాల కంటే ఎక్కువ నడపకూడదని ఒప్పందంలో ఉంది. చైనా విమానాలు ప్రతివారం 42 విమానాలను నడుపుతున్నాయి. వాటిలో ఎయిర్ చైనా (బీజింగ్- ముంబై) వారానికి నాలుగుసార్లు, బీజింగ్ -ఢిల్లీకి ఐదుసార్లు సార్లు ప్రయాణీకుల రాకపోకల్ని కొనసాగిస్తున్నాయి. చైనా సదరన్ ఎయిర్‌లైన్స్ ఢిల్లీ-గ్వాంగ్‌జౌకు రోజుకు రెండుసార్లు సర్వీసుల్ని కొనసాగిస్తుంది. చైనా ఈస్టర్న్ ఎయిర్‌లైన్స్ వారానికి ఎనిమిది, వాటిలో రోజువారీ ఢిల్లీ- షాంఘై విమానాలను నడుపుతుంది. షాన్డాంగ్ ఎయిర్‌లైన్స్ కున్మింగ్ నుండి ఢిల్లీకి వారానికి నాలుగుసార్లు విమానాలను నడుపుతుంది. రువాండాకు చెందిన రువాండ్ ఎయిర్‌లైన్స్ కూడా వారానికి మూడుసార్లు గ్వాంగ్జౌ- ముంబైల మధ్య విమాన సర్వీసుల్ని కొనసాగిస్తుంది. భారతీయ విమానయాన సంస్థల్లో ఒకటైన ఎయిర్ ఇండియా న్యూఢిల్లీ నుండి వారానికి ఐదుసార్లు షాంఘైకి విమానాలను నడుపుతుంది. ఇండిగో కూడా చెంగ్డు- ఢిల్లీ, గ్వాంగ్జౌ- కోల్‌కతాల మధ్య రోజువారీ విమానలను నడిపింది. ఈ నేపథ్యంలో ప్రయాణీకుల, కార్గో విమానాల కోసం ఐదు చైనా ఎయిర్‌లైన్స్ డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డిజిసిఎ)ని సంప్రదించాయి.÷ూగా, విమానాల రాకపోకలు పున:ప్రారంభించడానికి ఇక ఆలస్యం చేయకూడదని భారత్- చైనా నేతలు కోరుకుంటున్నారని ప్రభుత్వాధికారి పేర్కొన్నారు. ఇక ఇరు దేశాల మధ్య సంబంధాలు బలోపేతం చేసుకోవడానికి, ప్రభుత్వ వ్యూహంలో భాగంగా ఈ సంవత్సరం ప్రారంభం నుండి రెండు దేశాలు సాంకేతికస్థాయి చర్చలు జరుపుతున్నాయని, ఇందులో విమాన సేవా ఒప్పందం కూడా ఉందని భారత విదేశాంగశాఖ గురువారం విడుదల చేసిన ప్రకటన పేర్కొంది. ఇండిగోతోపాటు, ఎయిర్ ఇండియా కూడా ఈ ఏడాది చివరి నుంచి షాంఘైకి విమాన సర్వీసులను ప్రారంభించాలని యోచిస్తోంది. ఇక ఆకాశ విమానయాన సంస్థ కూడా అదే ఆలోచనలో ఉంది. చైనా నుంచి భారత్‌కు చేరే ప్రయాణీకుల కోసం చైనా కూడా షాంఘై -ఢిల్లీ (వారానికి ఐదు విమానాలు) విమాన సర్వీసులను ప్రారంభించింది. వీటికి డిజిసిఎ అనుమతినిచ్చింది. ప్రయాణీకుల విభాగంలో ఎయిర్ చైనా, షాన్డాంగ్‌లు దరఖాస్తు చేసుకున్నాయి. వీటితోపాటు ఇతర విమానయాన సంస్థలు కూడా దరఖాస్తు చేసుకున్నాయి.

# రెండు నెలల్లో రీజినల్ రింగ్ రోడ్డు టెండర్ పక్రియ

### రైతులకు ఎట్టి పరిస్థితుల్లో అన్యాయం జరగదు
### భూసేకరణలో నాటి బిఆర్ఎస్ నిర్లక్ష్యంలో ఆలస్యం
### మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడి



**నల్లగొండ,అక్టోబర్4:**

రెండు నెలల్లో రీజినల్ రింగ్ రోడ్డు ఉత్తర భాగం టెండర్ పక్రియ ప్రారంభం కానుందని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. డిసెంబర్ లోపు టెండర్లు పూర్తి చేసి జనవరిలో పనులు ప్రారంభించేలా చేస్తామని చెప్పారు. శనివారం నాడు మంత్రి చిట్యాల లో మీడియాతో మాట్లాడుతూ.. 2017- 18 లో ప్రధాని మోదీ ఉత్తర భాగం రీజినల్ రింగ్ రోడ్డుకు అంగీకరిస్తే..బిఆర్ఎస్ ప్రభుత్వం భూ సేకరణ చేయకుండా నిర్లక్ష్యం వహించిందని మంత్రి కోమటి రెడ్డి నాటి కేసీఆర్ ప్రభుత్వం తీరుపై మండిపడ్డారు. తాను ఎంపీగా ఉన్నపుడు రైతులకు అన్యాయం జరగకుండా ధర్నాలో పాల్గొని,ప్రజా ప్రభుత్వం వచ్చి మంత్రి అయిన తర్వాత మార్కెట్ రేట్ ఇప్పించి రైతులను ఒప్పించానని అన్నారు. తాను మంత్రిగా అయిన కొత్తలో 6శాతం భూసేకరణ మాత్రమే అయితే రైతులను ఒప్పించి ఇప్పుడు 98శాతం పైగా పూర్తి చేసామని చెప్పారు. 4లేన్ల ట్రిపుల్ ఆర్ 2035 నాటికి ట్రాఫిక్ రద్దీ పెరుగుతుందని, భవిష్యత్ అవసరాల దృష్ట్యా 6లేన్లుగా మార్చుకున్నామని తెలిపారు. రీజినల్ రింగ్ రోడ్డు విషయంలో ఎవరు ఆందోళన చెందాల్సిన అక్కర్లేదనీ,రైతులు ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. అలైన్మెంట్ విషయంలో పెద్ద వాళ్ళకు ఒక న్యాయం,పేద వాళ్లకు ఒక న్యాయం ఉండదని అందులో ఎలాంటి అనుమానం అవసరం లేదని తేల్చి చెప్పారు. నల్లగొండ బిడ్డగా..ఈ గడ్డకు అన్యాయం జరిగితే ఊరుకోనని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పునరుద్ఘాటించారు. సంగారెడ్డి నుండి నర్సాపూర్,తూప్రాన్, గజ్వేల్,జగదేవపూర్ వయా భువనగిరి,చౌటుప్పల్ వరకు 161.518కిలో మీటర్ల నార్త్ పార్ట్ ఉండనుందని అన్నారు. భూసేకరణ కోసం 6వేల కోట్లు ఖర్చు అవుతున్నాయని కేంద్రం,రాష్ట్రం చెరిసగం వాటా ఇస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ వాటా 3వేల కోట్లు హడ్కో రుణం తెచ్చామని అన్నారు. ఇప్పటికే పలు మార్లు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కలిశామని,ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,తాను కేంద్ర ప్రభుత్వ అధికారులతో సమావేశం అయ్యామని పనులు వేగం చేసేలా మాట్లాడామని చెప్పారు. ఉత్తర భాగం అలైన్మెంట్ లో ఎలాంటి మార్పు ఉండదని,జనవరిలో పనులు ప్రారంభిస్తామని ఈ సందర్భంగా మంత్రి స్పష్టం చేశారు. అందుకు కేంద్రం సహకరించాలని కోరారు. దక్షిణ భాగం విషయంలో రైతుల అనవసర

మినిస్టర్ అయిన తాను రైతుల అంగీకారం తోనే ముందుకు పోతామని తేల్చిచెప్పారు. నేను రైతు బిడ్డను..రైతుకు అన్యాయం జరిగితే ఊరుకుంటానా అంటూ త్వరలోనే ముఖ్యమంత్రి తో మాట్లాడి మంత్రుల కమిటీ వేస్తామని తనను కలిసిన రైతులకు హామీ ఇచ్చారు. అయితే ఇటీవల పత్రికల్లో,సోషల్ మీడియాలో రీజినల్ రింగ్ రోడ్డు విషయంలో అసత్య ప్రచారం చేస్తున్నారని రైతులు ఎవ్వరు ఆందోళన చెందాల్సిన అక్కర్లేదన్నారు. రీజినల్ రింగ్ రోడ్డు భూసేకరణ, నిర్మాణం కోసం 45వేల కోట్ల వరకు ఖర్చు అవుతుంది. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నపుడు కట్టిన,ఇప్పుడు లక్షన్నర కోట్ల విలువ గల క్షఖీఖీ ను 7వేల కోట్లకు అమ్ముకున్న బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నదని,చరిత్రలో రోడ్లను అమ్ముకున్న పాపం బిఆర్ఎస్ ది మాత్రమేనని దుయ్యబట్టారు. రోడ్లు అమ్ముకున్న వాళ్లే..అబద్ధపు ప్రచారాలతో రైతులను గందరగోళానికి గురిచేస్తున్నారనీ, వాళ్ల ట్రాప్ లో పడొద్దని రైతులను కోరారు. వాళ్ళు ఒక్క ఇల్లు కట్టలే,రేషన్ కార్డు ఇయ్యలే,సన్న బియ్యం ఇయ్యలే,ఇంటికి ఉచిత కరెంట్ ఇయ్యలే కానీ

లక్షల కోట్లు అప్పులు మాత్రం చేసారని ఎద్దేవా చేశారు. నితిన్ గడ్కరీ వ్యక్తిగతంగా తనను ఇష్టపడే వ్యక్తని తన పేరు చెప్పి గౌరెల్లి భద్రాచలం హైవే,ఎల్బీనగర్, మల్కాపురం రోడ్డు జీవో ఇచ్చారని గుర్తు చేశారు. హైదరాబాద్-విజయవాడ హైవే 8లేన్ల నిర్మాణ పనులు వచ్చే ఫిబ్రవరిలో ప్రారంభం అవుతాయని మరోమారు స్పష్టం చేశారు.

## జంట జలాశయాలకు భారీగా వరదనీరు

### మరోమారు గేట్లు ఎత్తి మూసీలోకి నీటి విడుదల
### అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు హెచ్చరిక



హైదరాబాద్,అక్టోబర్4 ఎగువనుంచి వరద రావడంతో జంటజలాశయాలకు మరోమారు భారీగా వరదనీరు వచ్చి చేరుతోంది. దీంతో జలమండలి అధికారులు జంట జలాశయాల నుంచి భారీ మొత్తంలో నీటిని విడుదల చేస్తున్నారు. ఇటీవల వర్షాల కారణంగా వాతావరణ శాఖ మరోసారి ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. దీంతో అప్రమత్తమైన జలమండలి అధికారులు జంట జలాశయాలను పరిశీలించి, అవసరమైతే ముందస్తుగా నీటిని విడుదల చేయమని ఆదేశాలు స్వీకరించారు. ఎగువ నుండి ఉస్మాన్ సాగర్‌కు 300 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగుతున్నప్పటికీ, 3 గేట్లను తెరిచి 2028 క్యూసెక్కుల నీటిని మూసిలోకి వదులుతున్నట్లు అధికారులు తెలిపారు. హిమాయత్ నగర్ ప్రాంతానికి 400 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా, 2 గేట్లను మూడు ఫీట్లు తెరిచి 2000 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. జంట జలాశయాల నుంచి కలిపి 5000 క్యూసెక్కుల నీటిని జాగ్రత్తగా విడుదల చేయాలని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి నిర్ణయించారు. అధికారులు ఎప్పటికప్పుడు వరద పరిస్థితులను అంచనా వేస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. వర్షాల కారణంగా జలాశయాల్లో నీటి స్థాయి పెరుగుతున్న సమయంలో, ముందస్తు జాగ్రత్తల ద్వారా వరదల దెబ్బలు తగ్గించవచ్చని జలమండలి అధికారులు చెబుతున్నారు. పలు ప్రాంతాల ప్రజల భద్రత కోసం నిరంతరం గేట్ల నియంత్రణ, నీటి విడుదలలను సమీకరించడం జరుగుతుంది.

## పేట బషీరాబాద్ యువతి ఆత్మహత్య

### పెదనాన్న శ్రీనివాస్ అరెస్ట్..రిమాండ్‌కు తరలింపు

హైదరాబాద్,అక్టోబర్4: హైదరాబాద్ నగరంలోని పేట్ బషీరాబాద్ ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య ఘటనలో పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. ఈ కేసులో మృతురాలి పెదనాన్న శ్రీనివాస్‌ను పోలీసులు రిమాండ్‌కు తరలించారు. ఫైనాన్స్ వేధింపులతో పాటు, తమ పెద్దనాన్న శ్రీనివాస్ అప్పు తీర్చాలని వేధిస్తున్నాడని శుక్రవారం ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. ఆరు నెలల క్రితమే విద్యార్థిని తండ్రి మరణించాడు. తండ్రి చనిపోయిన తర్వాత 5 స్టార్ ఫైనాన్స్ వాళ్ళు అప్పు చెల్లించాలని పెదనాన్న మీద ఒత్తిడి తీసుకొచ్చారని.. దీంతో పెద్దనాన్న తమను డాక్యుమెంట్ల కోసం వేధిస్తున్నాడంటూ చనిపోయే ముందు మృతురాలు సూసైడ్ నోట్‌లో పేర్కొంది. 'రోజూ మా పరువు పోతుంది, అమ్మ ఒక్కతే ఇన్ని అప్పులు చెల్లించలేదు. అందుకే చనిపోతున్నా' అంటూ సూసైడ్ నోట్ రాసింది. లెటర్‌లో పెద్దనాన్నపై ఆరోపణలు చేయడంతో శ్రీనివాస్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు.

## బిసి రిజర్వేషన్లపై సుప్రీంలో సవాల్

### స్థానిక ఎన్నికల్లో 50శాతం మించి రిజర్వేషన్లు
### సుప్రీంలో పిటిషన్ వేసిన వంగా గోపాల్ రెడ్డి



న్యూఢిల్లీ,అక్టోబర్4: తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలైంది. స్థానిక ఎన్నికలపై తెలంగాణ హైకోర్టు ఇటీవల ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ వంగ గోపాల్‌రెడ్డి సెప్టెంబరు 29న సర్వోన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. జస్టిస్ విక్రమ్‌నాథ్ నేతృత్వంలోని ధర్మాసనం ఈనెల 6న పిటిషన్‌పై విచారణ జరపనుంది. తెలంగాణలో స్థానిక ఎన్నికలకు ఇటీవల నగారా మోగింది. ఎంపీటీసీ, జడ్పీటీసీ, గ్రామ పంచాయతీ ఎన్నికలకు షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పటికే ప్రకటించింది. మొత్తం ఐదు దశల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు. తొలి రెండు దశల్లో

ఎంపీటీసీ, జడ్పీటీసీ.. మిగతా మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని రాష్ట్ర ఎన్నికల కమిషన్ తెలిపింది. దీంతో ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలోని బీసీ రిజర్వేషన్ల అంశం రోజుకో మలుపు తీసుకుంటుంది. ఇప్పుడు తాజాగా రిజర్వేషన్ల అంశం సుప్రీకోర్టుకు చేరింది. 42 శాతం బీసీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు అయ్యింది. తెలంగాణలోని స్థానిక సంస్థల ఎన్నికల్లో 50 శాతానికి మించి రిజర్వేషన్లు అమలు చేయబోతున్నారని వంగ గోపాల్ రెడ్డి పిటిషన్ సుప్రీంకోర్టులో వేశారు. 50 శాతానికి మించి రిజర్వేషన్లు అమలు చేస్తున్నారంటూ.. పిటిషన్‌లో చెప్పుకొచ్చారు. గతంలో సుప్రీంకోర్టు 50 శాతం రిజర్వేషన్ మించరదంటూ ఇచ్చిన తీర్పుకు విరుద్ధంగా.. రాష్ట్ర ప్రభుత్వం చర్యలు ఉన్నాయని ఆరోపించారు. ఈ నేపథ్యంలో గోపాల్ రెడ్డి వేసిన పిటిషన్ సోమవారం విచారణకు రానుంది. జస్టిస్ విక్రమ్ నాథ్ ఆధ్వర్యంలో విచారణ కొనసాగనున్నట్లు సమాచారం. తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు గత ప్రభుత్వం తీసుకొచ్చిన రిజర్వేషన్లను ఎత్తివేస్తూ.. రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లుకు అసెంబ్లీలో ఆమోదం తెలిపింది. దీనికి అన్ని పార్టీల నేతలు అంగీకారం తెలిపారు. ఆ తర్వాత వీటిని గవర్నర్ ఆమోదం కోసం రాజ్ భవన్‌కు పంపారు. అయితే ఈ బిల్లుకు గవర్నర్ ఇంకా ఆమోదం తెలుపలేదు. రిజర్వేషన్ల బిల్లుపై ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని.. తమ వద్దనే పెండింగ్‌లోనే ఉన్నాయని ఇటీవల రాజ్ భవన్ వర్గాలు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బీసీ బిల్లుపై సుప్రీంకోర్టులో పిటిషన్ పడటం రాష్ట్ర ప్రభుత్వానికి షాక్ అని చెప్పవచ్చు. ఈ పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఏ తీర్పు ఇస్తోంది అనే దానిపై సర్వాత్ర ఉత్కంఠ నెలకొంది.

## యాదాద్రిలో భక్తుల కిటకిట



యాదాద్రి,అక్టోబర్4: యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడుతోంది. శనివారం కావడంతో భక్తుల రాక పెరిగింది. లక్ష్మీ నరసింహ స్వామి వారి దర్శనానికి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. క్యూలైన్లన్ని భక్తులతో నిండిపోయాయి. స్వామి వారి సర్వదర్శనానికి రెండు గంటల సమయం, ప్రత్యేక దర్శనానికి ఒక గంట సమయం పట్టింది. ఆదివారంతో దసరా సెలవులు ముగియనుండడంతో.. యాదాద్రి ఆలయానికి భక్తులు పోటెత్తారు. అందులోనూ శనివారం కావడంతో.. భక్తులు భారీగా తరలివచ్చారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా.. అధికారులు, పోలీసులు తగు చర్యలు తీసుకుంటున్నారు. భక్తుల రద్దీ ఆదివారం మరింత పెరిగే అవకాశం ఉందని ఆలయ అధికారులు అంచనా

# స్థానిక ఎన్నికల్లో పోటీకి సిద్ధంగా ఉండండి

## సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్లూరి వెంకటేశ్వరరావు



**భద్రాద్రి కొత్తగూడెం/చర్ల అక్టోబర్ 4/ అక్షరం న్యూస్/**

స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీ సర్పంచ్ అత్యధిక స్థానాలు గెలుపే లక్ష్యంగా సిపిఐ నాయకులు కార్యకర్తలు పనిచేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్లూరి వెంకటేశ్వరరావు తెలిపారు. శనివారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో సీనియర్ నాయకులు నానిపెల్లి భద్రం అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలకు ఎలక్షన్ కమిషన్ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో. సిపిఐ శ్రేణులు ఎంపీటీసీ సర్పంచి స్థానాలలో పోటీ చేసేందుకు సిద్ధంగా ఉండాలని పార్టీ బలంగా ఉన్న ఎంపీటీసీ సర్పంచ్ స్థానాల్లో సిపిఐ అభ్యర్థులు పోటీ చేస్తారని సిపిఐ లో పోటీ చేసే ఆశావాహులు అభ్యర్థులు ఉన్నారని పార్టీ నిర్ణయం మేరకు సిపిఐ అభ్యర్థులను ఎంపిక చేస్తామన్నారు మిత్రపక్షంగా ఉండే పార్టీతో ఒత్తులు పెట్టుకునే అవకాశం కూడా ఉందన్నారు. పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం పార్టీ నాయకులు కార్యకర్తలు సమిష్టిగా గెలిపే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు అడ్డగర్ల తాతాజీ మండల కార్యదర్శి నుప పోతయ్య సీనియర్ నాయకులు నూప తిరుపతిరావు సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ పాల్వంచ రామారావు మండల సహాయ కార్యదర్శి సల్ల లక్ష్మీనారాయణ కోటి ముత్యాలరావు మండల కార్యవర్గ సభ్యులు పాలెం సత్యనారాయణ కల్లూరి సీతారాములు మోట్ల రాజు ఉప్పులూరి నాగరాజు కోట శంకర్ కోడి రెక్కల రాజారావు మడకం నానాజీ కట్టం నాగేశ్వరరావు మాజీ ఎంపీటీసీ పోడియం ఆదిలక్ష్మి దబ్బా శంకర్ నూప కన్నారావు మల్లన్న నాగేశ్వరరావు ఎస్కే జాకీర్ హుస్సేన్ ఎస్.కె ఖాజా నుప రాము గుండి సమయ దబ్బా నాగేశ్వరరావు నూప మోతీరు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించండి

## – ఆకుల రాజు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు



**మహబూబాబాద్ /కేసముద్రం /అక్టోబర్ 4/అక్షరం న్యూస్**

:–కేసముద్రం మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో నీరుటీ జలంధర్ అధ్యక్షతన జరిగిన సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశానికి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆకుల రాజు పాల్గొని మాట్లాడుతూ నిరంతరం కార్మికులు, ప్రజల, రైతుల పక్షాన నిలబడి పోరాటలు నిర్వహిస్తున్న పార్టీ ఎర్రజెండా సిపిఎం అని అన్నారు. రాబోయే రోజులలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రశ్నించే గొంతుకైనా సిపిఎం పార్టీ కేసముద్రం మండలంలో ఐదు ఎంపీటీసీ,ఐదు సర్పంచ్ స్థానాలకు పోటీ చేస్తున్న సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని తద్వారా గ్రామ అభివృద్ధిలో తమ వంతు పాత్రను ఘనంగా నిర్వహించి ప్రజల సంక్షేమం కోసం పాలకులపై ఒత్తిడి తీసుకువచ్చే విధంగా పోరాడుతారని అందుకే ప్రజలు సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.అభ్యర్థుల గెలుపు కోసం పార్టీ కార్యకర్తలందరూ నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మార్తినేని పాపారావు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గొడిశాల వెంకన్న మండల కమిటీ సభ్యులు,చాగంటి కిషన్ మోడెం వెంకటేశ్వర్లు అల్పుగొండ సావిత్ర జల్లే జయరాజు తాడబోయిన శ్రీశైలం సోమారపు ఎల్లయ్య శాఖ కార్యదర్శిలు,ముద్ర కోల శ్రీను తులసి మొక్క శేఖర్ ముద్రకోల సారయ్య గుగులోత్ కేశ్య జ్యోతి నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టిపిసి మేడిపల్లి సెంటర్లో శ్రీదుర్గాదేవిని సందర్శించిన మిరాయి చిత్ర రచయిత మణిబాబు

**జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్ టి పి సి మేడిపల్లి రోడ్ లో త్రీశూల్ యూత్ వారు ఏర్పాటు చేసిన శ్రీ దుర్గా దేవిని శనివారం మిరాయి చిత్ర రచయిత మణి బాబు సందర్శించి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈసందర్భంగా విజయవంతంగా ప్రదర్శించబడుతున్న మిరాయి చిత్రం రచయిత కరణం మణిబాబు కి అర్చకులు శ్రీమాన్ వాణమామలై రామాచార్యులు, శ్రీమాన్ వంశీ కృష్ణమాచార్యులు, శ్రీమాన్ జయంద్ర సరస్వతి గార్లు ఆశీర్వాదాలు అందజేసి శ్రీ దుర్గా అమ్మవారి శేష వస్త్రాలతో సన్మానం చేసారు. శ్రీ దుర్గాదేవి ఆశిష్షులతో ఈ ప్రాంత ప్రజలకు సుఖసమృద్ధులు, ఆయురారోగ్యాలు కలగాలని ప్రార్థించారు. శరన్నవరాత్రి ఉత్సవాల చివరి రోజు దుర్గామాత పూజలలో కుటుంబ సమేతంగా పాల్గొన్న మణిబాబు, సృజన మాట్లాడారు ఇలాంటి కార్యక్రమాలు సమాజానికి ఐక్యతను, ధార్మిక విలువలను పెంపొందిస్తాయని అన్నారు.

ఈకార్యక్రమంలో త్రిషూల్ యూత్ ప్రతినిధులు, అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ రాష్ట్ర పి ఆర్ ఓ తిరుపతి, ఈదునూరి శంకర్, చెంద్రకళ , సుజాత బవాని భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# అంతర్గాం మండలం నుంచి సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరిక

**జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

అంతర్గాం మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు గీట్ల శంకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కుర్ర నూకరాజు లు శనివారం ఉదయం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.వీరికి రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కండువా కప్పి పార్టీలోకి సాదారంగా ఆహ్వానించారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చేరిన శంకర్ రెడ్డి, నూకరాజు గార్లకు శుభాకాంక్షలు తెలిపి క్షేత్ర స్థాయిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడమే కాక, రానున్న పరిషత్ మరియు గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకై కలిసికట్టుగా పనిచేయాలని సూచించారులి...వారితో పాటుగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మడ్డి వెంకటేష్ గౌడ్, కాంపెల్లి సంతోష్ లతో పాటు కార్పోరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్, నాయకులు దీటి బాలరాజు, మారెల్లి రాజిరెడ్డి మరియు తదితర నాయకులున్నారు.



# ఆదివాసీలకు నిత్యవసర వస్తువులు పంపిణీ ఏఎస్పి విక్రాంత్ కుమార్ సింగ్







**భద్రాద్రి కొత్తగూడెం/ చర్ల అక్టోబర్ 4/ అక్షరం న్యూస్/**

ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాలతో చర్ల మండలంలోని ఛత్తీస్ ఘడ్ రాష్ట్రానికి సరిహద్దున ఉన్న మారుమూల గిరిజన గ్రామాలైన బట్టి గూడెం బత్తినపల్లి రామచంద్రాపురం గ్రామాలను భద్రాచలం ఏఎస్పి విక్రాంత్ కుమార్ సింగ్ వాగులను దాటుకుంటూ వెళ్లి గిరిజన గ్రామాలను సందర్శించారు. వరద ప్రభావిత గ్రామాలలో నివసిస్తున్న 120 మంది ఆదివాసీ కుటుంబాలకు %చీవర్శ్రీవ% నెస్టేల్ కంపెనీ వారి సహకారంతో ఆదివాసీలకు నిత్యవసర వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ జిల్లాలోని ఏజెన్సీ ప్రాంత ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని అన్నారు. మావోయిస్ట్ ప్రభావిత ప్రాంతాలలో నివసించే ఆదివాసీలకు విద్యా వైద్యం రవాణా వంటి కనీస సౌకర్యాలను కల్పించడమే లక్ష్యంగా పోలీస్ శాఖ పని చేస్తుందని అన్నారు. అందులో భాగంగానే జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాలలో ఇప్పటివరకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం ఉందని తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాలలో నివసించే ఆదివాసీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వర్షాలు అనంతరం పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డెంగ్యూ మలేరియా వంటి విష జ్వరాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తన ఆదివాసీలకు సూచించారు. అభివృద్ధి నిరోధకులైన నిషేధిత మావోయిస్టులకు ఎవరు సహకరించవద్దని అన్నారు. మావోయిస్టులకు ప్రత్యక్షంగా కానీ పరోక్షంగానైన సహకరించినట్లయితే అట్టి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఆదివాసీలకు నిత్యవసర వస్తువులను అందించడానికి ముందుకు వచ్చిన నెస్టేల్ కంపెనీ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ వెంట మారుమూల గిరిజన గ్రామాలను సందర్శించిన వారిలో సీఆర్పీఎఫ్ 141 బెటాలియన్ కమాండెంట్ సెబాస్టియన్ సిఐ రాజు వర్మ మరియు తదితర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కళాశాల ఏర్పాటుకు ప్రాధాన్యత..

## స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాకూర్

**జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

లిరామగుండం నియోజకవర్గ అభివృద్ధే తన ప్రథమ లక్ష్యమని శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ మరోసారి నిరూపించారు. శనివారం ఆయన గోదావరి ఖనిలో నిర్మించనున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణానికి అనుకూలమైన స్థలాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నూతన విద్యా సదుపాయాల ఏర్పాటు ద్వారా యువత భవిష్యత్తు మెరుగవుతుందనే నమ్మకంతో ఈ ప్రాజెక్టును ఆరంభించామని తెలిపారు.విజ్ఞాన సముపార్జనకు, విద్యార్థుల అభివృద్ధికి అనుకూలమైన వాతావరణం సృష్టించేందుకు తాము ఎంతగానో కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణం గోదావరిఖని పరిధిలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే కేంద్రంగా మారనుంది. ఇప్పటికే నూతనంగా ప్రతిపాదించిన ఈ కళాశాల కోసం అవసరమైన భూమి ఎంపిక ప్రక్రియను మొదలుపెట్టామని,





తదనుగుణంగా అధికారులు, స్థానిక ప్రజా( పతినిధులతో కలిసి స్థలాన్ని పరిశీలించినట్లు చెప్పారు. శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మాట్లాడుతూలి, “విద్య ప్రతి ఇంటికి అందాలి. పట్టణం మరియు ప్రస్తుత పరిసర గ్రామాలలో విద్యార్థులు ప్రైవేట్ కళాశాలల్లో అధిక ఖర్చుతో చదువుతున్న వాస్తవాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వ కళాశాల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇస్తున్నాం” అని తెలిపారు. అలాగే, ఈ కళాశాల నిర్మాణానికి సంబంధించి త్వరితగతిన పరిపూర్ణ ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశించారు. భవిష్యత్‌లో ఈ కళాశాల ప్రాంతానికి ఒక విద్యా హబ్‌గా మారే విధంగా అత్యాధునిక సదుపాయాలతో నిర్మించాలన్నదే లక్ష్యమని పేర్కొన్నారు.సామాజిక న్యాయం కోసం విద్య సాధనమవాలి అని నినదిస్తూ, ప్రతి విద్యార్థి తాను కోరుకున్న విద్యను పొందే హక్కును కలిగి ఉండాలని, ఇందుకోసం ప్రభుత్వ నిబంధనలలో వీలైనన్ని మార్పులు తీసుకురావాలని కూడా శాసనసభ్యులు హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహంకాళి స్వామి బొంతల రాజేష్ తదితరులు ఉన్నారు.

# ఈనెల 7న గోదావరిఖనిలో ఉచిత కంటి ఆపరేషన్ శిబిరం

**జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని వాసవి ఆధ్వర్యంలో రేకుర్తి కంటి ఆసుపత్రి సహకారంతో ఈనెల 7న ఉచిత కంటి ఆపరేషన్ శిబిరం నిర్వహించబడనున్నట్లు క్లబ్ అధ్యక్షుడు సుధాకర్ కార్యదర్శి నట రాజశేఖర్ కోశాధికారి కటుకూరి ప్రవీణ్ హోప్ విజన్ కోఆర్డినేటర్ కోదాటి ప్రవీణ్ ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు.

ఈ శిబిరం మంగళవారం, అక్టోబర్ 7, 2025న ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఆర్యవైశ్య భవన్ అడ్డగుంటపల్లి లో జరుగుతుంది. కంటి చూపు సమస్యలతో బాధపడుతున్న వారికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఆపరేషన్ సదుపాయం కల్పించబడుతుందని తెలిపారు. “సమాజ సేవలో భాగంగా లయన్స్ క్లబ్ ఎల్లప్పుడూ ప్రజల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తుంది. ఈ శిబిరం ద్వారా పేద మరియు అవసరమైన కుటుంబాలకు వైద్య సహాయం అందించడం మా లక్ష్యం” అని తెలిపారు.శిబిరానికి వచ్చే వారు తమ ఆధార్ కార్డు మరియు పాత వైద్య రికార్డులు వెంట తెచ్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం క్లబ్ కార్యదర్శి సురేష్ శెట్టి, ట్రెజరర్ కుమార్ భాస్కర్, వైస్ ప్రెసిడెంట్ అశ్విన్ కుమార్ సమన్వయంతో నిర్వహించబడనుంది.లయన్స్ క్లబ్ “లవ్ టు సర్వ్ అనే నినాదంతో ప్రజల సేవలో ఎల్లప్పుడూ ముందుంటుందని వారు పేర్కొన్నారు.

# స్థానిక ఎన్నికలలో పోటీ చేయడానికి బీజేపీ సిద్ధం

## స్థానిక ఎన్నికల్లో మానుకోట జిల్లాలోని అన్ని స్థానాలలో బీజేపీ పోటీ చేస్తుంది బీజేపీ మానుకోట జిల్లా అధ్యక్షుడు వల్లభు వెంకటేశ్వర్లు

**మహబూబాబాద్ /కేసముద్రం /అక్టోబర్ 4/అక్షరం న్యూస్ :**
–ప్రజలు బీజేపీపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటడానికి పార్టీ శ్రేణులంతా తగిన కృషి చేయలి.ముఖ్య అతిథి కేసముద్రం మండల స్థానిక సంస్థల ఎన్నికల ప్రభారి మేరెడ్డి సురేందర్ స్థానిక ఎన్నికల్లో మానుకోట జిల్లా లోని అన్ని స్థానాలలో బీజేపీ పోటీ చేస్తుంది అని బీజేపీ మానుకోట జిల్లా అధ్యక్షుడు వల్లభు వెంకటేశ్వర్లు అన్నారు. కేసముద్రం మండల కేంద్రం లో స్థానిక లక్ష్మి పురుషోత్తమ రైస్ మిల్లు ప్రాంగణంలో మండల అధ్యక్షులు ఉప్పునూతల రమేష్ అధ్యక్షతన నిర్వహించిన స్థానిక ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు.ప్రత్యేక అతిధి గా విచ్చేసిన బీజేపీ మానుకోట జిల్లా అధ్యక్షుడు వల్లభు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎంపీటీసీ,జడ్పీటీసీ,సర్పంచి, వార్డు సభ్యుల స్థానాలకు ఐదు దశల్లో జరగనున్న ఈ ఎన్నికలు అక్టోబర్ 9 నుంచి నవంబర్ 11 వరకు కొనసాగనున్న నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలన్నారు.అభ్యర్థుల ఎంపిక మొదలైందన్నారు. గ్రామాలకు కేంద్ర నిధులు రావాలన్నా అభివృద్ధి జరగాలన్నా బీజేపీని గెలిపించాల్సిందేనన్న నినాదాన్ని ప్రజల్లోకి తిసుకువెళ్లానని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీని గెలిపిస్తేనే గ్రామాలకు కళ వస్తుందని కేంద్ర ప్రభుత్వం నుంచి అధిక నిధులు వచ్చి అభివృద్ధి పరుగులు పెడుతుందని అన్నారు. అధికార కాంగ్రెస్,ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ లకు ప్రత్యామ్నాయ మూడో శక్తిగా ఎదగాలని పార్టి శ్రేణులకు దిశ దశ నిర్దేశించారు.ముఖ్య అతిధిగా విచ్చేసిన కేసముద్రం మండల స్థానిక సంస్థల ఎన్నికల ప్రభారి మేరెడ్డి సురేందర్ మాట్లాడుతూ కేంద్ర నిధులతోనే రాష్ట్రంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసిన కాంగ్రెస్,బీఆర్ఎస్ పార్టీలకు ఓట్లు అడిగే హక్కు లేదని అన్నారు.వార్డు సభ్యుడి నుంచి మొదలుకొని జడ్పీటీసీ వరకు అన్ని స్థానాల్లో బీజేపీ పోటీ చేసి అత్యధిక స్థానాలను సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.కాంగ్రెస్,బీఆర్ఎస్‌కి ఓట్లు అడిగే అర్హత లేదన్నారు. స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసిన పార్టీ బీఆర్ఎస్ అన్నారు.కేంద్ర నిధులను దారి మళ్లించి గ్రామాల్లో అభివృద్ధి లేకుండా చేశారన్నారు. నాడు సర్పంచులు ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి కల్పించారన్నారు.తాజా మాజీ సర్పంచులు పడిన యాతన వర్ణణాతీతమన్నారు.పంచాయతీలకు కరెంట్ బిల్లులు కూడా కట్టలేని దుస్థితి తెచ్చారన్నారు.పీఎం కిసాన్ సమ్మాన్ నిధి కింద కేంద్రం క్రమం తప్పకుండా రైతుల ఖాతాల్లో నిధులు జమ చేస్తోందన్నారు.ఉచితంగా బియ్యం అందిస్తుందని,కేంద్ర నిధులతోనే పంచాయతీల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు.



ప్రజలు బీజేపీపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటడానికి పార్టీ శ్రేణులంతా తగిన కృషి చేయలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు పొదిల నరసింహ రెడ్డి,జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ తుంపిళ్ళ శ్రీనివాస్, మండల అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్,మండల ప్రధాన కార్యదర్శి బోనగిరి ఉపేందర్,మండల ఉపాధ్యక్షుడు చెలగోల వెంకటేష్ ఉపాధ్యక్షురాలు నగరబోయిన చంద్రకళ,జిల్లా నాయకులు రామడుగు వెంకటాచారి,జిల్లా కమిటి మేబెర్ జుజ్జురి వీరభద్ర చారి, మండల నాయకులు గాంతి వెంకట్ రెడ్డి,మల్యాల రాములు, మంగిశెట్టి నాగయ్య, కొనకనకటి రవీందర్ రెడ్డి,పూర్ణకంటి భాస్కర్,ఎలబోయిన కరుణాకర్,పరికిపండ్ల అశోక్,పోలేపల్లి సంపత్ రెడ్డి,పాల్తియ సీతారాం, పాల్తియ రాజేందర్,వాంకుడోత్ నరేష్ సింగంశెట్టి మధుకర్,బండి వెంకన్న, బండి శ్రీను,జాటోత్ సురేష్, జాటోతు రమేష్,భూక్య కోటి, భూక్య బాలాజీ,జాటోత్ నరేష్, భూక్య సుమన్,మంగ వెంకన్న,శ్రీనాథ్,సురేందర్, భూక్య విజయ్, కృష్ణమాచారి గుగులోత్ జీవన్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన డీజీపీకి శుభాకాంక్షలు తెలిపిన పెద్దపల్లి ఎమ్మెల్యే

**పెద్దపల్లి టౌన్ అక్టోబర్ 04 అక్షరం న్యూస్**
హైదరాబాద్ లోని డీజీపీ కార్యాలయంలో నూతనంగా డీజీపీ గా నియమితులైన శివదర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు

## ఘనంగా దుర్గాదేవి శోభాయాత్ర కనుల పండుగ కోలాటాల తో నిమజ్జనం

**ఓదెల/ పెద్దపల్లి అక్టోబర్ 04 (అక్షరం న్యూస్)**
ఓదెల మండలం లో పెద్దకొమిర గ్రామంలో భక్త ఆంజనేయస్వామి ఆలయంలో దుర్గామాత మండలి వద్ద పలువురు ప్రత్యేక పూజలు నిర్వహించి శోభయాత్ర ప్రారంభించారు శరన్నవరాత్రుల సందర్భంగా తొమ్మిది రోజుల పాటు పూజలందుకున్న దుర్గాదేవి, శారద మాతల విగ్రహాన్ని గురువారం ఘనంగా నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా. గ్రామంలో శోభయాత్ర నిర్వహించారు.భాజాభజంత్రీలు, నృత్యాలతో ఊరేగింపు శోభయాత్ర నిర్వహించారు. మహిళలు, యువతులు నృత్యాలు చేశారు. మహిళలు మంగళ హరతులతో అమ్మవారికి. ప్రత్యేక పూజలు నిర్వహించారు. దుర్గామాతావిగ్రహ నిమజ్జనోత్సవాలను భక్తు లు ఘనంగా పలు వీధుల గుండా శోభా యాత్ర నిర్వహించారు. భక్తులు దాండియా నృత్యా లతో అలరించారు. డీజే పాటలు తో పాటు వివిధ నృత్యాలతో శోభాయమానంగా ఊరేగిస్తూపలు వీధుల్లో తిరుగుతూ మహిళలు భారీ ఎత్తున మంగళ హారతులతో వచ్చి అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు అనంతరం ఊర చెరువులో .నిమజ్జనం చేశారు కార్యక్రమంలో . మూల ప్రేమ్ సాగర్ రెడ్డి .గోలి లింగా రెడ్డి కొత్తిరెడ్డి రాజిరెడ్డి నల్లగొని అనిల్ నాగుల అబిలాస్ పక్కల సందీప్ రెడ్డి పోలీజు సత్యనారాయణ నల్లగొని వీరయ్య పల్లెర్ల చందు గోలి నాగరాజు లింగాల కిషన్ రెడ్డి అమ్మవారి మాల ధారణ స్వాములు కోలాటం మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు





## దేవి శరన్నవరాత్రి ఉత్సవాల దీపోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా చిలువేరు సమ్మయ్య గౌడ్

**తాళ్ల పూసపల్లి యంగ్ స్టార్ యూత్ అమ్మవారి విగ్రహదాత సమ్మి గౌడ్ చిలువేరు.**

**మహబూబాబాద్ /కేసముద్రం /అక్టోబర్ 4/అక్షరం న్యూస్**
తాళ్లపూస పల్లి గ్రామం లో యంగ్ స్టార్ యూత్ కమిటీ ఆహ్వానం మేరకు కమిటీ ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు,సోదరీమణులు, కమిటీ సభ్యుల తో కలిసి జై భవాని మాత ప్రత్యేక పూజల్లో భాగంగా పూజారి రాగి నితిన్ ఆధ్వర్యంలో నిర్వహించిన దీపోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిధి గా పాల్గొన్నారు చిలువేరు సమ్మయ్య గౌడ్ అదేవిధంగా విగ్రహ దాతగా ముందుండి అమ్మవారి ప్రత్యేక పూజల్లో పాల్గొంటున్నారు.ఈ సందర్భంగా సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ ఆ జగన్మాత ప్రత్యేక పూజలలో పాల్గొనే చక్కటి అవకాశం నాకు కల్పించినందుకు ఆ జగన్మాతకు అదేవిధంగా కమిటీ సభ్యులందరికీ నా తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని,ఆ తల్లి తాళ్లపూస పల్లి గ్రామ ప్రజలను,యువతను ప్రతి ఒక్క కుటుంబాన్ని సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో పాడి పంటలతో సంపన్నులు అయ్యే విధంగా తల్లి ఆశీర్వాదం ఉండాలని కోరుకున్నారు అదేవిధంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ మా ఆహ్వానం మేరకు పిలిచిన వెంటనే మా పై ప్రేమతో మా గ్రామం పై ఉన్న మక్కువతో మా యంగ్ స్టార్ యూత్ తో పాటు మా గ్రామం లో యువత కు అండగా ఉంటూ మాతో పూజల్లో పాల్గొన్నందుకు సంతోషంగా ఉందని ఆ జగన్మాత ఆశీస్సులు సమ్మయ్య గౌడ్ కి వారి కుటుంబ సభ్యులకి ఎల్లవేళలా ఉండాలని వారి ఆశయాలు ఆ తల్లి నెరవేర్చాలా చూడాలని ప్రజలందరికీ అండగా ఉండడమే కాకుండా తనను ఉన్నత స్థాయికి చేరే విధంగా ఆ తల్లి ఆశీస్సులు ఉంటాయని అన్నారు.ఈ కార్యక్రమంలోలి కమిటీ సభ్యులు సురేందర్,వల్లాల రాజేందర్,క్రాంతి,వంశీ,సతీష్,వేణు,మునేష్,శ్రవణ్,సుభాష్, మనోజ్,రాహుల్,ఉదయ్,భరత్, సాయి, సందీప్,యశ్వంత్, విశాల్,రాజు యశోద సునీత,అరుణ,గౌతమి, యమున,రమా,నాగమణి,భారతమ్మ,స్వప్న,ఉపేంద్ర,విజయ, శ్రీజ,రవళి,మీనాక్షి వరుణ్,గౌరమ్మ,అంజమ్మ,స్వరూప, పద్మ,నిహారిక,వర్షిని, మనస్విని,సౌజన్య సురాంబ,పరమేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



## కల్వాల గ్రామంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల ప్రత్యేక పూజల్లో చిలువేరు సమ్మయ్య గౌడ్

**౹55 మంది గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు టీషర్ట్స్ అందజేసిన సమ్మి గౌడ్**

**మహబూబాబాద్ /కేసముద్రం /అక్టోబర్ 4/అక్షరం న్యూస్ :-**
కల్వాల గ్రామం లో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గత ఏడు సంవత్సరాల నుండి భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న అమ్మవారి ఉత్సవాల కమిటీ ఆహ్వానం మేరకు కమిటీ ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు,సోదరీమణులు, ఉత్సవ కమిటీ అధ్యక్షులు జిన్నా కిరణ్,ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్,కోశాధికారి మేకపోతుల మనీష్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి గండి బబ్బి,కమిటీ సభ్యుల తో కలిసి జై భవాని మాత ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు చిలువేరు సమ్మయ్య గౌడ్.అనంతరం కమిటీ సభ్యుల కోరిక మేరకు 55 టీ షర్టులను బహుగకరించి వచ్చే ఏడాది భవాని మాత ప్రతిమను ఇప్పిస్తానని వారికి మాటిచ్చారు.ఈ సందర్భంగా సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ ఆ జగన్మాత మాత ప్రత్యేక పూజలలో పాల్గొనే చక్కటి అవకాశం నాకు కల్పించినందుకు ఆ జగన్మాతకు అదేవిధంగా కమిటీ సభ్యులందరికీ నా తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని,ఆ తల్లి కల్వాల గ్రామ ప్రజలను,యువతను ప్రతి ఒక్క కుటుంబాన్ని సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో పాడి సంపదలతో సంపన్నులు అయ్యే విధంగా తల్లి ఆశీర్వాదం ఉండాలని కోరుకున్నారు. అదేవిధంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ మా ఆహ్వానం మేరకు పిలిచిన వెంటనే మా పై ప్రేమతో మా గ్రామం పై ఉన్న మక్కువతో పూజల్లో పాల్గొన్నందుకు సంతోషంగా ఉందని ఆ జగన్మాత ఆశీస్సులు సమ్మయ్య గౌడ్ కి వారి కుటుంబ సభ్యులకి ఎల్లవేళలా ఉండాలని వారి ఆశయాలు ఆ తల్లి నెరవేర్చాలా చూడాలని ప్రజలందరికీ అండగా ఉండడమే కాకుండా తనను ఉన్నత స్థాయికి చేరే విధంగా ఆ తల్లి ఆశీస్సులు ఉంటాయని అన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సామల రాజు,అడ్డూరి శ్రీకాంత్,అడ్డూరి నవీన్, కూన పవన్,దిలీప్ చారి,విక్రమ్,మురళి,అరవింద్,గణేష్, రాజశేఖర్,శ్రీకాంత్,శ్రీను, వేణు, శ్రీపాల్,నరేష్,అజయ్, సాత్విక్,వినయ్,ప్రవీణ్, మనోజ్,గగన్,మహేష్, మనీష్,సాయి,వినయ్, కౌశిక్,గణేష్,కార్తీక్,వెంకటరెడ్డి,వెంకటేష్,అఖిల్,శ్రీకాంత్,సందీప్, శ్రీధర్,రాజు,నరేష్,వర్షిత్,వెంకటేష్,ప్రణయ్, కోటిరెడ్డి,రాజేష్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## లక్కీ డ్రా లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేత






**మహబూబాబాద్ /కేసముద్రం /అక్టోబర్ 4/అక్షరం న్యూస్ :**
–కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో మహాలక్ష్మి షాపింగ్ మాల్ ఆధ్వర్యంలో మెట్టమొదటి సరి సద్దుల బతుకమ్మ,దసరా పండుగ సందర్భంగా ప్రతి 1000 రూ, కొనుగోలు పై లక్కీ డ్రా కూపన్ ఇవ్వడం జరిగింది.అందులో భాగంగా చెప్పిన విధంగా లక్కీ డ్రా తీయడం జరిగింది.౹ మొదటి బహుమతి–(బట్టర్ ఫ్లై మిక్సీ),బేతు వెంకన్న గ్రామం కోరుకొండపల్లి,ద్వితీయ బహుమతి: (పట్టుచీర) జ్యోతి (బాలాజి కిరణం) కేసముద్రం,తృతీయ బహుమతి,(గంగ ప్రేషర్ కుక్కర్),వాసం వర్ష (తిమ్మాపూర్),గెలుపొందినారువారికి మహాలక్ష్మి షాపింగ్ మాల్ ఆది –అనూష చందు దంపతుల సమక్షంలో నీలం దుర్గేష్ మాజి మార్కెట్ చైర్మన్,రావుల శ్రీనాథ్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ,చేతుల మీదుగా బహుమతులు అందచేశారు.కార్యక్రమం లో కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి,సింగిల్ విండో డైరెక్టర్ ధనసరి,వీరన్న నాయక్ బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు తరాల సంపత్ తెలంగాణ ఉద్యమ సాంస్కృతిక కళాకారుడు, కమటం శ్రీనివాస్ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,కేసముద్రం, బండారు బ్రహ్మం గొర్రె రంజిత్,దయాకర్ తదితరులు

## మహాశాస్త్ర సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో గురుస్వాములకు అన్నపూర్ణ పురస్కారం కార్యక్రమం



**మహబూబాబాద్ /కేసముద్రం అక్టోబర్ 4/అక్షరం న్యూస్ :**
–కేసముద్రం అన్నదాన సేవా సొసైటీ ఆధ్వర్యంలో గత 15 సంవత్సరాలుగా కేసముద్రం మండలంలోని వివిధ గ్రామాల మాల ధారణ స్వాములకు మండల కాలం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిరాటంకంగా నిర్వహిస్తున్నందుకు గాను మహాశాస్త్ర సేవా ట్రస్ట్ హైదరాబాద్ డాక్టర్ సుధ గాని రాజు గౌడ్ గురుస్వామి ఆధ్వర్యంలో కేరళ మాలికాపురత్తమ్మ మెయిల్ శాంతి మురళీ నంబూద్రి, మలయాళ తాంత్రిక పీఠాధిపతులు శివ నర్సింహన్ తాంత్రి చేతుల మీదుగా అన్నపూర్ణ పురస్కారం –2025 పురస్కారాన్ని అందించడం జరిగింది.ఈ కార్యక్రమం త్యాగరాయ గాన సభ చిక్కడపల్లి హైదరాబాదులో జరిగింది.ఇదే కార్యక్రమంలో సీనియర్ గురుస్వాములు కొత్తపెల్లి శేఖర్ జనగాం వెంకట్ గౌడ్,రుద్ర శ్రీకాంత్, లకు గురు పురస్కారాన్ని కూడా అందివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో అన్నదాన సేవా సొసైటీ అధ్యక్షులు ఓలం చంద్రశేఖర్,ప్రధాన కార్యదర్శి పోలేపల్లి యాకూబ్ రెడ్డి, కోశాధికారి నాగేశ్వర చారి, ఆలయ ధర్మకర్త చింతా నాగేశ్వరరావు,గురు స్వామి వాంకుడోతు బిచ్చ నాయక్, చింత సాయి పాల్గొన్నారు.




ఈ కాల్పుల్లో ఒకరు చనిపోగా.. దాదాపు 100 మంది వరకూ గాయపడినట్లు తెలుస్తోంది. గాయపడ్డవారిలో ముగ్గురు జర్నలిస్టులు కూడా ఉన్నట్లు సమాచారం. యువత నిరసనల నేపథ్యంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నేపాల్‌లో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు చోటుచేసుకున్నాయి. యువత ప్రభుత్వంపైకి తిరుగుబాటు చేసింది. సోమవారం ఉదయం కొన్ని వందల మంది యువతీ, యువకులు ఖాట్మాండు వీధుల్లోకి వచ్చి నిరసనలు మొదలుపెట్టారు. అనంతరం పార్లమెంట్ భవనాన్ని చుట్టుముట్టారు. పార్లమెంట్ మెయిన్ గేట్ బద్దలు కొట్టి లోపలికి ప్రవేశించారు. ప్రవేశ ద్వారానికి నిప్పుపెట్టారు. దీంతో పోలీసులు గాల్లోకి కాల్పులు జరిపారు. అయినా యువత వెనక్కి తగ్గలేదు. ఈ నేపథ్యంలోనే పోలీసులు రబ్బరు బుల్లెట్లతో వారిపై కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో ఒకరు చనిపోగా.. దాదాపు 100 మంది వరకూ గాయపడినట్లు తెలుస్తోంది. గాయపడ్డవారిలో ముగ్గురు జర్నలిస్టులు కూడా ఉన్నట్లు సమాచారం. యువత నిరసనల నేపథ్యంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పరిస్థితులు మరింత దిగజారకుండా ఉండేలా పలు ప్రాంతాల్లో కర్ఫ్యూ విధించింది. బనేశ్వోర్, లాయిన్ చౌర్‌లతోపాటు పలు సున్నిత ప్రదేశాల్లో కర్ఫ్యూ విధించింది. కాగా, యువత నిరసనలు మొదట శాంతియుతంగానే మొదలయ్యాయి. కొన్ని గంటల తర్వాత హింసాత్మకంగా మారాయి. అసలేం జరిగిందంటే..నేపాల్ ప్రభుత్వం కొత్త సోషల్ మీడియా నిబంధనలను అమల్లోకి తెచ్చింది.

ఆ కొత్త నిబంధనల్ని అన్ని సోషల్ మీడియా యాప్స్ ఫాలో కావాలని స్పష్టం చేసింది. ఫాలో కావటంతోపాటు అధికారికంగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపింది. ఇందుకోసం కొంత సమయం ఇచ్చింది. అయితే, 26 ప్రముఖ సోషల్ మీడియా యాప్స్ నేపాల్ ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త నిబంధనల్ని ఫాలో అవ్వలేదు. రిజిస్ట్రేషన్ చేసుకోలేదు. దీంతో యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్, ఎక్స్, లింక్డ్ఇన్, ఫేస్‌బుక్, సిగ్నల్‌తోపాటు మరికొన్నిటిని నేపాల్ ప్రభుత్వం బ్యాన్ చేసింది. ఇది అక్కడి జెనరేషన్ జెడ్‌కు నచ్చలేదు. యాప్స్‌ను బ్యాన్ చేయటంతోపాటు దేశంలో అవినీతి పెరిగిపోయిందంటూ వందల మంది యువతీ, యువకులు నిరసనలకు దిగారు.

## ట్రంప్‌పై నిరసన గళం



అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌పై స్వదేశంలో నిరసన గళం వెల్లువెత్తింది. దేశ రాజధాని నగర వీధుల్లో ఫెడరల్ దళాలను మోహరించడాన్ని వ్యతిరేకిస్తూ శనివారం వాషింగ్టన్ డీసీలో.. అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌పై స్వదేశంలో నిరసన గళం వెల్లువెత్తింది. దేశ రాజధాని నగర వీధుల్లో ఫెడరల్ దళాలను మోహరించడాన్ని వ్యతిరేకిస్తూ శనివారం వాషింగ్టన్ డీసీలో అనేక వేల మంది రోడ్డెక్కారు. తక్షణమే నేషనల్ గార్డుల మోహరింపును ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. నగరంలో నేరాలు పెచ్చుమీరుతున్నాయంటూ గత నెలలో ట్రంప్ వాషింగ్టన్ డీసీలో ఫెడరల్ దళాలను మోహరించారు. మెట్రోపాలిటన్ పోలీసు విభాగాన్ని కూడా నేరుగా ఫెడరల్ నియంత్రణలోకి తీసుకొచ్చారు. దీన్ని ఫెడరల్ ప్రభుత్వ అతిక్రమణ చర్యగా ప్రజాస్వామ్యవాదులు ఖండిస్తున్నారు. 'ట్రంప్ తక్షణమే వెళ్లిపోవాలి', 'డీసీకి స్వేచ్ఛ కల్పించాలి', 'నిరంకుశత్వాన్ని ప్రతిఘటించండి' తదితర పోస్టర్లను నిరసనకారులు ప్రదర్శించారు.




రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత్, చైనాలకు అండగా నిలిచారు. ఇరు దేశాలపై అమెరికా అవలంబిస్తున్న ట్రేడ్ టారిఫ్స్‌ను పుతిన్ తీవ్రంగా ఖండించారు. కాలం చెల్లిన వలసవాద మనస్తత్వాన్ని ప్రతిబింబిస్తున్నాయని.. భారత్, చైనాలకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అండగా నిలిచారు. ఇరు దేశాలపై అమెరికా అవలంబీస్తున్న ట్రేడ్ టారిఫ్స్ ను పుతిన్ తీవ్రంగా ఖండించారు. ఇటువంటి చర్యలు కాలం చెల్లిన వలసవాద మనస్తత్వాన్ని ప్రతిబింబిస్తాయని ఆయన అన్నారు. చైనాలో తన నాలుగు రోజుల పర్యటన తర్వాత పుతిన్ మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. దాదాపు 1.5 బిలియన్ల జనాభా కలిగిన భారతదేశం, శక్తివంతమైన ఆర్థిక వ్యవస్థ కలిగిన చైనా వంటి దేశాలపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వ్యవహరిస్తున్న తీరు సరికాదని పుతిన్ అభిప్రాయపడ్డారు. ఇలాంటి చర్యలు.. దీర్ఘకాలంగా ఉన్న ఆయా దేశాల సార్వభౌమాధికారంపై దాడులుగా భావించే అవకాశం కల్పిస్తున్నాయని తెలిపారు. వలస రాజ్యాల యుగం ముగిసిందన్న పుతిన్.. భాగస్వాములతో జాగ్రత్తగా మాట్లాడాలని ట్రంప్‌కు హితవు పలికారు. ప్రస్తుతం ఉద్రిక్త పరిస్థితులు ఉన్నప్పటికీ, చివరికి అన్ని విషయాలూ కొలిక్కివస్తాయని పుతిన్ అన్నారు. మళ్లీ ఆయా దేశాల మధ్య సాధారణ పరిస్థితులు చూస్తామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఉక్రెయిన్ యుద్ధాన్ని కేవలం ఓ సాకుగా చూపి టారీఫ్ లతో ట్రంప్ రెచ్చిపోతున్నారని అన్నారు. దీనికి ఉదాహరణగా ఉక్రెయిన్ యుద్ధానికి ప్రత్యక్ష సంబంధం లేని బ్రెజిల్ దేశంపై అమెరికా అదనపు సుంకాలను విధించడాన్నీ పుతిని ఎత్తి చూపారు.

## లండన్‌లో గుండెపోటుతో జగిత్యాల విద్యార్థి మృతి

**హైదరాబాద్ అక్షరం న్యూస్:**

ఉన్నతమైన చదువులు చదివి బంగారు భవితకు బాటలు వేసుకుంటున్న ఆ యువకుడు తన ఆశలు నెర వేరకుండానే మరణించాడు. ఈ సంఘటన లండన్ లో చోటు చేసుకుంది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం దమ్మన్నపేటకు చెందిన ఏనుగు మహేందర్ రెడ్డి (26) రెండు సంవత్సరాల క్రితం లండన్ లో పీజీ చేసేందుకు వెళ్లరు. పీజీ పూర్తి చేసుకున్నారు. దీంతో అక్కడే ఉద్యోగం కూడా చేస్తున్నాడు. అయితే ఇటీవలే మహేందర్ కు వర్క్ వీసా కూడా వచ్చింది.

వీడియో కంటెంట్.. అయితే ఇంతలోనే అతనికి హఠాత్తుగా గుండెపోటు వచ్చి మరణించారు. దీంతో మహేందర్ రెడ్డి కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. ఉన్నతమైన చదువులు చదివి, తమను ఉద్ధరిస్తాడని అనుకుంటే, తమ కళ్లముందే తమ కుమారుడు మరణవార్తను వినాల్సి వస్తుందని మహేందర్ తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

తండ్రి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు.. మహేందర్ రెడ్డి తండ్రి కాంగ్రెస్ పార్టీ మేడిపల్లి మండల అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ విషాదకర ఘటనతో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, పలువురు ప్రజాప్రతినిధులు సంతాపం వ్యక్తం చేశారు. మృతదేహాన్ని స్వదేశానికి తీసుకురావడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

## పొన్నం ప్రభాకర్‌పై అంజన్ కుమార్ ఆగ్రహం

**హైదరాబాద్ అక్షరం న్యూస్:**



తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్‌పై సొంత పార్టీ సీనియర్ నేత, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ తీవ్ర విమర్శలు చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్‌లో టిక్కెట్ కేటాయింపు పై అంతర్గత విభేదాలు స్పష్టమవుతున్నాయి. జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి టిక్కెట్ కోసం అంజన్ కుమార్ యాదవ్ చురుకైన ప్రయత్నాలు చేస్తున్నారు. ఇదే సమయంలో, ఆ నియోజకవర్గానికి ఇన్‌ఛార్జ్‌గా ఉన్న మంత్రి పొన్నం ప్రభాకర్ ఇటీవల "జూబ్లీహిల్స్ టిక్కెట్ స్థానికులకు మాత్రమే, బయట నుంచి ఎవరికి అవకాశమే లేదు" అని చేసిన వ్యాఖ్యలు పెద్ద చర్చకు దారితీశాయి. ఈ వ్యాఖ్యలపై స్పందించిన అంజన్ కుమార్ యాదవ్, "పార్టీలో నేను పొన్నం ప్రభాకర్ కంటే చాలా సీనియర్ నాయకుడిని. టిక్కెట్ ఎవరికి ఇవ్వాలి అనేది పార్టీ అధిష్ఠానం నిర్ణయిస్తుంది. ఒక మంత్రి వ్యక్తిగత అభిప్రాయాలను బహిరంగంగా చెబితే అది పార్టీ శైలికి విరుద్ధం" అని విమర్శించారు. అంజన్ కుమార్ యాదవ్, పార్టీ లోపలి వ్యవస్థలో సమానత్వం ఉండాలని డిమాండ్ చేశారు. "ఒకే కుటుంబంలో ఇద్దరు లేదా ముగ్గురు ప్రజాప్రతినిధులు ఉన్న ఉదాహరణలు కాంగ్రెస్‌లోనే చాలానే ఉన్నాయి. ఉత్తమ్ కుమార్ రెడ్డి దంపతులు, కోమటిరెడ్డి సోదరులు, మల్లు భట్టివిక్రమార్క-మల్లు రవి, వివేక్ కుటుంబం లాంటి వారు ఉన్నారు. నా కుమారుడు ఎంపీగా ఉన్నందుకు నాకు ఎమ్మెల్యే టిక్కెట్ ఇవ్వకూడదా?" అని ప్రశ్నించారు. అదేవిధంగా, ఆయన బీఆర్ఎస్(%దీ=హా%) కాలాన్ని ప్రస్తావిస్తూ, "కేసీఆర్ మహమూద్ అలీకి ఎమ్మెల్సీ ఇచ్చి ఉప ముఖ్యమంత్రి చేశారు. నాయిని నర్సింహారెడ్డికి కూడా ఎమ్మెల్సీ, హోంమంత్రి పదవి ఇచ్చారు. అప్పుడు ఎవరు బయటివారన్న కారణం చెప్పలేదు" అని గుర్తు చేశారు. ఈ వ్యాఖ్యలతో తెలంగాణ కాంగ్రెస్‌లో మళ్లీ అంతర్గత విభేదాలు బహిరంగంగా మారాయి. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల టిక్కెట్ ఎవరికి దక్కుతుందో అన్నది ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

# సాగునీటి సంఘాలకు మోక్షం

### - సంఘాలకే నేరుగా నిధులు విడుదల - జలాశయాలకు పూర్వవైభవం - ప్రభుత్వ నిర్ణయంతో రైతులకు మేలు



**హైదరాబాద్ అక్షరం న్యూస్:**

బెజ్జూరు, సాగునీటి వినియోగదారుల సంఘాలు త్వరలో ఏర్పాటు కానున్నాయి. చెరువులు, కుంటలు, ప్రాజెక్టుల నిర్వ హణ బాధ్యతను ప్రభుత్వం అప్పగించేందుకు సన్నాహాలు చేస్తోంది. స్థానిక సమరం పూర్తయ్యాక సాగునీటి సంఘాలపై దృష్టి సారించి అవసరమైన చర్యలు తీసుకొని కన్వీనర్లుగా నీటిపారుదల శాఖ అధికారులను నియమిస్తామని ఇటీవల నీటిపారు దల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. వాటి కింద లస్కర్లు పని చేస్తారని తెలిపారు. జిల్లా లో 100ఎకరాలకు పైగా ఉన్న చెరువులు 147, 100ఎకరాల లోపు 416చెరువులు ఉన్నా యి.- ఉమ్మడి రాష్ట్రంలో..నీటి వనరుల నిర్వహణలో వారిని భాగస్వాము లను చేయాలన్న ఉద్దేశంతో ఉమ్మడి రాష్ట్రంలో 1997లో తొలిసారి సాగునీటి వినియోగదారుల సంఘాలను ఏర్పాటు చేశారు. నీటిపారుదల శాఖ అధీనంలోని చెరువులు, ప్రాజెక్టులకు సంఘాలు ఏర్పాటు చేసి ఎన్నికలు నిర్వహించారు. నీటా వనరులను స్థానిక రైతులే నిర్వహించుకునే లక్ష్యం తో అప్పట్లో ప్రభుత్వం తీసుకొచ్చింది. జలాశయాల పరిధిలో సాగునీటి వినియోగదారుల సంఘాలు, డిస్ట్రిబ్యూటరీ కమిటీలు, ప్రాజెక్టు కమిటీలు ఏర్పాటు చేసింది. ఆయకట్టు రైతులు సంఘాలకు సభ్యులు అందులో నుంచి అధ్యక్షులను ఎన్నుకొని కన్వీనర్‌లుగా అధికారులు ఉండి సంఘాలు ఏర్పాటు చేశారు. సంఘాలకు నేరుగా నిధులు విడుదల చేయడంతో కాలువలకు అవసరమైన మరమ్మతు లు, నిర్వహణ పనులు చూసేవి. సంఘాలకు మూడేళ్ల కాలపరిమితి విధించారు. ఆలస్యంగా రెండోసారి 2004లో ఎన్నికలు నిర్వహించారు. ఆ తర్వాత 2010లో ఎన్నికలు జరగాల్సి ఉండగా, అప్పట్లో తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమం జరుగు తుండడంతో పాత సంఘాలనే కొనసాగించారు.

తెలంగాణ ఏర్పాటయ్యాక అప్పటి టీఆర్ఎస్ ప్రభుత్వం సాగునీటి సంఘాలను పట్టించుకోకపో వడం మూలంగా ఎన్నికలు జరగలేదు. తిరిగి కాంగ్రేస్ ప్రభుత్వం వీటి ఏర్పాటుపై మళ్లీ దృష్టి సారించేందుకు చర్యలు తీసుకుంటోంది.- కోల్పోయిన ఉనికి..ప్రభుత్వం పట్టించుకున్నంత కాలం చురుగ్గా పని చేసిన సాగునీటి సంఘాలు తర్వాత ఉనికి కోల్పోయాయి. పంట కాల్వల మరమ్మత్తులు, నీటిపారుదల రైతులకు సమస్యగా మారింది. ప్రభుత్వ నిధులతో నిర్వహించే పనుల్లో రైతుల భాగస్వామ్యం, పర్యవేక్షణ లేకపోవడంతో అధి కారులు తూతూ మంత్రంగా కానిచ్చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సంఘాల ఏర్పాటు ఉపయోగంగా ఉంటుందని రైతులు అభిప్రాయపడుతున్నారు. కాగా ఉమ్మడి రాష్ట్ర హయాంలో ఏర్పాటు చేసిన సాగునీటి సంఘాలు ఉన్నప్పుడు కాలువలు, చెరువు కట్టలు, తూముల సమస్యలు, మరమ్మ తులు సంఘం సభ్యులే చేసేవారు. భారీ వర్షాలు కురిసినప్పుడు జలవనరులకు నష్టం కలగకుండా సంఘాలు బాధ్యతగా పని చేశాయి. పంట కాలు వలకు క్రమపద్ధతిలో సాగు నీరందించేవారు. దీంతో చెరువులు, ప్రాజెక్టుల ఆయకట్టు రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేది.

# భారత్‌లో వేగంగా ఈవీ రంగం వృద్ధి.. మరో ఐదేళ్లల్లో డబుల్..!



ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఈవీ రంగం కొత్త పుంతలు తొక్కుతుంది. పెరుగుతున్న క్రూడ్ ఆయిల్ దెబ్బకు దేశాలన్నీ తమ ఎలక్ట్రిక్ వాహనాలకు సబ్సిడీలను ఇస్తూ వాటి వినియోగాన్ని పెంచేందుకు కృషి చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో భారతదేశంలో ఈవీ రంగం వృద్ధి వేగంగా సాగుతుందని పలు నివేదికలు వెల్లడిస్తున్నాయి. భారతదేశ ఆటోమొబైల్ రంగం 2030 నాటికి రెట్టింపు అవుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇటీవల గూగుల్, బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్ (బీసీజీ)కు సంబంధించిన థింక్ మొబిలిటీ నివేదికలో 2030 నాటికి మార్కెట్ విలువ 600 బిలియన్ డాలర్లకు పెరుగుతుందని అంచనా వేశారు. ముఖ్యంగా అదే స్థాయిలో ఈవీ మార్కెట్ కూడా పెరుగుతుందని చెబుతున్నారు. భారతదేశ ఆటోమొబైల్ రంగం 2030 నాటికి రెట్టింపు అవుతుంది. ఆటో రంగ మార్కెట్ క్యాప్ 2030 నాటికి 600 బిలియన్ల డాలర్లకు మించి ఉంటుంది. ఎలక్ట్రిక్, షేర్డ్, కనెక్టెడ్ మొబిలిటీ వంటి అభివృద్ధి చెందుతున్న ఆదాయ వనరుల కారణంగా 100 బిలియన్ల డాలర్ల వ్యాపారం పెరుగుతుందని కూడా పేర్కొంది. ఈ నివేదికపై బీసీ మేనేజింగ్ డైరెక్టర్ నటరాజన్ శంకర్ మాట్లాడుతూ భారతదేశం ఇప్పటికే ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆటోమొబైల్ పరిశ్రమగా ఉందన్నారు. రాబోయే కొన్నేళ్లలో భారత్‌లో మరిన్ని మార్పులు రానున్నాయి. ఈవీ డిజిటల్, ఏఐ రంగాల్లో ప్రపంచ ఆవిష్కరణ భారత్‌లో ఈవీ రంగ వృద్ధికి కారణమవుతాయని పేర్కొన్నారు. నివేదిక ప్రకారం దేశ ఆటో పరిశ్రమ వృద్ధికి ఈవీ చాలా దోహదపడింది. ఎలక్ట్రిక్ ఫోర్-వీలర్స్ (ఈ4డబ్ల్యూ), ఎలక్ట్రిక్ టూ-వీలర్స్ (ఈ2డబ్ల్యూ) మధ్య విభిన్నమైన ప్రాధాన్యతలతో ప్రతి ముగ్గురు కొనుగోలుదారులలో ఒకరు ఈవీ వాహనాలను కొనుగోలు చేయాలని ఆలోచిస్తున్నారు. ఈ4డబ్ల్యూ కొనుగోలుదారులు అధిక సాంకేతికతకు ప్రాధాన్యత ఇస్తారు. అదే సమయంలో ఈ2డబ్ల్యూ కస్టమర్‌లు సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని కొనుగోళ్లు చేస్తారని నిపుణులు చెబుతున్నారు. అలాగే బీసీజీ మేనేజింగ్ డైరెక్టర్ విక్రమ్ జానకిరామన్ ప్రజల అవసరాల గురించి కూడా మాట్లాడారు. ప్రస్తుతం మార్కెట్‌లో ఉన్న కంపెనీలు డిమాండ్‌కు అనుగుణంగా కార్లను తయారు చేయాల్సి ఉంటుందన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా డిజిటల్ టెక్నాలజీ, ఏఐ టెక్నాలజీని ఉపయోగించడం ద్వారా కంపెనీలు వాహనాలను యూజర్ ఫ్రెండ్లీగా మార్చాలని సూచిస్తున్నారు. గూగుల్ ఇండియా ఓమ్ని-ఛానల్ బిజినెస్ డైరెక్టర్ భాస్కర్ రమేష్ ఈ నివేదికపై తన అభిప్రాయాలను పంచుకున్నారు. భారతదేశ ఆటో మొబైల్ పరిశ్రమలో పెనుమార్పు వస్తోందని ఇది మొత్తం పర్యావరణ వ్యవస్థను పునర్నిర్వచించిందని అన్నారు. జెన్ జెడ్, మహిళల నేతృత్వంలో డిజిటల్ షాపింగ్ పెరుగుతుందని, దాంతో పాటు లాభాలను ఆర్జించడానికి కస్టమర్ ప్రాధాన్యతలను మార్చడానికి కొత్త మార్గాలు అందుబాటులోకి వస్తాయని అంచనా వేస్తున్నట్లు వివరిస్తున్నారు.

## లక్ష రూపాయల బడ్జెట్‌లో సూపర్ ఈవీ స్కూటర్.. ఇక ఆ రెండు కంపెనీలకు పెద్ద దెబ్బ



భారతదేశంలో ఆటో మొబైల్ రంగ ప్రియులు ఆటో ఎక్స్‌పో-2025పై ఎంతో ఆసక్తిగా ఉన్నారు. ముఖ్యంగా ఈ ఎక్స్‌పో అన్ని కంపెనీలు తమ వాహనాలను లాంచ్ చేస్తున్నాయి. ముఖ్యంగా ప్రస్తుతం ఈవీ రంగం దూసుకుపోతున్న నేపథ్యంలో రూ.లక్ష బడ్జెట్‌లో ఓ కంపెనీ స్కూటర్‌ను లాంచ్ చేసింది. ఈ కొత్త స్కూటర్ బజాజ్ మరియు ఓలా వంటి కంపెనీల ఎలక్ట్రిక్ స్కూటర్లతో పోటీపడనుంది. ఆటో ఎక్స్‌పో రిలీజ్ చేసిన స్కూటర్ గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. భారతదేశంలో ఫెర్రాటో డిఫై 22 పేరిట మరో కొత్త స్కూటర్‌ను ఆటో ఎక్స్‌పో 2025లో లాంచ్ చేశారు. ఈ ఎలక్ట్రిక్ స్కూటర్ ధర రూ. 99 వేల 999 (ఎక్స్-షోరూమ్)గా కంపెనీ నిర్ణయించింది. షాంపైన్ క్రీమ్, కోస్టల్ ఐవరీ, బ్లాక్, యూనిటీ వైట్, డోవ్ గ్రే, మ్యాట్ గ్రీన్, బ్లాక్ ఫైర్ వంటి ఏడు రంగుల్లో ఈ స్కూటర్ వినియోగదారులకు అందుబాటులో ఉంటుంది. ఇదే ధరల్లో ఈ స్కూటర్ ఓలా ఎస్1ఎక్స్, బజాజ్ చేతక్ వంటి స్కూటర్లతో నేరుగా పోటీపడుతుంది. ఓలా స్కూటర్ ధర రూ. 91,999 కాగా, బజాజ్ చేతక్ 2903 ఎలక్ట్రిక్ స్కూటర్ ధర రూ. 95, 998 (ఎక్స్-షోరూమ్)గా ఉన్నాయి. ఫెర్రాటో డిఫై 22 స్కూటర్‌కు సంబంధించిన టాప్ స్పీడ్ 70 కిలోమీటర్లు. ఈ స్కూటర్ ఒక్కసారి ఛార్జ్ చేస్తే 80 కిలో మీటర్ల వరకు రేంజ్ అందిస్తుంది. ఈ కంపెనీ ఈ స్కూటర్‌లో ఐపీ 67 రేటెడ్ లిథియం ఐరన్ ఫాస్ఫేట్ బ్యాటరీతో వస్తుంది. ఈ స్కూటర్‌తో ఐపీ 65 రేటింగ్‌తో క్లైమేట్ ప్రూఫ్ ఛార్జర్‌తో వస్తుంది. ఎకో, సిటీ, స్పోర్ట్స్ వంటి మూడు రైడింగ్ మోడ్‌లతో విడుదలైన ఈ స్కూటర్‌లో 12 అంగుళాల అల్లాయ్ వీల్స్ అందిస్తుంది. ఈ స్కూటర్‌లో మ్యూజిక్ ఫీచర్‌తో కూడిన 7 అంగుళాల టచ్‌స్క్రీన్ స్పీడోమీటర్ ఉంది. అంటే కారులో ప్రయాణిస్తున్నప్పుడు సంగీతాన్ని ఎలా ఆస్వాదిస్తారో అదే విధంగా ఈ స్కూటర్‌పై ప్రయాణిస్తున్నప్పుడు కూడా సంగీతాన్ని వినవచ్చు. భద్రతను దృష్టిలో ఉంచుకుని కంపెనీ స్కూటర్‌లో కాంబి డిస్క్ బ్రేక్ సిస్టమ్‌ను అందించింది. ముందు భాగంలో 220 ఎంఎం డిస్క్ బ్రేక్, వెనుక భాగంలో 180 ఎంఎం డిస్క్ బ్రేక్‌తో వస్తుంది. బూట్ స్పేస్ విషయానికి వస్తే ఈ స్కూటర్‌లో లగేజీని ఉంచడానికి 25 లీటర్ల బూట్ స్పేస్‌తో ఆకట్టుకుంటుంది.




## మ్యూచువల్ ఫండ్స్‌లో ఎన్ని రకాలున్నాయో తెలుసా.? ఇన్వెస్ట్ చేసే ముందు ఆ జాగ్రత్తలు మస్ట్




ఇటీవల ఎక్కడ చూసినా మ్యూచువల్ ఫండ్స్ గురించే చర్చ జరుగుతోంది. దీర్ఘకాలంలో అత్యధిక రాబడి అందించే వీటిలో పెట్టుబడులు పెట్టడానికి అందరూ ఆసక్తి చూపుతున్నారు. కొంచె రిస్కు ఉన్నప్పటికీ అధిక ఆదాయం వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ప్రస్తుతం వివిధ రకాల మ్యూచువల్ ఫండ్స్ అందుబాటులో ఉన్నాయి. స్టాక్ మార్కెట్ లో నేరుగా పెట్టబడి పెట్టడానికి అనుభవం లేనివారు వీటిలో డబ్బులను ఇన్వెస్ట్ చేయవచ్చు. లార్జ్, మిడ్, స్మాల్ క్యాప్ అనే మూడు రకాల మ్యూచువల్ ఫండ్స్ లో పెట్టుబడులు పెట్టవచ్చు. వీటి మధ్య తేడాలు, ఇతర అంశాలను తెలుసుకుందాం. సాధారణంగా ఒక కంపెనీ విలువను స్టాక్ మార్కెట్ నిర్ణయిస్తుంది. దాని ఆధారంగా స్టాక్ మార్కెట్ లో లిస్టు చేసిన కంపెనీలను లార్జ్, మిడ్, స్మాల్ క్యాప్ లుగా నిర్ణయిస్తారు. వీటిలో మీ పెట్టుబడికి వచ్చే రాబడి.. మార్కెట్ పరిస్థితులు, ఆర్థిక అంశాలు, ఫండ్ మేనేజర్ వ్యూహం తదితర వాటిపై ఆధార పడి ఉంటుంది. మార్కెట్ విలువ ఆధారంగా స్టాక్ మార్కెట్ లో లిస్ట్ చేసిన టాప్ 100 కంపెనీలను లార్జ్ క్యాప్ కంపెనీలుగా నిర్ణయిస్తారు. వీటిలోని స్టాక్ లను కొనుగోలు చేసే మ్యూచువల్ ఫండ్స్ ను లార్జ్ క్యాప్ ఫండ్స్ అని పిలుస్తారు. బ్ల్యూచిప్ స్టాక్స్ అని పిలిచే ఈ ఫండ్స్ మంచి ట్రాక్ రికార్డు కలిగి ఉంటాయి వీటి మార్కెట్ విలువ సుమారు రూ.20 వేల కోట్లకు పైగా ఉంటుంది.

మార్కెట్ విలువను పరిగణనలోకి తీసుకుని టాప్ 100 నుంచి 250 కంపెనీలను మిడ్ క్యాప్ కంపెనీలు అంటారు. వీటిలో పెట్టుబడి పెట్టే మ్యూచువల్ ఫండ్స్ ను మిడ్ క్యాప్ ఫండ్స్ అంటారు. ఈ కంపెనీల మార్కెట్ విలువ రూ.5 వేల కోట్ల నుంచి రూ.20 వేల కోట్ల వరకూ ఉంటుంది. మిడ్ క్యాప్ కంపెనీలకు మంచి ట్రాక్ ఉంటుంది. అయితే లార్జ్ క్యాప్ కన్నా వీటిలో పెట్టుబడులకు కొంచెం రిస్కు ఎక్కువే. మార్కెట్ విలువ ఆధారంగా 251వ నంబర్ నుంచి మిగిలిన కంపెనీలను స్మాల్ క్యాప్ కంపెనీలు అంటారు. వీటి స్టాక్ లను కొనుగోలు చ్టేసే మ్యూచువల్ ఫండ్స్ ను స్మాల్ క్యాప్ ఫండ్స్ అంటారు. వీటి మార్కెట్ విలువ రూ.5 వేల కోట్ల లోపు ఉంటుంది. ఈ కంపెనీలకు పెద్దగా ట్రాక్ రికార్డు ఉండదు. ఇప్పుడప్పుడే పేరు పొందుతున్న కంపెనీలు, స్టార్టప్ కంపెనీలు ఈ విభాగంలో ఉంటాయి. స్మాల్ క్యాప్ ఫండ్స్ బుల్ మార్కెట్ లో మెరుగైన పనితీరును కనబర్చుతాయి. దీర్ఘకాలంలో అధిక రాబడి అందించే అవకాశం ఉంది. కానీ రిస్కు మాత్రం చాలా ఎక్కువగా ఉంటుంది. మిడ్ క్యాప్ ఫండ్స్ గ్రోత్, రిస్క్ ల మధ్య బాలెన్సుగా ఉంటాయి. మితమైన నుంచి అధిక రాబడిని స్థిరంగా అందిస్తాయి. లార్జ్ క్యాప్ ఫండ్స్ తక్కువ రిస్కులో స్థిరమైన రాబడిని తీసుకువస్తాయి.




## రోజుకో గుడ్డు తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు మీకు తెలుసా..?




రోజుకు ఒక గుడ్డు తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు. గుడ్డులో ప్రోటీన్, విటమిన్ , ల్యూటీన్, జియాక్సాంథిన్ వంటి పోషకాలు ఉండి శరీరానికి కావలసిన శక్తిని అందిస్తాయి. ఇది కండరాలకు బలాన్నిస్తుంది, చర్మం మెరిసేలా చేస్తుంది, జుట్టు ఎదుగుదలలో సహాయపడుతుంది. గుడ్డు తినడం ఆహార నియంత్రణను మెరుగుపరుస్తుంది. గుడ్డులోని కోలిన్ మెదడు అభివృద్ధికి, గుండె ఆరోగ్యానికి, గర్భిణీ స్త్రీలకు అనుకూలంగా పనిచేస్తుంది. కంటి ఆరోగ్యానికి కూడా ఇది చాలా ఉపయోగకరం. అయితే, మితంగా గుడ్లు తినడం అవసరం. రోజు ఒక ఆపిల్ తింటే డాక్టర్ వద్దకు వెళ్ళాల్సిన అవసరం లేదని అంటారు. ఇదే మాట గుడ్డుకు కూడా వర్తిస్తుంది. గుడ్డు ఆరోగ్యకరమైన శరీరాన్ని, మెరుస్తున్న జుట్టును ఇవ్వడమే కాకుండా మనసును సంతోషంగా ఉంచుతుంది. ఒక వ్యక్తి రోజూ గుడ్డు ఎందుకు తినాలో, అది మన ఆరోగ్యానికి ఎలా ఉపయోగపడుతుందో తెలుసుకుందాం.గుడ్డు అనేక అవసరమైన పోషకాలు, విటమిన్లు, ఖనిజాల కలయికతో మనకు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. గుడ్డులో విటమిన్ బయోటిన్, ఫోలేట్ వంటి ముఖ్యమైన విటమిన్లు ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని మెరుగుపరచడంతో పాటు ఎముకలకు బలాన్ని అందిస్తాయి. అంతేకాకుండా ఆరోగ్యకరమైన జీవనశైలికి దోహదపడుతాయి. అధిక నాణ్యత కలిగిన ప్రోటీన్ గుడ్డులో ఉన్న ప్రోటీన్ మానవ శరీరంలోని కండరాలను బలపరుస్తుంది. గుడ్డులో అవసరమైన అమైనో ఆమ్లాలు ఉంటాయి. వీటి ప్రోటీన్ ద్రవ్యం చాలా సమర్థంగా జీర్ణమవుతుంది. అందుకే గుడ్డును ప్రోటీన్ సమృద్ధిగా ఉన్న ఆహారంగా గుర్తించారు. తృప్తికరమైన ఆహారంగుడ్డు తినడం ద్వారా శరీర బరువును నియంత్రించుకోవచ్చు. అధిక ఆహారాన్ని తినకుండా నిరోధించడం వంటి ప్రయోజనాలను గుడ్డులు అందిస్తాయి. మధ్యాహ్నం లేదా రాత్రి ఒక గుడ్డు తినడం ఆరోగ్యానికి మంచిదని వైద్యులు సూచిస్తున్నారు.చర్మం కోసం గుడ్డు తినడం మంచి అలవాటు. గుడ్డులో ఉండే లూటీన్, ప్రోటీన్ వంటి పోషకాలు జుట్టు పెరుగుదలకు సహాయం చేస్తాయి. అంతేకాకుండా, చర్మానికి తేమను అందించడంతో పాటు వయస్సు రాకుండా రక్షణగా ఉంటాయి. గుడ్డులో ఉండే ఫోలేట్, ప్రోటీన్, బయోటిన్, విటమిన్ జుట్టు ఆరోగ్యానికి దోహదపడుతాయి.గుడ్డులో కోలిన్, ఒమేగా-3 అధికంగా ఉంటాయి. ఇవి మెదడు, గుండె, కంటికి ఆరోగ్యాన్ని అందిస్తాయి. గర్భిణీ స్త్రీలకు గుడ్డు తినడం శిశువు మెదడు అభివృద్ధికి చాలా మంచిది. కోలిన్ రక్తపోటును నియంత్రించడంలో, లివర్ పనితీరును మెరుగుపరచడంలో సహాయపడుతుంది. గుడ్డులో లూటీన్, జియాక్సాంథిన్ వంటి పోషకాలు కంటి ఆరోగ్యానికి అవసరమైనవి. ఇవి వయస్సుతో కలిగే మాక్యులర్ డిజెనరేషన్ నుంచి కళ్ళను రక్షిస్తాయి. విటమిన్ , సెలీనియం, ఒమేగా-3 వంటి పోషకాలు కంటి సంబంధిత సమస్యలకు పరిష్కారంగా పనిచేస్తాయి.

## పేషంట్లకి గుడ్ న్యూస్..! ఈ స్పూన్‌తో తింటే చాలు ఇట్టే బీపీ మాయం..!



కిరిన్ అనే జపాన్ కంపెనీ ఈ టెస్ట్ బర్డ్స్ స్పూన్ని తయారుచేసింది. వీక్ ఎలక్ట్రిక్ వేవ్స్ ద్వారా ఈ స్పూన్ మన నాలుకకు మనం తినే ఆహారంలో ఉప్పు ఉన్నట్లుగా ఒక భావనను కల్పిస్తుంది. అసలు ఉప్పు వేయని వంటకాలు తిన్న, చివరికి చక్కెరను తిన్న మనం ఉప్పుతో కూడిన రుచికరమైన వంటకాన్ని తిన్న సంతృప్తి కలిగిస్తుంది .ప్రపంచవ్యాప్తంగా ఉప్పు పెద్ద సమస్యగా మారింది. సాల్ట్ లేకుండా వంటలు తినలేం. అలా అని సాల్ట్ ఎక్కువగా తింటే వచ్చే జబ్బుల సంఖ్య చాలా ఎక్కువే..! ఉప్పులో ఎక్కువగా ఉండే సోడియం మన శరీరంపై చూపించే ప్రభావం ప్రాణాల మీదకు తీసుకొస్తుందంటున్నారు వైద్య నిపుణులు. దానికి తోడు కొత్తగా మార్కెట్లోకి రకరకాల పేర్లతో కంపెనీలు సాల్ట్ ప్యాకెట్లను తీసుకొస్తున్నాయి. ఇలాంటి వాటితో ప్రాణాలకే ముప్పు వాటిల్లింతుందంటున్నారు డాక్టర్లు.రోజు ఐదు గ్రాముల వరకు ఉప్పు తినడం మేలు.. కానీ భారతదేశంలో ఇక్కడి స్టైల్ వంటకాల్లో కనీసం ఒక్కో మనిషి ఎనిమిది నుంచి 10 గ్రాముల ఉప్పును తీసుకుంటున్నారు. ప్రపంచవ్యాప్తంగా చాలా దేశాల్లో ఇలాంటి పరిస్థితి ఉంది. దీనివల్లే ముందుగా బ్లడ్ ప్రెషర్ పెరుగుతుంది. కడుపులో క్యాన్సర్లు, గుండె జబ్బులు, ఒబెసిటీ, మహిళలకు అయితే అధిక ఉప్పు తీసుకోవడం వల్ల ఇంకా చాలా ప్రమాదాలు ఉన్నాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.బీపీ రాగానే డాక్టర్ మొదటి చెప్పే మాట ఉప్పు తగ్గించమని..! కానీ ఉప్పు లేకుండా తినడం చాలామంది అలవాటు చేసుకోలేకపోతున్నారు. ఆ తర్వాత కొద్ది కాలానికి ఉప్పు లేకుండా తినడం అనే విషయాన్ని మర్చిపోతారు. అవసరమైతే ఇంకొన్ని మందు గోలీలు వేసుకుంటాం.. కానీ ఉప్పు లేకుండా తినలేము అనే స్థాయికి వచ్చేస్తున్నారు. దేశంలో రోజురోజుకు పెరుగుతున్న బీపీ పేషెంట్ల సంఖ్యకు అసలు కారణం సాల్ట్. అయితే ఈ సాల్ట్ కు విరుగుడు కనిపెట్టింది ఒక జపాన్ కంపెనీ. లాస్ వేగాస్‌లో జరుగుతున్న కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ షోలో ఈ కొత్త రకం స్పూన్ విడుదల చేశారు. ప్రతి ఏడాది కన్స్యూమర్ టెక్నాలజీ అసోసియేషన్ ప్రపంచవ్యాప్తంగా కొత్త కొత్త ఆవిష్కరణలకు ఒక వేదికను ఏర్పాటు చేస్తుంది. అది సి ఈ ఎస్.కిరిన్ అనే జపాన్ కంపెనీ ఈ టెస్ట్ బర్డ్స్ స్పూన్ని తయారుచేసింది. వీక్ ఎలక్ట్రిక్ వేవ్స్ ద్వారా ఈ స్పూన్ మన నాలుకకు మనం తినే ఆహారంలో ఉప్పు ఉన్నట్లుగా ఒక భావనను కల్పిస్తుంది. అసలు ఉప్పు వేయని వంటకాలు తిన్న, చివరికి చక్కెరను తిన్న మనం ఉప్పుతో కూడిన రుచికరమైన వంటకాన్ని తిన్న సంతృప్తి కలిగిస్తుంది. టెక్నికల్ గా నాలుకపై చిన్న చిన్న అతి సున్నితమైన నరాలు ఉంటాయి. వాటిని సూక్ష్మస్థాయిలో ఎలక్ట్రిక్ తరంగాలకు గురి చేయడం ద్వారా ఉప్పు రుచి నాలుకకు తగులుతుంది. ఇలా ఆహారంలో ఉప్పు లేకున్నా, ఉప్పు రుచితో తిన్నామన్న అనుభూతిని కలిగిస్తుంది. సైన్స్ ను ఉపయోగించి ఈ టెస్ట్ బర్డ్ స్పూన్ ని తయారు చేసింది ఈ జపాన్ కంపెనీ. ఇది బ్యాటరీతో పనిచేస్తుంది. ఇందులో నాలుగు రకాల సెట్టింగ్లు ఉంటాయి. మన అభిరుచికి తగ్గట్లుగా ఎంత ఉప్పు తినాలనుకుంటే ఆ సెట్టింగ్ లో పెట్టుకోవచ్చు. ఎలాంటి ప్రమాదం లేదని జపాన్ డాక్టర్స్ అసోసియేషన్ కూడా దీన్ని సర్టిఫై చేశారు. అంతేకాదు ఇది ఉపయోగించడం వల్ల ఉప్పు లేకుండా వంటలు తిని ఆరోగ్యంగా కూడా తయారవ్వచ్చు. ఇండియా మార్కెట్లో ఇంకా రిలీజ్ అవ్వడానికి రెండు మూడు నెలల సమయం పట్టే అవకాశం ఉంది. ఇప్పటికీ జపాన్ అమెరికా మార్కెట్లో వచ్చేనెల రిలీజ్ చేయడానికి కంపెనీ సిద్ధమవుతుంది. అయితే ఈ టెస్ట్ బర్డ్స్ స్పూన్ ధర ఇండియన్ కరెన్సీలో 10,000 రూపాయలు. ధర కాస్త ఎక్కువైనా ఉపయోగాలు మాత్రం చాలా ఉన్నాయి.

## చలికాలంలో ఈ పండును అస్సలు మిస్ కావొద్దు.. ఎందుకంటే..?



చలికాలంలో ఆరెంజ్ పండ్లు తినడం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. వీటిలో ఉన్న విటమిన్ సి శరీర రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ఆరెంజ్ తినడం వల్ల జలుబు, దగ్గు సమస్యలు దూరమవడమే కాకుండా బరువు నియంత్రణలో సహాయపడుతుంది. కీళ్ల నొప్పులు, ఎముకల సమస్యల నుండి ఉపశమనం కలుగుతుంది. స్కిన్ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఇందులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ వైరల్ గుణాలు ఉన్నాయి. చలికాలంలో ఈ పండ్లను తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది. చలికాలం, వర్షాకాలంలో అంటువ్యాధులు, జలుబు, వైరల్ ఫీవర్ లు వంటి వ్యాధులు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. వీటిని నివారించాలంటే శరీరంలో రోగ నిరోధక శక్తి బలంగా ఉండటం చాలా అవసరం. చలికాలంలో ఈ ఆరెంజ్ పండ్లను తింటే జలుబు వస్తుందని చాలా మంది అనుకుంటారు. చలికాలంలో ఆరెంజ్ తినడం మంచిదా..? కాదా అనేది ఇప్పుడు తెలుసుకుందాం. చలికాలంలో ఆరెంజ్ పండ్లను తింటే ఆరోగ్యానికి మేలు చేయడమే కాకుండా శరీర రోగ నిరోధక శక్తి కూడా బలపడుతుంది. ఆరెంజ్ లో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. అయితే చలికాలంలో ఆరెంజ్ పండ్లను తింటే జలుబు, దగ్గు వస్తాయని చాలా మంది అనుకుంటారు. ఆరెంజ్ తినడం వల్ల శరీరాన్ని జలుబు నుండి కాపాడుతుంది, రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తుంది. ఆరెంజ్ పండ్లను తినడం వల్ల బరువు పెరగడం అదుపులో ఉంటుంది. ఎందుకంటే ఇందులో క్యాలరీలు తక్కువగానూ, ఫైబర్ అధికంగానూ ఉంటుంది. అందువలన మీకు రోజంతా కడుపు ఫుల్ అయిన అనుభూతిని కలిగిస్తుంది. చలికాలంలో ఆరెంజ్ పండ్లను తినడం వల్ల కీళ్ల నొప్పులు, ఎముకల సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది. ఇది కొలెస్ట్రాల్‌ను తగ్గించి, రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది.ఆరెంజ్ పండు తీసుకోవడం వల్ల జలుబు, దగ్గుకు మేలు జరుగుతుంది. ఎందుకంటే ఇందులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ వైరల్ గుణాలు పుష్కలంగా ఉంటాయి. అంతేకాకుండా, ఇది స్కిన్ గ్లోను పెంచుతుంది, స్కిన్ సంబంధిత సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. నారింజను ఎక్కువ మొత్తంలో తీసుకోవడం వల్ల కడుపు సమస్యలు పెరుగుతాయి. కాబట్టి, దీన్ని రెగ్యులర్ గా లిమిటెడ్ గా మాత్రమే తీసుకోవాలి. తక్కువ పరిమాణంలో తినడం వల్ల మలబద్ధకం, ఆమ్లత్వం వంటి కడుపు సంబంధిత సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదాం

- బలమైన అభ్యర్థులను ఎంపిక చేయండి
- 5న ఖమ్మంలో జరిగే ఆహ్వానసంఘం సమావేశాన్ని జయప్రదం చేయండి
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/4 అక్టోబర్/ అక్షరం న్యూస్:
త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటేందుకు సిపిఐ శ్రేణులు సిద్ధం కావాలని, గ్రామకమిటీలు, వార్డు కమిటీలను అప్రమత్తం చేసి పోటీ చేసిన ప్రతి స్థానంలో సిపిఐ అభ్యర్థుల గెలుపుకోసం ప్రతి కార్యకర్త తనవంతు కర్తవ్యాన్ని నిర్వర్తించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పిలుపునిచ్చారు. శనివారం సిపిఐ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్'లో జరిగిన లక్ష్మీదేవిపల్లి, సుజాతనగర్ మండలాల జిల్లా కార్యవర్గ సభ్యులు, జిల్లా సమితి సభ్యులు, మండలాల ముఖ్య నాయకుల సమావేశానికి అయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. కొత్తగూడెం నియోజకవర్గంతోపాటు, జిల్లాలో సిపిఐని ఆదరించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, ప్రజలు, కార్మికుల పక్షాన సిపిఐ, అనుబంధ ప్రజా, కార్మిక సంఘాలు నిర్వహిస్తున్న పోరాటాలే సిపిఐ అభ్యర్థుల గెలుపుకు బాటలు వేస్తాయని పేర్కొన్నారు. ఎన్నికల సమన్వయంతో వచ్చే పార్టీలు, రాజకీయ నాయకులను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, నిత్యం ప్రజల్లో మమేకమయ్యే పార్టీ సిపిఐ ఒక్కటేనని అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలో ఎమ్మెల్యే కూనంనేని చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, చట్టసభల్లో అన్నివర్గాల ప్రజల సమస్యలను ప్రస్తావిస్తూ వాటి పరిష్కారంకోసం కూనంనేని చేస్తున్న కృషిని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. సర్పంచి, ఎంపిటిసి, ఏడిపిటిసి అభ్యర్థుల ఎంపిక బాధ్యత మండల, గ్రామకమిటీలదేనని, ఈ ఎంపికలో ఎలాంటి వత్తిళ్లకు తావివ్వొద్దని సూచించారు. బలమైన అభ్యర్థులను, ప్రజల్లో ఉండే వారిని ఎంపిక చేసి పోటీలో నిలబెట్టి గెలిపించుకోవడం ద్వారా ప్రజలకు సరైన న్యాయం జరుగుతుందని గుర్తించాలన్నారు. డిసెంబర్ నెల 26న ఖమ్మం నగరంలో సిపిఐ శత వసంతాల ముగింపు బహిరంగ సభ, ఉత్సావాలు నిర్వహిస్తున్నామని, బహిరంగ సభ విజయవంతంకోసం ఆదివారం ఖమ్మంలో ఆహ్వానసంఘం సమావేశం నిర్వహిస్తున్నామన్నారు, ఈ సమావేశానికి జాతీయ, రాష్ట్ర నాయకులు హాజరవుతున్నారని, ఆహ్వానసంఘం సమావేశాన్ని పార్టీ శ్రేణులు జయప్రదం చేయాలనీ సూచించారు. సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, కంచర్ల జమలయ్య, భూక్య దస్రు, మండలాల కార్యదర్శులు ధీటి లక్ష్మీపతి, కోమారి హన్మంతరావు, జిల్లా సమితి సభ్యులు గుత్తుల సత్యనారాయణ, ధనలక్ష్మి, జక్కుల రాములు, రత్నకుమారి, తాళ్ల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొంమరు.

## మరుగున పడ్డ ప్రజా మరుగుదొడ్లు

- ఎందుకు ప్రారంభించరు.. ఎందుకు తాళం వేసారు.
- జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/4 అక్టోబర్/ అక్షరం న్యూస్ :
కొత్తగూడెం పట్టణ పరిధిలో నిర్మించిన ప్రజా మరుగుదొడ్లు మరుగున పడిపోయాయని జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ విమర్శించారు. శనివారం ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణానికి సుదూర ప్రాంతాల నుండి వచ్చే ప్రజలకు పబ్లిక్ ప్లేసులో మరుగుదొడ్లు నిర్మించాలని అనేక పోరాటాలు చేయగా గత ప్రభుత్వ హయాంలో లక్షల రూపాయల ప్రజాధనాన్ని వెచ్చించి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట, హెడ్ ఆఫీస్ సంత వద్ద అదేవిధంగా బస్టాండ్ సెంటర్ లో నవభారత్ వారి ద్వారా నిర్మించిన ప్రజా మరుగుదొడ్లు నేటి పాలకుల అసమర్థత వల్ల కొన్ని నెలలుగా తాళాలు వేసి దర్శనమిస్తున్నాయని, అధికారులు మరుగుదొడ్లను అందుబాటులోకి తీసుకురాకపోవడం చాలా దౌర్భాగ్యమన్నారు. ప్రజల అవసరార్థం నిర్మించిన ప్రజా మరుగుదొడ్లు ఎందుకు ప్రారంభించరు.. ఇప్పుడు తీయకుండా ఎందుకు తాళలు వేశారని ప్రశ్నించారు. అధికారులు వెంటనే స్పందించి పట్టణంలో నిరుపయోగంగా ఉన్న ప్రజా మరుగుదొడ్లను ప్రజలకు ఉపయోగపడేలా చేయాలని డిమాండ్ చేశారు.

## కాంట్రాక్ట్ కార్మికులకు బోనస్ ఇప్పించడం పట్ల ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు



జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ ని రామగుండం మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులు శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కలుసుకుని హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.
కాంట్రాక్ట్ కార్మికుల సంక్షేమం కోసం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ గారు అసెంబ్లీలో సుమారు 22 సార్లు గొంతు వినిపించి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గని మరియు ఐటీ శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ని కలిసి కాంట్రాక్ట్ కార్మికులకు అదనంగా ?500 బోనస్ మంజూరు చేయాలని కోరారు. ఎమ్మెల్యే గారి అభ్యర్థన మేరకు ప్రభుత్వం వెంటనే స్పందించి, మొత్తం ?5,500 బోనస్ ఇవ్వడానికి ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, "కాంట్రాక్ట్ కార్మికులు ప్రభుత్వానికి పునాది లాంటి వారు. వారి కష్టానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. భవిష్యత్తులో మరిన్ని ప్రయోజనాలు కల్పించే దిశగా కృషి చేస్తాం" అని తెలిపారు.

# డీసీసీ అధ్యక్షులు పొదెం వీరయ్య అధ్యక్షతన స్థానిక ఎన్నికల సన్నాహక సమావేశం

- పాల్గొన్న టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు
- ఆశావాహ అభ్యర్థుల నుండి దరఖాస్తుల స్వీకరణ



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /4 అక్టోబర్/ అక్షర న్యూస్ : డీసీసీ అధ్యక్షులు పొదెం వీరయ్య అధ్యక్షతన శనివారం నిర్వహించిన భద్రాద్రి జిల్లా కొత్తగూడెం నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు పాల్గొన్నారు. డీసీసీ అధ్యక్షులు పొదెం వీరయ్య మాట్లాడుతు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయదలచిన అభ్యర్థుల నుండి దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం కొత్తగూడెంలో నిర్వహించామని,ప్రతి జడ్పిటిసి నియోజకవర్గానికి ముగ్గురు సభ్యులను నియోజకవర్గ కమిటీల ద్వారా ఎంపిక చేసి పంపించనున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా నాగా సీతారాములు మాట్లాడుతూ 10 సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వ అరాచకాలు భరించి, ఎన్నో కష్టనష్టాలు ఎదురుకున్న కాంగ్రెస్ కార్యకర్తలు పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఎంతో ఆశగా ఉన్నారని, కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ వారిని, గత ఎన్నికల్లో పార్టీ కోసం పనిచేసిన వారికి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. అభ్యర్థుల ఎంపిక విషయంలో ముగ్గురు మంత్రులు, ఇద్దరు ఎంపీలతో చర్చించి నిర్ణయం తీసుకోవాలన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలన్నారు. పార్టీ టికెట్ ఇచ్చిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించేందుకు సమిష్టిగా కృషి చేయాలన్నారు. ముందుగా దివంగత రాంరెడ్డి దామోదర్ రెడ్డి అకాల మరణంపై చింతిస్తూ, 2 నిమిషాల మౌనం పాటించారు. వేదికపై ఉన్న నాయకులు మాట్లాడిన అనంతరం అభ్యర్థుల దరఖాస్తులు స్వీకరించారు. ఈ సమావేశంలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ మోతుకూరి ధర్మారావు, భద్రాద్రి జిల్లా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు, టీపీసీసీ సభ్యులు బాలశౌరి, ఏనుగుల అర్జునరావు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోటదేవి ప్రసన్న, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్, ఎన్ఎస్యుఐ అధ్యక్షులు అజ్మీరా సురేష్ నాయక్, గడిపల్లి కవిత, కొత్వాల్ శ్రీనివాస్, మండే వీర హనుమంత్ రావు, కోనేరు చిన్ని, యడవల్లి కృష్ణ, బిక్కసాని నాగేశ్వరావు,గడిపల్లి కవిత, ఐ ఎన్ టి యు సి నాయకులు జలీల్, మొహమ్మద్ ఖాన్, రామ్ లక్ష్మణ్, గద్దల రమేష్, నూకల రంగారావు తదితరులు పాల్గొన్నారు.





# దుర్గాదేవి శోభాయాత్రలో పల్లకి మోసిన రామగుండం ఎమ్మెల్యే



జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ గారు ఎన్ టి పి సి పిఎస్ ఎస్ వై, హిందూ యువ వాహిని ఆధ్వర్యంలో శనివారం రాత్రి నిర్వహించిన దుర్గా మాత దేవి నవరాత్రుల ముగింపు సందర్భంగా జరిగిన ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దుర్గామాతను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీర్వాదం పొందారు. ప్రాంతీయ యువత ఉత్సాహంగా పాల్గొనడం, భక్తి భావంతో నడిచిన ఊరేగింపులో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది. దుర్గామాత ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించిన కమిటీ సభ్యులను ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ గారు అభినందించారు. ఈ కార్యక్రమంలో మడిపల్లి మల్లేష్ కిషన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







# చొప్పదండిలో ఘనంగా రావణ దహనం

- **హిందువుల ఐక్యతను చాటి చెప్పేందుకే రాంలీల కార్యక్రమం**
- **అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**

చొప్పదండి /కరీంనగర్,అక్టోబర్ 03( అక్షరం న్యూస్)

చొప్పదండిలో మండల కేంద్రంలోని రాంలీల మైదానంలో హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో జరిగిన రాంలీల ఉత్సవంలో చిన్నారుల నృత్య బృందాలచే, కరాటే ప్రదర్శనలతో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. అనంతరం సిద్దార్థ విద్యాసంస్థల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి రామబాణాన్ని సంధించి రావణ దహనం నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హనుమాన్, మిరాయి సినిమాల మ్యూజిక్ డైరెక్టర్ గౌర హరి , ముఖ్య వక్తగా విచ్చేసిన జాతీయ సాహిత్య పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు వడ్లూరి ఆంజనేయ రాజు మాట్లాడుతూ మహిళలు కేవలం ఇంటి పనులకే పరిమితం కాకుండా హిందూ ధర్మ పరిరక్షణలో భాగస్వాములు కావాలని అ న్నారు. రాంలీల లాంటి కార్యక్రమాలు హిందు సంస్కృతి, ధర్మాన్ని కాపాడుతూ హిందువుల్లో చైతన్యాన్ని పెంపొందించడానికి తోడ్పడతాయని, ప్రతి హిందువు తన వంతుగా హిందూ ధర్మ రక్షణ కై పాటుపడాలని అన్నారు.





అనంతరం రాంలీల మైదానం అంతా మిరుమిట్లు గొలిపే బాణసంచ పేలుళ్ల మధ్య రావణ దహన కార్యక్రమం ఘనంగా జరిగింది.

ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు పడకంటి క్రిష్ణ, వ్యవస్థా ప్రముఖ్ చేపూరి సత్యనారాయణ, హిందూ ఉత్సవ సమితి కన్వీనర్ ఎన్నం మునిందర్, రాంలీల కన్వీనర్ కటుకం మహేశ్, కో-కన్వీనర్ మోలుమురి రమేష్, మాజీ కౌన్సిలర్ లు ఇప్పనపెల్లి విజయలక్ష్మి, చేపూరి హేమ, కొత్తూరి స్వతంత్ర భారతి ఉత్సవ సమితి సభ్యులు , మంచికట్ల మల్లేశం, దూస రాము, దండే లింగన్న, మహేష్, సంగ నరేష్, గుండేటి శివ శంకర్, వెంకటరమణ, నిజానపురం చందు, చల్ల అనూష్, తాడూరి రామకృష్ణ, శివకృష్ణ, జిట్ట కుమార్, అనుకారి సాయిక్రిష్ణ, ఎండీ ఆసీఫ్, గుర్రం సమర్ రెడ్డి, పుదరి మధు, గంగు సంపత్, జాగిరి రాజేందర్, కోటగిరి ప్రశాంత్, బత్తిని మురళి, గుడెల్లి లక్ష్మీపతి, మేడి శ్రీనివాస్ , మోలుమురి అశోక్, అర్థవెల్లి శ్రీనివాస్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.


## అస్తవ్యస్తంగా పాత కొత్తగూడెం అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ నిర్వహణ

- **అటుగా కన్నెత్తి చూడని అధికారులు....**
- **యూపీ.హెచ్.సి ప్రహరీ గోడ కూలి నెలలు గడుస్తున్న పట్టించుకునే నాధుడే కరువు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /కొత్తగూడెం/ అక్టోబర్.04/అక్షరం న్యూస్ బీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం లోని పాత కొత్తగూడెం లో ఉన్న అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ (యూపీ.హెచ్.సి) నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. పట్టణ పేదలు మరియు అణగారిన వర్గాలకు ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ సేవలను అందించడం. దీనిలో భాగంగా నాణ్యమైన వైద్య సేవలు అందరికీ అందుబాటులో ఉండేలా చూడటం, అవసరాల ఆధారిత నగర-నిర్దిష్ట ఆరోగ్య వ్యవస్థను అభివృద్ధి చేయడం, మరియు అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం వంటివి ప్రధాన లక్ష్యాలు నిరుగారుతున్నాయని ప్రముకులు వాపోతున్నారు. సుమారు 8 నెలల క్రితమే ఈ కేంద్రానికి చెందిన ప్రహరీ గోడ కూలిపోయింది. ఇన్ని నెలలు గడిచినా సంబంధిత అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది. ప్రహరీ గోడ లేకపోవడంతో జంతువులు లోపలికి ప్రవేశించి పూల మొక్కలు, చెట్లను తినేస్తున్నాయనీ, ఆసుపత్రి వాతావరణం అస్తవ్యస్తంగా మారడంతో పాటు రోగులు, సిబ్బంది అసౌకర్యాలు ఎదుర్కొంటున్నారనీ స్థానిక ప్రజలు వాపోతున్నారు. అనేక రకాలుగా అధికారులకు సమాచారం ఇచ్చినా గోడ మరమ్మత్తు పనులు ప్రారంభం కాలేదని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజా ఆరోగ్యానికి కీలకమైన కేంద్రం అయినా, అధికారులు నిర్లక్ష్యం వహించడం బాధాకరమని వారు మండిపడుతున్నారు. ఇకనైనా త్వరితగతిన ప్రహరీ గోడను పునర్నిర్మించి, నాణ్యమైన వైద్యాన్ని అందేలా చూడాలని, ఆసుపత్రి పరిసరాల భద్రత, శుభ్రతకు చర్యలు తీసుకోవాలని ప్రజలు సంబంధిత అధికారులను కోరుతున్నారు.




# నేడు ఉపాధ్యాయ దినోత్సవం





ఓదెల/ పెద్దపల్లి అక్టోబర్ 04(అక్షరం న్యూస్)

విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అమూల్యమైనది. ఉపాధ్యాయులు పిల్లలకు జ్ఞానాన్ని అందించడమే కాకుండా, విద్యార్థుల జీవితాలను అందంగా తీర్చిదిద్దే వాస్తుశిల్పులు కూడా.. తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఎంత ముఖ్యమైన పాత్ర పోషిస్తారో, ఉపాధ్యాయులు కూడా అంతే ముఖ్యమైన పాత్ర పోషిస్తారు. అవును, పుస్తకాల పాఠాలతో పాటు పిల్లలకు జీవిత విలువలను నేర్పించడం ద్వారా మంచి పౌరులుగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తారు. విద్యార్థులకు మార్గదర్శక వెలుగుగా ఉండి, జ్ఞానాన్ని వ్యాప్తి చేయడం ద్వారా పిల్లల జీవితాలను తీర్చిదిద్దడానికి నిస్వార్థంగా పనిచేసే ఉపాధ్యాయులను గౌరవించడానికి మన దేశంలో ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకుంటారు. సెప్టెంబర్ 05న ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఎందుకు జరుపుకుంటారు అంటే

భారతదేశ రెండవ రాష్ట్రపతి, మొదటి ఉపరాష్ట్రపతి, గొప్ప విద్యావేత్త, పండితుడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకుంటారు. గొప్ప విద్యావేత్త అయిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ తన జీవితాంతం సమాజాన్ని విద్యావంతులను చేయడంలో, విద్యార్థులలో జాతీయ భావాన్ని పెంపొందించడంలో గడిపారు. అందువల్ల, విద్యకు ఆయన చేసిన గొప్ప కృషిని గౌరవించడానికి, విద్యార్థుల భవిష్యత్తును రూపొందించడానికి నిస్వార్థంగా పనిచేసే ప్రతి ఉపాధ్యాయుడిని గౌరవించడానికి ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకుంటారు.

### ఉపాధ్యాయ దినోత్సవ చరిత్ర:

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ భారతదేశానికి రెండవ రాష్ట్రపతిగా ఉన్నప్పుడు, ఆయన స్నేహితులు, విద్యార్థులు కొందరు ఆయన పుట్టినరోజును ప్రత్యేకంగా జరుపుకోవాలని ప్రతిపాదించారు. అప్పుడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్.. తన పుట్టినరోజును మీరు జరుపుకోవాలనుకోవడం మంచిదే కానీ విద్యా రంగంలో ఉపాధ్యాయులు చేసిన కృషి, అంకితభావాన్ని గౌరవిస్తూ మీరు ఈ రోజును జరుపుకుంటే నేను చాలా సంతోషంగా ఉంటాను అని ఆయన అన్నారు. ఆయన మాటలను గౌరవిస్తూ అప్పటి నుండి సెప్టెంబర్ 5, అంటే డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టినరోజును భారతదేశంలో ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్నారు.




### ఉపాధ్యాయ దినోత్సవం ప్రాముఖ్యత:

భారతీయ సంస్కృతిలో, గురువు చాలా ఉన్నత స్థానాన్ని కలిగి ఉంటాడు. ఉపాధ్యాయులు తమ విద్యార్థులకు పుస్తక జ్ఞానాన్ని అందించడమే కాకుండా, జీవన కళ, నైతికత, క్రమశిక్షణా మార్గాన్ని నేర్పించడం ద్వారా వారికి జీవన విధానాన్ని కూడా చూపిస్తారు. మొత్తంమీద, ప్రతి విద్యార్థి భవిష్యత్తును రూపొందించడంలో ఉపాధ్యాయులు ముఖ్యమైన పాత్ర పోషిస్తారు. అందువల్ల, సమాజంలో విద్యార్థులను మంచి పౌరులుగా మార్చడానికి కృషి చేసే ఉపాధ్యాయులను స్మరించుకోవడం ఈ దినోత్సవ ముఖ్య ఉద్దేశ్యం.అలాగే, ఈ రోజున పాఠశాలలు, కళాశాలలలో విద్యార్థులు తమ ఉపాధ్యాయుల కోసం వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తారు.

## "నేషనల్ అవార్డ్స్ ఫర్ సోషల్ ఎక్సలెన్స్" అవార్డును అందుకున్న డా. అయేషా సుల్తానా .

- **ఆయత్ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఫౌండేషన్ విద్య, సామాజిక సంక్షేమం మరియు మానవతా సేవలో అత్యుత్తమ కృషి.**
- **సంక్షేమ కార్యక్రమాల ద్వారా 7,500 మందికి పైగా జీవితాలను ప్రభావితం చేసిన డా. అయేషా సుల్తానా .**







హైదరాబాద్ /అక్టోబర్ 04 /అక్షరం న్యూస్:

నేషనల్ అవార్డ్స్ ఫర్ సోషల్ ఎక్సలెన్స్ అవార్డును అందుకున్న కొత్తగూడెం కు చెందిన ఆయత్ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు డాక్టర్ అయేషా సుల్తానా . ఈ అవార్డు ప్రధానోత్సవాన్ని ముస్లిం ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (ఎ.ఎం.పి) తన 5వ నేషనల్ అవార్డ్స్ ఫర్ సోషల్ ఎక్సలెన్స్ (ఎన్.ఎ. ఎస్. ఈ) 2025ను హైదరాబాద్‌లోని అన్వర్-ఉల్-ఉలూమ్ కళాశాలలో నిర్వహించింది. భారతదేశం అంతటా సామాజిక పురోగతిని రూపొందిస్తున్న మార్పును సృష్టించిన వారిని మరియు సంస్థలను ఈ కార్యక్రమంలో అవార్డులతో సత్కరించారు. 300 మందికి పైగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో విద్య, సామాజిక సంక్షేమం మరియు మానవతా సేవలో అత్యుత్తమ కృషి చేసిన వారిని సత్కరించారు. తెలంగాణలోని కొత్తగూడెం నుండి డాక్టర్ ఆయేషా సుల్తానా నేతృత్వంలోని ఆయత్ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఫౌండేషన్, ఉత్తమ (ఎన్.జి.ఓ) అవార్డును (రాష్ట్రం) గెలుచుకుంది. తక్కువ వ్యవధిలో, ఈ ఫౌండేషన్ విద్య, మహిళా సాధికారత మరియు సంక్షేమ కార్యక్రమాల ద్వారా 7,500 మందికి పైగా జీవితాలను ప్రభావితం చేసిందనీ వ్యవస్థాపకులు కొనియాడారు .ఆయత్ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఫౌండేషన్ విద్యా మరియు ఖురాన్ విద్య, సాఫ్ట్ స్కిల్స్‌లో యువత శిక్షణ మరియు కెరీర్లు మరియు వ్యక్తిగత వృద్ధికి మార్గదర్శకత్వాన్ని అందిస్తుంచి ఎందరికో నిషనిర్దేశం చేసిందనీ,ఈ ఫౌండేషన్ వైద్య సహాయం, ఆహార ఉపశమనం మరియు విపత్తు సహాయాన్ని కూడా అందిస్తుందనీ. ఒక సంవత్సరంలో 1,500 మంది అభ్యాసకులను చేరుకున్న దాని మహిళా ఆన్‌లైన్ విద్యా కార్యక్రమం సాధికారతకు ఒక నమూనాగా హైలైట్ చేయబడిందనీ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డ్ చైర్మన్ మౌలానా ఖలీద్ సైఫుల్లా రెహమానీ హాజరై, సమాజానికి చేసిన సేవలకు అవార్డు గ్రహీతలను సత్కరించారు. తెలంగాణ వక్ఫ్ బోర్డు అధికారులు, రిటైర్డ్ ఐపీఎస్ అధికారులు సహా విద్యా, ప్రభుత్వ మరియు పౌర సమాజానికి చెందిన ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. హ్యూమన్ వెల్ఫేర్ ఫౌండేషన్, జమియత్ ఉలామా-ఇ-హింద్ పబ్లిక్ ట్రస్ట్, మరియు సహాయత ట్రస్ట్ వంటి 10 జాతీయ అవార్డు గ్రహీతలను (ఎ.ఎం.పి)గుర్తించి, జీవిత సాఫల్య పురస్కారాలను దాత గియాసుద్దీన్ బాబూఖాన్, విద్యావేత్త డాక్టర్ పిఎ ఇనాందార్ మరియు రిటైర్డ్ ఐపిఎస్ అధికారి మహ్మద్ వజీర్ అన్సారీలో అవార్డులు ప్రదానం చేశారు.

## ఎన్టిపిసి సిహెచ్ పి షిఫ్ట్ ఆపరేషన్ ప్యాకేజ్ కాంట్రాక్ట్ కార్మికులకు తీవ్ర ఇబ్బందులు

జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం ఎన్టీపీసీ (ఎన్టీపీసీ) లోని సిహెచ్‌పి షిఫ్ట్ ఆపరేషన్ ప్యాకేజ్-4 లో పనిచేస్తున్న కార్మికులు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని ఎన్టీపీసీ కాంటాక్ట్ కార్మికుల సంఘం హెచ్ఎంఎస్ జనరల్ సెక్రటరీ దగ్గుల సత్యం ఒక ప్రకటనలో తెలిపారు:ప్యాకేజ్-4 కాంట్రాక్టర్ శ్రీ ఆంజనేయం ఇంజనీరింగ్ వర్క్స్ ఆధ్వర్యంలో కార్మికులను అధిక శ్రమకు గురిచేస్తూ, తగిన పర్యవేక్షణ లేకుండా పనులు చేయిస్తున్నారని ఆయన అన్నారు. భద్రత విషయంలో ప్రతి రోజు షిఫ్ట్ ప్రారంభంలో పీప్ టాక్, నెలకోసారి మెగా పీప్ టాక్ నిర్వహిస్తున్నామని చెబుతున్నప్పటికీ, షిఫ్ట్ ఆపరేషన్లలో సూపర్వైజర్లు లేకుండా కార్మికులతోనే పనులు చేయించడం చాలా నిర్లక్ష్యంగా ఉన్న చర్య అని విమర్శించారు."ఇలాంటి పరిస్థితుల్లో ఏదైనా ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిది? ఈ ప్రశ్నకు సమాధానం లేకుండా నిర్వాహకులు ప్రవర్తించడం మేము తీవ్రంగా ఖండిస్తున్నాం" అని దగ్గుల సత్యం పేర్కొన్నారు.ఈ విషయాన్ని ఎన్టీపీసీ ఈడీ, హెచ్ఆర్ విభాగం, అలాగే లేబర్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టర్ మరియు ప్యాకేజ్-4 ఇంచార్జ్ భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని యూనియన్ హెచ్చరించింది.అలాగే, ఇటీవల ఏర్పడిన ఓ కొత్త యూనియన్‌లోని కొంతమంది సభ్యులు ప్యాకేజ్-4 ఇంచార్జ్‌తో కలిసి కార్మికులను ఇబ్బంది పెడుతున్నారని మా సంఘం దృష్టికి వచ్చిందని, దీనిని కూడా తీవ్రంగా ఖండిస్తున్నామని దగ్గుల సత్యం స్పష్టం చేశారు.

## జిల్లా వ్యాప్తంగా ఘనంగా దసరా ఉత్సవాలు

జగిత్యాల, అక్టోబర్ 3,అక్షరం న్యూస్

అక్టోబర్ 2 న విజయ దశమి దసరా సందర్భంగా జగిత్యాల జిల్లా వ్యాప్తంగా పలు మండల గ్రామాల్లో ప్రజలు ఆనందోత్సవాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. జమ్మి పూజలు, వాహన పూజలు, దుర్గాదేవి నిమజ్జన శోభాయాత్రలు, మహిషాసుర వధ లాంటి కార్యక్రమాలతో పట్టణ మరియు పల్లె పల్లెనా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. గ్రామాల్లో వారి వారి ఆచార సాంప్రదాయాలను కొనసాగిస్తూ దసరా ఉత్సవాలు నిర్వహించుకున్నారు. దసరా పండగ రోజే గాంధీ జయంతి కుడా కావడంతో మద్యం, మాంసం దుకాణాలు బంద్ చేశారు. ఇటు అహింస, అటు సంప్రదాయ సెంటిమెంట్ మధ్య కొంత ఇబ్బంది పడ్డా పండగ విషయంలో మాత్రం తగ్గేదేలే అన్నట్టు జనాలు ఉత్సాహంగా దసరా ఉత్సవాల్లో పాల్గొన్నారు.

## జంట జలాశయాలకు భారీగా వరదనీరు

- మరోమారు గేట్లు ఎత్తి మూసీలోకి నీటి విడుదల
- అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు హెచ్చరిక

హైదరాబాద్,అక్టోబర్4 అక్షరం న్యూస్

ఎగువనుంచి వరద రావడంతో జంటజలాశయాలకు మరోమారు భారీగా వరదనీరు వచ్చి చేరుతోంది. దీంతో జలమండలి అధికారులు జంట జలాశయాల నుంచి భారీ మొత్తంలో నీటిని విడుదల చేస్తున్నారు. ఇటీవల వర్షాల కారణంగా వాతావరణ శాఖ మరోసారి ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. దీంతో అప్రమత్తమైన జలమండలి అధికారులు జంట జలాశయాలను పరిశీలించి, అవసరమైతే ముందస్తుగా నీటిని విడుదల చేయమని ఆదేశాలు స్వీకరించారు. ఎగువ నుండి ఉస్మాన్ సాగర్‌కు 300 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగుతున్నప్పటికీ, 3 గేట్లను తెరిచి 2028 క్యూసెక్కుల నీటిని మూసిలోకి వదులుతున్నట్లు అధికారులు తెలిపారు. హిమాయత్ నగర్ ప్రాంతానికి 400 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా, 2 గేట్లను మూడు ఫీట్లు తెరిచి 2000 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. జంట జలాశయాల నుంచి కలిపి 5000 క్యూసెక్కుల నీటిని జాగ్రత్తగా విడుదల చేయాలని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి నిర్ణయించారు. అధికారులు ఎప్పటికప్పుడు వరద పరిస్థితులను అంచనా వేస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. వర్షాల కారణంగా జలాశయాల్లో నీటి స్థాయి పెరుగుతున్న సమయంలో, ముందస్తు జాగ్రత్తల ద్వారా వరదల దెబ్బలు తగ్గించవచ్చని జలమండలి అధికారులు చెబుతున్నారు. పలు ప్రాంతాల ప్రజల భద్రత కోసం నిరంతరం గేట్ల నియంత్రణ, నీటి విడుదలలను సమీకరించడం జరుగుతుంది.

## పేటబషీరాబాద్ యువతి ఆత్మహత్య

### పెదనాన్న శ్రీనివాస్ అరెస్ట్..రిమాండ్‌కు తరలింపు

హైదరాబాద్,అక్టోబర్4అక్షరం న్యూస్

హైదరాబాద్ నగరంలోని పేట్ బషీరాబాద్ ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య ఘటనలో పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. ఈ కేసులో మృతురాలి పెదనాన్న శ్రీనివాస్‌ను పోలీసులు రిమాండ్‌కు తరలించారు. ఫైనాన్స్ వేధింపులతో పాటు, తమ పెద్దనాన్న శ్రీనివాస్ అప్పు తీర్చాలని వేధిస్తున్నాడని శుక్రవారం ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. ఆరు నెలల క్రితమే విద్యార్థిని తండ్రి మరణించాడు. తండ్రి చనిపోయిన తర్వాత 5 స్టార్ ఫైనాన్స్ వాళ్ళు అప్పు చెల్లించాలని పెదనాన్న మీద ఒత్తిడి తీసుకొచ్చారని.. దీంతో పెద్దనాన్న తమను డాక్యుమెంట్ల కోసం వేధిస్తున్నాడంటూ చనిపోయే ముందు మృతురాలు సూసైడ్ నోట్‌లో పేర్కొంది. 'రోజూ మా పరువు పోతుంది, అమ్మ ఒక్కతే ఇన్ని అప్పులు చెల్లించలేదు. అందుకే చనిపోతున్నా' అంటూ సూసైడ్ నోట్ రాసింది. లెటర్‌లో పెద్దనాన్నపై ఆరోపణలు చేయడంతో శ్రీనివాస్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు.

## యాదాద్రిలో భక్తుల కిటకిట

### నిండిపోయినక్యూలైన్లు

యాదాద్రి,అక్టోబర్4(అక్షరం న్యూస్

యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడుతోంది. శనివారం కావడంతో భక్తుల రాక పెరిగింది. లక్ష్మీ నరసింహ స్వామి వారి దర్శనానికి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. క్యూలైన్లన్ని భక్తులతో నిండిపోయాయి. స్వామి వారి సర్వదర్శనానికి రెండు గంటల సమయం, ప్రత్యేక దర్శనానికి ఒక గంట సమయం పట్టింది. ఆదివారంతో దసరా సెలవులు ముగియనుండడంతో.. యాదాద్రి ఆలయానికి భక్తులు పోటెత్తారు. అందులోనూ శనివారం కావడంతో.. భక్తులు భారీగా తరలివచ్చారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా.. అధికారులు, పోలీసులు తగు చర్యలు తీసుకుంటున్నారు. భక్తుల రద్దీ ఆదివారం మరింత పెరిగే అవకాశం ఉందని ఆలయ అధికారులు అంచనా వేస్తున్నారు.

## గురుకుల విద్యార్థులకు పచ్చకామెర్లు

### ఇప్పటికే ఇద్దరి మృతితో ఆందోళన

పార్వతీపురం,అక్టోబర్4అక్షరం న్యూస్

పచ్చకామెర్లు, విష జ్వరాలతో పార్వతీపురం మన్యం జిల్లాలో విద్యార్థినులు హడలిపోతున్నారు. కురుపాం బాలికల గురుకుల పాఠశాలలో 60 మంది పచ్చకామెర్లతో బాధపడుతున్నారు. వారం రోజుల వ్యవధిలో ఇద్దరు విద్యార్థినులు మృతి చెందారని, మరో 19 మందిని మెరుగైన వైద్య పరీక్షల కోసం కేజీహెచ్‌కు తరలించామని సూపరింటెండెంట్ వాణి తెలిపారు. దసరా సెలవులకు బాలికలు ఇళ్లకు వెళ్లారని, అక్కడి నుంచి వచ్చాక వారి ఆరోగ్య పరిస్థితి క్షీణించిందన్నారు. కురుపాం గురుకుల పాఠశాలలో 38 మందికి పచ్చకామెర్లు తీవ్రంగా ఉన్నాయని చెప్పారు. వైద్య బృందం కురుపాం గ్రామంలో నీటి నమూనాలను సేకరించిందని, పీడియాట్రిక్ వైద్యులు బాలికలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారని వెల్లడించారు.

## అభిమాని పెళ్లికి హాజరైన లోకేశ్

అమరావతి,అక్టోబర్4(అక్షరం న్యూస్

తన పెళ్లికి రావాలని ఓ అభిమాని పంపిన ఆహ్వానాన్ని మన్నించిన మంత్రి లోకేశ్ అకస్మాత్తుగా వారి ఇంట ప్రత్యక్షమయ్యారు. దీంతో ఆ అభిమాని నోట మాట రాలేదు. 2023 ఆగస్టు 20న నారా లోకేశ్ విజయవాడలో నిర్వహించిన యువగళం పాదయాత్రకు విశేష స్పందన లభించింది. విజయవాడ మొగల్రాజపురానికి చెందిన భవానీ(భవ్య) యువగళం పాదయాత్ర ద్వారా లోకేశ్ అభిమానిగా మారింది. తన పెళ్లికి విచ్చేసి ఆశీర్వదించాలంటూ ఇటీవల మంత్రి నారా లోకేశ్‌కు ఆహ్వాన పత్రిక పంపించారు. అకస్మాత్తుగా అభిమాన నేత తమ ఇంటికి రావడంతో భవ్యతో పాటు ఆమె తల్లిదండ్రులు ఆనందంతో ఉబ్బితబ్బిబ్బయ్యారు.

# సేవతో నిండిన ప్రస్థానం డిప్యూటీ డెమో ఫైజ్ మొహియుద్దీన్ ది









- కోవిడ్ మహమ్మారి సమయంలో జిల్లా స్థాయిలో అత్యంత చురుకైన బాధ్యతలు నిర్వర్తించిన ఫైజ్ మొహియుద్దీన్....
- ఒక ఉద్యోగి పదవిని వదిలినా, సేవలను మాత్రం వదలరు అనేందుకు ఫైజ్ మొహియుద్దీన్ ఒక ఉదాహరణ ...
- టెస్టింగ్, ట్రాకింగ్, ట్రీట్మెంట్ మూడు రంగాలలోనూ సమర్థవంతమైన బాధ్యతలు నిర్వహించిన.....ఫైజ్
- ఫైజ్ మొహియుద్దీన్ పదవి విరమణ కార్యక్రమంలో కంట తడి పెట్టిన సహా ఉద్యోగులు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/కొత్తగూడెం /సెప్టెంబర్ .30 /అక్షరం న్యూస్‌బీ మహమ్మద్ సర్వర్ మొహియుద్దిన్ (రిటైర్డ్ డిప్యూటీ ఎగ్జిక్యుటివ్ ఇంజనీర్ భార్య అర్జిన్ బేగం దంపతుల ప్రథమ సంతానంగా నిజామాబాద్ జిల్లా నిజామాబాద్ పట్టణం నందు తేది: 24-09-1964 న జన్మించిన ఫైజ్ మొహియుద్దీన్ ప్రాథమిక, మాధ్యమిక, ఉన్నత విద్యను స్వస్థలమైన వరంగల్ జిల్లా లోని మహాబూబియ సంజేతన్ ఊర్దూ పాఠశాలయందు, ఇంటర్మీడియట్ ఇస్లామియా ఉర్దూ కళాశాల యందు మరియు లాల్ బహదూర్ శాస్త్రి కళాశాల లో బి.యస్.సి పట్టా పొందినారు. తమిళనాడులోని గాంధీగ్రామ్ లో ప్రజారోగ్యంలో యోగ్య పత్రం పొందిన అనంతరం తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖలో పలు విభాగాల్లో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించారు. ఉద్యోగ భార్యతల్లో ఆయనకు భార్య సబియ షిరీన్ ఎంతో తోడ్పాటు అందించారు. ఫేజ్ మొహియుద్దీన్ కు ఇద్దరు కుమారులు ఒక కుమార్తె వీరికి ఉత్తమ విద్యను అందించి ఉత్తమ తల్లిదండ్రులు గా నిలిచారు.

### సాధారణ ఉద్యోగిగా ప్రారంభమైన ఫైజ్ మొహియుద్దీన్ ఉద్యోగ ప్రస్థానం

ఫైజ్ మొహియుద్దీన్ వారి ఉద్యోగ జీవితం ప్రారంభించినప్పుడు, ఒక సాధారణ వైద్యాధికారిగా ప్రవేశించారు. కానీ, ఆయనలో ఉన్న అంకిత భావం, వైద్య నైపుణ్యం, న్యాయబద్ధతతో కూడిన పాలన, ఆయన పని చేసిన జిల్లాల్లో అత్యంత విశ్వసనీయంవైన అధికారులలో ఒకరిగా నిలిపాయి. ప్రతి బాధితుని బాధను తనదిగా భావించి, వైద్య సేవలను సమర్థంగా అందించడం ఆయన వైఖరి పట్ల అందరూ ఆకర్షితులయ్యే వారు. ఆయన సేవలు, కృషి, సామాజిక చైతన్యానికి ఆయన చేసిన ప్రోత్సాహం చిరస్మరణీయంగా మిగిలిపోతాయని సహోద్యోగులు, అధికారులు, ప్రజలు ప్రశంసిస్తున్నారు.

### వైద్య రంగంలో ఫైజ్ మొహియుద్దీన్ ఎందరికో ఆదర్శం

ఆరోగ్య శాఖ నిర్వహించే ప్రతి ప్రచార, ఆచార కార్యక్రమాల్లో ఫైజ్ మొహియుద్దీన్ ముందుండి నడిపే వారు. పల్లెలకు వెళ్ళి ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం, శిశు-మాతృ సంరక్షణ అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలలో ఆయన ముందుండేవారు. కోవిడ్-19 సమయంలో చేసిన విశేష సేవలు ఆయనకు ఉత్తమ ఉద్యోగిగా నిలిపాయి. మహమ్మారి సమయంలో ఫైజ్ మొహియుద్దీన్ జిల్లా స్థాయిలో అత్యంత చురుకైన బాధ్యతలు నిర్వర్తించారు. టెస్టింగ్, ట్రాకింగ్, ట్రీట్మెంట్ %-% మూడు రంగాలలోనూ సమర్థవంతమైన పాలనను అందించారు. సంస్థ బలోపేతం కోసం ఆయన ప్రణాళికల ఫలితంగా పలు ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలు నూతన సౌకర్యాలతో అభివృద్ధి చెందాయి.

### ఆదర్శప్రాయమైన ఆత్మీయ నాయకత్వం

2002 సంవత్సరం నుండి 2018 వరకు 16 సంవత్సరాలు 3194 ఐఎన్.టియు.సి యూనియన్, వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా పనిచేసినారు. నాయకత్వం అంటే భాధ్యతగా భావించిన ఫైజ్ తనను నమ్మి వెనుక నిలిచిన ఉద్యోగుల శ్రేయస్సు కొరకు రాత్రింబవళ్ళు శ్రమించారు . నాయకత్వం అనేది రక్షణ, మార్గదర్శనం, సమస్యల పరిష్కారం అని ఎన్నో సందర్భాలలో రుజువు చేసిన వ్యక్తి మన సైజ్ మోహిఉద్దిన్ .

### అవార్డులు.. ప్రశంసలు

ఆయనకు ప్రభుత్వం నుండి అనేక పురస్కారాలు, సన్మానాలు లభించాయి. ముఖ్యంగా, "సర్వోత్తమ వైద్యాధికారి", "ప్రజల కోసం పనిచేసిన పట్టుదల గల అధికారి" వంటి బిరుదులతో పలుమార్లు గౌరవించబడ్డారు. జిల్లా కలెక్టర్ కూడా ఆయన సేవలపై ప్రత్యేకంగా ప్రశంసలు తెలిపారు. విరమణ సందర్భంగా జరిగిన సన్మాన సభలో పలువురు అధికారులు భావోద్వేగంగా మాట్లాడారు.

"ఫైజ్ పని చేయాలంటే అది గంటలమీద కాదు, బాధ్యత మీద అని చెబుతారు. ఆయనను ఎప్పుడూ చివరివరకు బాధ్యతను వదలకుండా పనిచేశారు. ఫైజ్ కు పదవి విరమణ %-% కానీ విశ్రాంతి కాదు ఫైజ్ మొహియుద్దీన్ పదవి విరమణ పొందినప్పటికీ, ఆయన సేవాభావం మాత్రం ఎన్నటికి గుర్తుండి పోతుందని జిల్లా జడ్జి మరియు అధికారులు ప్రశంసించడం ఆయన పనికి నిలువుటద్దం. "ఒక ఉద్యోగి పదవిని వదిలినా, సేవలను కాదు" అనే మాటకు ఫైజ్ మొహియుద్దీన్ సజీవ ఉదాహరణ.





## భారీగా నకిలీ మద్యం తయారీ గుట్టురట్టు

- దాడులుచేసి తయారీ కేంద్రం గుర్తింపు
- రూ.1.75 కోట్ల విలువైన నకిలీ మద్యం స్వాధీనం
- నిర్వాహకులపై కేసులు నమోదు

మదనపల్లి,అక్టోబర్4( అన్నమయ్య జిల్లా ములకల చెరువులో నకిలీ మద్యం తయారు చేస్తున్న ముఠాను పోలీసులు గుర్తించారు. భారీ ఎత్తున మద్యం తయారు చేస్తున్న యూనిట్‌ను పట్టుకున్నారు. నకిలీ మద్యంతో రెడీగా ఉన్న వాహనాన్ని సీజ్ చేశారు. సీసాల మీద ఉన్న లేబుళ్లను స్కాన్ చేయడంతో.. అక్రమ మద్యం తయారీ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. అధికారులు గత నాలుగు రోజులుగా నిఘా ఉంచి దాడులు నిర్వహించారు. ఈ క్రమంలోనే దాడులు నిర్వహించి.. రూ.1.75 కోట్ల విలువైన నకిలీ మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. కడప ప్రొహిబిషన్, ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. విజయవాడకు చెందిన జనార్దన్‌రావు, అతని అనుచరుడు రాజు కలిసి ములకలచెరువు కనుగొండ ఆర్చి ప్రాంతంలో ఓ ఇంటిని అద్దెకు తీసుకుని నకిలీ మద్యం తయారు చేస్తున్నారు. పలు ప్రభుత్వ మద్యం దుకాణాలు సహా.. తంబళ్లపల్లె నియోజకవర్గంలోని ప్రాంతాలకు సరఫరా చేస్తున్నారు. ప్రభుత్వ ధర కంటే తక్కువకే ఇస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. పెద్దతిప్ప సముద్రం మండలంలో ఇటీవల జిల్లా ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా నకిలీ మద్యం తరలిస్తున్న వాహనాన్ని అడ్డుకున్నారు. 15 వేల నకిలీ మద్యం సీసాలు, 1,050 లీటర్ల స్పిరిట్ క్యాన్లు, 1,500 లీటర్ల ÷-లబెండ్(తయారైన నకిలీ మద్యం), 10 వేల ఖాళీ మద్యం బాటిళ్లు, మూతలు, స్టిక్కర్లు, తయారీ పరికరాలు, ఇతర సామగ్రితోపాటు సరఫరాకు వినియోగిస్తున్న వాహనాన్ని సీజ్ చేశారు. తమిళనాడులోని కృష్ణగిరికి చెందిన మరిమారన్, తిరుపత్తూరుకు చెందిన సురేశ్, సూర్య, ఆనందన్, ఒడిశా బ్రహ్మపూర్‌కు చెందిన ఆనంద్ దాస్, మిథున్, విశాఖపట్నానికి చెందిన సయ్యద్ అలీ, వాహన డ్రైవర్ బాలరాజును అదుపులోకి తీసుకున్నారు. నకిలీ మద్యం కలిగి ఉన్న బెల్ట్ షాపు నిర్వాహకుడు, రంగసముద్రానికి చెందిన నాగరాజు, పెద్దతిప్ప సముద్రంలోని మద్యం దుకాణ నిర్వాహకుడు కట్టా సురేంద్రనాయుడును అరెస్టు చేశారు. జనార్దన్‌రావు, రాజు, ములకల చెరువులోని రాక్ స్టార్ మద్యం దుకాణ నిర్వాహకుడు రాజేశ్ తదితరులపైనా కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు.

## గోపిచంద్ మలినేనితో బాలయ్య సినిమా




వీరసింహారెడ్డి' విజయం తర్వాత కథానాయకుడు నందమూరి బాలకృష్ణ.. దర్శకుడు గోపీచంద్ మలినేని మరోసారి కలిసి పని చేయనున్న సంగతి తెలిసిందే. 'ఎన్‌బీకే 111' వర్కింగ్ టైటిల్‌తో పట్టాలెక్కనున్న ఈ సినిమాని వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీశ్ కిలారు నిర్మిస్తున్నారు. ఈ చిత్రం ఈనెల 24న పూజా కార్యక్రమాలతో ప్రారంభం కానున్నట్లు విజయ దశమి సందర్భంగా ప్రకటించారు. చారిత్రక అంశాలతో ముడిపడిన యాక్షన్ కథతో రూపొందనున్న చిత్రమిది. బాలకృష్ణ ఇందులో మునుపెన్నడూ చూడని శక్తిమంతమైన పాత్రలో.. సరికొత్త లుక్‌తో కనిపించనున్నారు. ప్రస్తుతం ఈ చిత్ర పూర్వ నిర్మాణ పనులు ముగింపు దశలో ఉన్నాయని చిత్ర బృందం తెలిపింది. మరిన్ని వివరాలు త్వరలో వెల్లడించనున్నారు. ఇక ప్రస్తుతం బాలకృష్ణ నటిస్తున్న 'అఖండ 2: తాండవం' సినిమాని డిసెంబరు 5న థియేటర్లలోకి తీసుకొస్తున్నట్లు దసరా సందర్భంగా అధికారికంగా ప్రకటించారు. ఈ మేరకు విడుదల తేదీతో కూడిన కొత్త పోస్టర్‌ను పంచుకున్నారు. ఈ సినిమాకి బోయపాటి శ్రీను దర్శకత్వం వహిస్తుండగా.. రామ్ ఆచంట, గోపి ఆచంట నిర్మిస్తున్నారు.

## దూకుడు మీదున్న ధనుష్



ఈ ఏడాది సౌత్ హీరోల నుంచి వరుస సినిమాలు ప్రేక్షకులను అలరిస్తున్నాయి. అదే తరహాలో నేషనల్ అవార్డ్ విన్నింగ్ నటుడు ధనుష్ కూడా హిట్ ఫట్ తో సంబంధం లేకుండా తన సినిమాలతో జెట్ స్పీడ్‌లో దూసుకుపోతున్నాడు. ఇప్పటికే కుబేర, ఇడ్లీ కొట్టు సినిమాలను ఈ ఏడాదిలోనే రిలీజ్ చేసిన ధనుష్, వీటి తర్వాత కూడా వెనక్కి తగ్గకుండా మరిన్ని ప్రాజెక్టులను రెడీ చేస్తున్నాడు. బాలీవుడ్‌లో తన మరో సినిమా తేరే ఇష్క్ మైన్ ÷నైల్ స్టేజ్‌కి చేరుకుంది. ఈ చిత్రం నవంబర్‌లో ప్రేక్షకుల ముందుకు రానుంది. తమిళ సినిమాలతో పాటు హిందీ సినిమాల్లో కూడా తనకంటూ ఓ ప్రత్యేకమైన మార్కెట్ ఉన్న ధనుష్, ఈ మూవీతో బాలీవుడ్ ఆడియన్స్‌ను మళ్లీ ఆకట్టుకోబోతున్నాడు. ఇక ఈ సినిమా తర్వాత ఎక్కువ గ్యాప్ లేకుండానే తన 54వ సినిమా కూడా థియేటర్లలోకి రానుంది. దర్శకుడు విగ్నేష్ రాజా తెరకెక్కిస్తున్న ఈ ప్రాజెక్ట్ షూటింగ్ ఇటీవలే పూర్తి అయ్యింది. అందువల్లే ఫిబ్రవరి 2026 లో ఈ సినిమా రిలీజ్ చేయాలని మేకర్స్ ఇప్పటికే నిర్ణయించుకున్నారని సమాచారం. ఇలా వరుస సినిమాలను ఎ÷-లాన్ చేస్తూ, రిలీజ్ చేసేందుకు సిద్ధం అవుతున్న ధనుష్ తన కెరీర్ పేస్ ఏ స్థాయిలో ఉందో అర్థమవుతుంది. ఒకేసారి తమిళం, హిందీ సినిమాలు చేస్తూ, విభిన్న జానర్స్‌లో ప్రేక్షకులను అలరించే ప్రయత్నం చేస్తున్న ధనుష్ రాబోయే నెలల్లో ఫ్యాన్స్‌కి నిజంగానే ఫుల్ మాస్ ట్రీట్ ఇవ్వబోతున్నాడు..

# స్టార్ కిడ్స్ ఇంబ్బందులు చెబితే నమ్మరు: జాన్వీ



నెపోటిజం, సినీ నేపథ్యం పదాలు ఇండస్ట్రీలో ఎప్పుడూ వినిపిస్తూనే ఉంటాయి. బయటి వ్యక్తులు పరిశ్రమలో గుర్తింపు తెచ్చుకోవడానికి ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కోవాలని స్టార్స్ సైతం అంగీకరిస్తుంటారు. తాజాగా ఈ అంశంపై జాన్వీకపూర్ ఓ చర్చలో మాట్లాడారు. బయట వ్యక్తుల కష్టాలు వినడానికి అందరూ ఆసక్తి చూపుతారని కానీ, ఇండస్ట్రీకి చెందినవారు ఇబ్బందులు పడుతున్నామంటే ఎవరూ వినరని తెలిపారు. 'ఇన్‌సైడర్  అవుట్‌సైడర్' చర్చలో పాల్గొన్న జాన్వీకపూర్ నటీనటులను బయట వ్యక్తులు, సినీ పరిశ్రమకు చెందినవారు అని విభజించడం తనకు ఇష్టం లేదన్నారు. బయట నుంచి పరిశ్రమకు వచ్చినవారితో ఇండస్ట్రీ వారి కష్టాలను పోల్చడం అన్యాయమని అన్నారు. స్టార్ కిడ్స్ ఇబ్బందులు చెప్పినా విడ్డూరంగా ఉంటాయి. వాటిని వినడానికి కూడా ఎవరూ ఆసక్తి చూపరు. అయినా ఇండస్ట్రీలో ఉన్న స్టార్ కిడ్స్ ఎవరూ కష్టాలు పడ్డామని చెప్పరు. ఎందుకంటే బయటి వారితో పోల్చితే వారికి లభించిన సౌకర్యాలకు వారెప్పుడూ కృతజ్ఞతతోనే ఉంటారు. అలాకాకుండా 'మేం ఇంత కష్టపడుతున్నాం' అని చెబితే ఎవరూ వినరు. బయటి నుంచి వచ్చిన వ్యక్తులు ఇండస్ట్రీలో గుర్తింపుతెచ్చుకోవాలంటే ఎన్నో పోరాటాలు చేయాలని నేనూ అంగీకరిస్తాను. ఆ పోరాటాలు స్టార్ కిడ్స్‌కు అర్థం కావని జాన్వీ తెలిపారు.

శ్రీదేవి (÷ూసతిట।లతి) కుమార్తెగా వెండితెరకు పరిచయమై.. మంచి పాత్రలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్నారు జాన్వీకపూర్. ఉత్తరాదితో పాటు దక్షిణాదిలోనూ అవకాశాలు సొంతం చేసుకుంటున్నారు. వరుణ్ ధావన్‌తో కలిసి ఆమె నటించిన 'సన్నీ సంస్కారి కీ తులసి కుమారి' తాజాగా ప్రేక్షకుల ముందుకువచ్చి పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది.

# ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్ కు జట్టు ఎంపిక

- తిరిగి జట్టులోకి విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ
- కెప్టెన్ గా శుభ్‌మన్ గిల్ కు అవకాశం

రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలను మరోసారి కలిసి చూసే అవకాశం ఉంది. ఈ ఏడాది ఐపీఎల్ తర్వాత వీరిద్దరూ క్రికెట్ మ్యాచ్‌ల్లో అసలు కనిపించలేదు. రిటైర్మెంట్ కారణంగా వీరిద్దరూ ఇతర టీ20, టెస్టు ఫార్మాట్లలో కనిపించడం లేదు. ఈ క్రమంలో వాళ్ల ఫ్యాన్స్ కు హుషారెత్తించే వార్త వచ్చింది. త క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) సెలెక్షన్ కమిటీ స్పష్టం చేసింది. ఆసీస్‌తో జరగనున్న వన్డే సిరీస్, టీ20 మ్యాచ్‌ల కోసం సెలెక్షన్స్ కమిటీ జట్లను ప్రకటించింది. ఈ క్రమంలో బీసీసీఐ కొన్ని కీలక నిర్ణయాలను తీసుకుంది. ఇప్పటి వరకు కెప్టెన్ గా రోహిత్ శర్మను తప్పించి అతని స్థానంలో టెస్టు కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌ను నాయకత్వ బాధ్యతలు అప్పగించింది.  విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలను మైదానంలో చూడటానికి భారత అభిమానులు ఆసక్తిగా ఉన్నారు. ఐపీఎల్ మధ్యలో టెస్టు, టీ20 ఫార్మాట్ల నుండి ఇద్దరూ రిటైర్మెంట్ ప్రకటించారు. కానీ ఇప్పుడు ఆ నిరీక్షణ ముగిసిన తర్వాత.. భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) అభిమానులకు మరో దెబ్బ తగిలింది. ఆస్ట్రేలియా పర్యటనకు భారత జట్టును ప్రకటించేటప్పుడు బీసీసీఐ కొన్ని ముఖ్యమైన నిర్ణయాలతో అందరినీ ఆశ్చర్యపరిచింది. అయితే బీసీసీఐ ప్రకటించిన జట్టులో ఎవరెవరికి చోటు కల్పించారో ఇప్పుడు తెలుసుకుందాం.

ఆస్ట్రేలియా పర్యటనకు భారత జట్టు




వన్డే జట్టు: శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్ (వైస్ కెప్టెన్), అక్షర్ పటేల్, కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్), నితీష్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, హర్షిత్ రాణా, మహ్మద్ సిరాజ్, అర్ష్‌దీప్ సింగ్, ప్రసిద్ధ్ కృష్ణ, ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), యశస్వి జైస్వాల్.

టీ20 జట్టు: సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్ (వైస్ కెప్టెన్), తిలక్ వర్మ, నితీష్ కుమార్ రెడ్డి, శివమ్ దూబే, అక్షర్ పటేల్, జితేష్ శర్మ (వికెట్ కీపర్), వరుణ్ చక్రవర్తి, జస్‌ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, కుల్దీప్ యాదవ్, హర్షిత్ రాణా, సంజూ శాంసన్ (వికెట్ కీపర్), రింకూ సింగ్, వాషింగ్టన్ సుందర్.

# అహ్మదాబాద్ బాద్ షా భారత్

- తొలి టెస్టులో భారత్ ఘన విజయం
- ఇన్నింగ్స్ 140 పరుగుల తేడాతో విజయం
- మూడు రోజుల్లోనే వెస్టిండీస్ చిత్తు



అహ్మదాబాద్ వేదికగా వెస్టిండీస్‌తో జరిగిన తొలి టెస్టులో భారత్ ఘన విజయం సాధించింది. ఏకంగా 140 పరుగుల తేడాతో గెలుపొందింది. బౌలర్లు సత్తా చాటడంతో రెండో ఇన్నింగ్స్‌లో వెస్టిండీస్ 146 పరుగులకే ఆలౌటైంది. అలిక్ 38, జస్టిన్ 25 పరుగులు చేశారు. భారత బౌలర్లలో జడేజా 4, సిరాజ్ 3, కుల్‌దీప్ యాదవ్ 2 వికెట్లు పడగొట్టారు. వాషింగ్టన్ సుందర్ ఒక వికెట్ తీశాడు. తొలి ఇన్నింగ్స్‌లో వెస్టిండీస్ 162 పరుగులకు ఆలౌట్ కాగా భారత్ 448/5 పరుగులకు డిక్లేర్డ్ చేసింది.టీమిండియాకు వ్యతిరేకంగా వెస్టిండీస్ బ్యాటింగ్ రెండు ఇన్నింగ్స్‌లలో పూర్తిగా విఫలమైంది. మొదటి ఇన్నింగ్స్‌లో వెస్టిండీస్ జట్టు కేవలం 162 పరుగులకే ఆలౌట్ అయింది. దీనికి సమాధానంగా టీమిండియా 5 వికెట్ల నష్టానికి 448 పరుగులు చేసి, తమ ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. 286 పరుగుల భారీ లోటుతో రెండో ఇన్నింగ్స్‌ను ప్రారంభించిన వెస్టిండీస్ జట్టు నుండి మంచి ప్రదర్శన ఆశించినప్పటికీ జట్టు మొత్తం పేకమేడలా కూలిపోయింది. మూడవ రోజు రెండో సెషన్‌లోనే వెస్టిండీస్ కేవలం 146 పరుగులకు ఆలౌట్ అయింది. వెస్టిండీస్ తరపున ఎలిక్ అథానాజ్ అత్యధికంగా 38 పరుగులు చేశాడు. జస్టిన్ గ్రేవ్స్ 25 పరుగులు, జైడెన్ సీల్స్ 22 పరుగులు చేశారు. మిగిలిన ఏ బ్యాట్స్‌మెన్ కూడా ఎక్కువసేపు క్రీజులో నిలబడలేకపోయారు. భారత బౌలర్లు ఈ టెస్ట్ మ్యాచ్‌లో వెస్టిండీస్ బ్యాట్స్‌మెన్‌లను స్వేచ్ఛగా ఆడకుండా అడ్డుకున్నారు. రెండు ఇన్నింగ్స్‌లలోనూ అతిథి జట్టు తరపున ఏ బ్యాట్స్‌మెన్ కూడా హాఫ్ సెంచరీ సాధించలేకపోయారు. రవీంద్ర జడేజా అత్యధికంగా 4 వికెట్లు పడగొట్టాడు. మహ్మద్ సిరాజ్ 3 వికెట్లు, కుల్దీప్ యాదవ్ 2 వికెట్లు చరికొట్టారు. భారత బౌలర్లు సంయుక్తంగా అద్భుతమైన ప్రదర్శన కనబరిచి, వెస్టిండీస్‌ను తక్కువ స్కోరులకే పరిమితం చేశారు. దీంతో భారత జట్టు సిరీస్‌లో 1-0 ఆధిక్యంలో నిలిచింది. ఈ విజయం టీమిండియా బౌలింగ్, బ్యాటింగ్ విభాగాల బలాన్ని మరోసారి నిరూపించింది. అలిక్ అథనాజే (74 బంతుల్లో 3 ఫోర్లతో 38), జస్టిన్ గ్రీవ్స్(52 బంతుల్లో 4 ఫోర్లతో 25) టాప్ స్కోరర్లుగా నిలిచారు. భారత బౌలర్లలో మహమ్మద్ సిరాజ్(3/31) మూడు వికెట్లు తీయగా.. రవీంద్ర జడేజా(4/54) నాలుగు వికెట్లు పడగొట్టాడు. కుల్దీప్ యాదవ్(2/23)కు రెండు వికెట్లు.. వాషింగ్టన్ సుందర్‌కు ఒక వికెట్ దక్కింది. పూర్తిగా ఏకపక్షంగా సాగిన ఈ మ్యాచ్‌లో వెస్టిండీస్ కనీస పోటీ ఇవ్వలేకపోయింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్‌లో 44.1 ఓవర్లలో 162 పరుగులకు ఆలౌటైంది. జస్టిన్ గ్రీవ్స్(48 బంతుల్లో 4 ఫోర్లతో 32), షైహోప్(36 బంతుల్లో 3 ఫోర్లతో 26), రోస్టన్ ఛేజ్(43 బంతుల్లో 4 ఫోర్లతో 24) టాప్ స్కోరర్లుగా నిలిచారు. భారత బౌలర్లలో మహమ్మద్ సిరాజ్ నాలుగు వికెట్లు తీయగా.. జస్‌ప్రీత్ బుమ్రా మూడు వికెట్లు పడగొట్టాడు. కుల్దీప్ యాదవ్ రెండు వికెట్లు తీయగా.. వాషింగ్టన్ సుందర్‌కు ఒక వికెట్ దక్కింది. భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 128 ఓవర్లలో 448/5 పరుగులకు డిక్లెర్ చేసింది. కేఎల్ రాహుల్(197 బంతుల్లో 12 ఫోర్లతో 100), ధ్రువ్ జురెల్(210 బంతుల్లో 15 ఫోర్లు, 3 సిక్స్‌లతో 125, రవీంద్ర జడేజా(176 బంతుల్లో 6 ఫోర్లు, 5 సిక్స్‌లతో 104 నాటౌట్) సెంచరీలతో సత్తా చాటగా.. కెప్టెన్ శుభ్‌మన్ గిల్(100 బంతుల్లో 5 ఫోర్లతో 50) హాఫ్ సెంచరీతో రాణించాడు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam  Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609